మహాభారత తత్త్వకథనము.

రచయిత:

'బాలవ్యాస'

'తర్క, వ్యాకరణ, వేదాన్త కేసరి'

వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి.

మహాభారత తత్త్వకథనము.

రచయిత:

'బాలవ్యాస'

'తర్క, వ్యాకరణ, వేదాన్త కేసరి'

వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి.

మహాభారత తత్త్వకథనము.

రచయిత:

'బాలవ్యాస'

'తర్క, వ్యాకరణ, వేదాన్త కేసరి'

వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి.

శ్రీ వేదవ్యాసాయ గురవే నమః.

మహాభారత తత్త్వకథనము.

అనేకకర్తృత్వ నిరాకరణము.

ప్రథమ భాగము

‘బాలవ్యాస, తర్క, వ్యాకరణ, వేదాన్త కేసరి’

వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే

రచియింపబడి,

భట్నవిల్లి గ్రామస్థాపిత శ్రీ శారదాముద్రణాలయమునందు
ముద్రింపబడి,

బులుసు వెంకటశాస్త్రిచే ప్రకటింపబడియె.

ప్రతులు: 1000.

8—5—1948

సర్వస్వామ్యసంకలితము] వెల: 1—4—0.

ద్వితీయముద్రణాదిసర్వాధికారములు గ్రంథకర్తవే.

గ్రంథప్రాప్తిస్థానము:—

వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు,

పిఠాపురం, తూర్పుగోదావరిజిల్లా.

గురువందనమ్.

శ్లో॥ శ్రీరేగిళ్ళోపాహ్వాయ, మాతామహకామశాస్త్రిణం వందే ।
యదనుగ్రహాత్సుదుర్లభశాస్త్రాధ్యయనే ప్రవృత్తి రాసీన్మే ॥

కౌముద్యంతం ప్రేమ్ణా, యోఽధ్యాప్యాదర్శయత్సతాంమార్గం।
విస్తారితశిష్యగణం, తం వందే పేరయాఖ్యగురువర్యమ్ ॥

వేదులవంశోద్భూతం, పీఠపురాస్థానవిద్వదవతంసమ్ ।
ప్రణమామి సూర్యనారాయణవిబుధం శబ్దశాస్త్రగురుముఖ్యమ్॥

శ్రీపాద లక్ష్మీనరసింహశాస్త్రి, విద్వన్మణిం పీఠపురీమహేశ।
సంస్థాననైయాయికసింహమీడ్యం తంతర్కశాస్త్రైకగురుం నమామి

దెందుకూరి నరసింహపండితం, పీఠికాపురనృపప్రపూజితమ్।
ఖ్యాతశిష్యనివహప్రథితం వేదాంతశాస్త్రనిధిసద్గురు మీడే ॥

గ్రన్థసమర్పణమ్.

శ్లో॥శ్రీవారణాసివంశజ, గురుకరుణావాప్తవిద్యసుబ్రహ్మణ్యా।
హ్వాయవిదుషా కృత్వార్పిత, ఏష శ్రీకృష్ణచరణసరసిజయోః ॥

తత్త్వకథనాభిధోఽయం, గ్రన్థ శ్రీనన్దనన్దనప్రీత్యై ।
భూయాచ్ఛ్రేయోదాయీ జీయా, చ్ఛిద్ధాంతదిక్ప్రదర్శీ స్యాత్ ॥

—♦వాదిప్రతివాదివివరణమ్♦—

శ్లో॥మహాభారతకర్త్రైవ వాదీ యే త్వాక్షిపంతి తే ।
ప్రతివాదిన ఉచ్యంతే వయం చాత్ర పరీక్షకాః ॥

విషయసూచిక.

		పుట.
1.	ఉపోద్ఘాతము.	(1)
2.	మహాభారత తత్త్వకథనప్రారంభము.	1
3.	మహాభారత నామనిర్వచనము.	3
4.	మహాభారత రచనాపద్ధతి.	3
5.	మహాభారత కర్తృప్రభావము.	5
6.	గ్రంథాంతరస్థ మహాభారతప్రశంస.	9
7.	ప్రతివాదిప్రసంగ పరామర్శము.	14
8.	అనేకకర్తృత్వ నిరాకరణము.	15
9	గణేశలేఖకత్వసమర్థనము.	41
10.	అనుక్రమణికాధ్యాయఫలశ్రుతి.	61
11.	ఆర్షశైలీపరిచయము.	75
12.	మహాభారతరచనాకాలము.	83
13.	భాగవతకర్తృనిర్ణయము.	95
14.	మహాభారతసందర్భశుద్ధి.	110

శ్రీగురుభ్యో నమః.

ఉపోద్ఘాతము.

"వాగీశాద్యా స్సుమనస స్సర్వార్థానా ముపక్రమే।
యం నత్వా కృతకృత్యా స్స్యు స్తం నమామి గజాననమ్ ॥"

"ఇద మన్ధం తమః కృత్స్నం జాయేత భువనత్రయమ్ ।
యది శబ్దాహ్వయం జ్యోతి రాసంసారం న దీప్యతే ॥
అతః ప్రజానాం వ్యుత్పత్తి మభిసన్ధాయ సూరయః ।
వాచాం విచిత్రమార్గాణాం నిబబన్ధుః క్రియావిధిమ్ ॥"

అను ఆచార్యదండివచనానుసారము దేశాంతరకాలాంతరవర్తులును, ఇంద్రియాగోచరములును అగుపదార్థములను ప్రకాశింపజేయు శబ్దాత్మకజ్యోతిస్సు లేనినాడు యీ భువనత్రయమును అంధకారబంధురమే యనుట నిర్వివాదము. అట్టి శబ్దజాలమునే లోకోపకారమును కోరి ప్రజలయొక్క బుద్ధివైజాత్యమును బట్టి సుగమముగా లోకులు గ్రహించి తరించుట కుపయుక్తముగా మహర్షిప్రభృతులు శాస్త్రకావ్యపురాణేతిహాసరూపమున బహువిధవాఙ్మయము నిర్మించి, మనల ననుగ్రహించిరి.

అందు వేదవ్యాసప్రణీత మగు మహాభారత మొకటి. దీని ప్రాశస్త్యము— "ధర్మే చార్థే చ కామే చ మోక్షే చ భరతర్షభ! య దిహాస్తి త దన్యత్ర య న్నేహాస్తి న తత్క్వచిత్ ॥" అను వచనముచే చతుర్విధపురుషార్థములలో నీభారతమందు లేని దేగ్రంథమందు లేదనియు దీనియం దున్నదే గ్రంథాంతరముం దుండె ననియు బోధింపబడుచున్నది.

ఈ యుద్ధగ్రంథము పఠనశ్రవణప్రక్రియలచే పాపహరమై, ఐహికాముష్మికశ్రేయస్సాధనమై, భారతీయభాగధేయమై భాసించుచున్నదనుట జగద్విదితము.

కాని యార్షవిద్యాసంప్రదాయము దూరమైయున్న యీకాలమందు ఆర్షగ్రంథతాత్పర్యము దుర్జ్ఞేయ మగుటచే స్వబుద్ధిప్రాభవమున బరిశీలించువారికి విరుద్ధముగా నుండినట్లు కనబడుటనుబట్టి యీమహాభారత మందు ఇటీవల పాశ్చాత్యవిజ్ఞానసంపన్నులును, తదనుయాయులును అగు కొందరు హస్తనిక్షేపము చేసి సంప్రదాయవిరుద్ధముగా బహిరంగపరీక్ష యను పేరుతో నేమేమో వ్రాసి విమర్శనము లనబడు కొన్ని గ్రంథములను లేవదీసిరి.

అందు సర్వేపండితునిచే హిందీలో వ్రాయబడి, చర్ల నారాయణశాస్త్రిగారిచే నాంధ్రీకరింపబడిన మహాభారతమీమాంస, బంకిం చంద్రచట్టోపాధ్యాయునిచే వంగభాషలో వ్రాయబడి, బాలాంత్రపు సూర్యనారాయణరావుగారిచే నాంధ్రీకరింపబడిన శ్రీకృష్ణచరిత్రము, కోటమర్తి చినరఘుపతిరావుగారి సుయోధనవిజయము, పెండ్యాల వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారి మహాభారతచరిత్రము ఇత్యాదులు కలవు.

ఈ విమర్శనము లుద్భవించి యీ మహాభారతమందు నిరూఢమగు లోకవిశ్వాసమును సడలింప మొదలిడినవి. అట్లావిశ్వాసము సడలుటచే గ్రంథకర్త యగు మహర్షికి గూడ నజ్ఞత నాపాదించుటకు లోకము సిద్ధపడుచున్నది.

ఆహా! మన మేమాత్రమైనను లోకోత్తర మగు విజ్ఞానము నార్జింపగలిగితి మేని యది యార్షగ్రంథమూలకమే యని ముమ్మాటికి చెప్పక తప్పదు.

అట్టి యసాధారణము లగు గ్రంథరత్నములను లోకానుగ్రహబుద్ధితో మన కొసగిన మహర్షిప్రవరులయెడ మనము యావజ్జీవము జూపవలసియున్న కృతజ్ఞతకు బదులు కృతఘ్నత నాశ్రయించి వారల దూషించుటకు గూడ సిద్ధపడుటకంటె పాపకార్య మేమున్నది? కనుక నార్షవిద్యాసంప్రదాయప్రవర్తకులలో నాచార్యపీఠము నధిష్ఠించి, యార్షవిద్యోపజీవుల కహరహస్స్మరణీయుడై యున్న వేదవ్యాసమునీంద్రుని మహాభారతమందు నవ్యుల విమర్శనములచే ప్రదర్శింపబడిన సంప్రదాయవిరుద్ధాంశములకు యథామతి గొన్ని సమాధానములు చూపి యా ఋషిఋణము నేమాత్రము నైన దీర్చుకొనవలె ననుతలంపుతో నీ 'మహాభారతతత్త్వకథనము' అను గ్రంథము వ్రాయబూనితిని. పై జూపబడిన విమర్శనగ్రంథములలో కడపటి దగు మహాభారతచరిత్రముపై ఖండనములు—

1. 'పండితప్రవర' మల్లాది రామకృష్ణవిద్వచ్ఛయనులవారి 'మహాభారతకథాతత్త్వనిర్ణయము' 2. మహామహోపాధ్యాయ, కవిసార్వభౌమ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారి 'మహాభారతచరిత్రనిరాకరణము' 3. శిష్ట్లా సూర్యనారాయణశాస్త్రిగారి 'మహాభారతరహస్యము' మున్నగునవి బయలువెడలినవి. ఈ మూడవ మహాభారతరహస్యమందు గూడ విరుద్ధాంశము లుండుటచే కవిసార్వభౌములచేతనే 'మహాభారతరహస్యవిమర్శనము' అను గ్రంథము కూడ వ్రాయబడినది. ఐనను సంప్రదాయసిద్ధార్థమునకు ప్రమాణసమ్మతిని; ప్రతివాదమునకు ప్రమాణవిరోధమును ప్రతిపాదించు పద్ధతిని వ్రాయబడెడి యీగ్రంథము విశేషాంశములను బోధింపగలుగుటచే పాఠకలోకమున కావశ్యకమే యని తోచకపోదని నా నమ్మకము.

వైదికమార్గప్రకాశక మగు మహాభారతమును గూర్చి అకి్రమప్రసంగములు జరుగుచుండ శక్తికొలది నివారింపబూని యీగ్రం

థరచనలో బ్రవర్తించితిని. ఈ ప్రవృత్తికి మూలమీ యార్షవచనములే—

"స్థాపయధ్వ మిమం మార్గం ప్రయత్నే నాపి హే ద్విజాః !
స్థాపితే వైదికే మార్గే సకలం సుస్థిరం భవేత్ ॥
యో హి స్థాపయితుం శక్తో న కుర్యా న్మోహితో జనః ।
తస్య హన్తా న పాపీయా నితి వేదాంతనిర్ణయః ॥
యః స్థాపయితు ముద్యుక్త శ్శ్రద్ధ యైవాశ్తుమోఽపి సన్ ।
సర్వపాపవినిర్ముక్త స్సాక్షా జ్జ్ఞాన మవాప్నుయాత్ ॥
యస్తు విద్యాభిమానేన వేదమార్గప్రవర్తకమ్ ।
ఛలజాత్యాదిభి ర్జియా త్స మహాపాతకీ భవేత్ ॥

ఇచ్చట వైదికమార్గమును స్థాపింపు డనియు, నది స్థాపింపబడిన సకలము స్థిరపడుననియు, దానిని స్థాపింపసమర్థుడై యుండి యెవ్వ డుపేక్షించునో వాని నేమి చేసినను పాపము లేదని వేదాంతనిర్ణయ మనియు, అసమర్థుడైనను శ్రద్ధతో వైదికమార్గమును స్థాపింప నుద్యమించువాడు పాపవిముక్తుడై జ్ఞానమును పొందు ననియు, వేదమార్గ ప్రవర్తకుని అక్రమమార్గముల నోడించువాడు మహాపాతకి యగు ననియు నుపదేశింపబడినది.

ఇందు అశక్తుడైనను శ్రద్ధతో వేదమార్గమును స్థాపింప నుద్యమించువాడు పాపవిముక్తు డగును. అన్న యుపదేశమే యీగ్రంథ రచనలో నేనుద్యమించుటకు మూలము.

ఇట్లు:
గ్రంథకర్త.

శుభమస్తు.

అవిఘ్నమస్తు

మహాభారతతత్త్వకథనము.

అనేక కర్తృత్వ నిరాకరణము.

'జయతి పరాశరసూనుః సత్యవతీహృదయనన్దనో వ్యాసః ।
యస్యాస్యకమలగళితం వాఙ్మయ మమృతం జగ త్పిబతి ॥

'నమోఽస్తు తే వ్యాసవిశాలబుద్ధే!
ఫుల్లారవిన్దాయతపత్రనేత్ర! ।
యేన త్వయా భారతతైలపూర్ణః
ప్రజ్వాలితో జ్ఞానమయః ప్రదీపః ॥

సమ్యగ్జ్ఞాయకలాపేన మహతా భారతేన చ ।
ఉపబృంహితవేదాయ నమో వ్యాసాయ విష్ణవే ॥''

పరమకారుణికుడును, పరాశరపుత్త్రుడును అగు శ్రీమద్వేదవ్యాసమహర్షి లోకానుగ్రహతత్పరుడై చతుర్దశవిద్యాస్థానరహస్యముల నొక్కచోట బ్రదర్శించుచు, మందమధ్యమాధికారులనుగూడ ననుగ్రహించుటకై వైశంపాయనజనమేజయసంవాదరూపముననుసౌతిశౌనకసంవాదరూపముననుహరివంశాంతము లక్షగ్రంథాత్మకమై హరివంశముకాక అష్టాదశమహాపర్వములును, హరివంశముతోగూడ నవాంతరపర్వశతమును కల మహాభారత మను ఇతిహాసమును సాక్షాద్గణపతి లేఖకత్వమున రచించి యీ మనుష్యలోకమున బ్రతిష్ఠింపజేసెను.

ఈ గ్రంథము—"భారతం పంచమో వేదః" అనియు, "సర్వ శ్రుతిసమూహోఽయం" అనియు గీర్తింపబడుటచే వేదార్థవివరణరూపమైన ప్రమాణగ్రంథ మనుటలో సంశయము లేదు. ఇట్టి యీమహాభారతము శబ్దార్థగాంభీర్యయుక్తమై మూలమాత్రావలోకనమున దురవగాహమై, సకలశాస్త్రసంప్రదాయసమంచితమై, అజ్ఞాతాశ్చర్యకరానేకాంశోపశోభితమై, అతీంద్రియపదార్థప్రకాశకమై, జగద్ధితమై, విద్వన్మనోజ్ఞమై విరాజిల్లుచున్నది

దీనికి అనేకటీక లున్నను ప్రస్తుతము సంపూర్ణముగా మన కుపలబ్ధమగుచు క్లిష్టస్థలములయందు విపులముగా చర్చించి శంకానిరాకరణపూర్వకముగా ప్రమాణప్రదర్శనముతో సిద్ధాంతమును నిరూపించుచున్నది నీలకంఠీయటీకయే. ఆటీకాకారుడు ఆదియం దిట్లు వ్రాసెను—

"బహూన్ సమాహృత్య విభిన్నదేశ్యాన్
కోశాన్ వినిశ్చిత్య చ పాఠ మగ్ర్యమ్।
ప్రాచాం గురూణా మనుసృత్య వాచ
మారభ్యతే భారతభావదీపః"

భిన్నదేశములం దున్న బహుకోశములను సంగ్రహించి సాంప్రదాయికమగు పాఠము నిశ్చయించి గురుపరంపరోపదిష్టము లగు వాక్యముల నాధారము చేసికొని 'భారతభావదీపము' అను టీకను ఆరంభించుచున్నాను. అని తాత్పర్యము

దీనిచే, టీకాకారుడు తనకు లభించిన యేదో యొక కోశమందలి పాఠమును బట్టుకొని తనకు తోచినట్లు ఏదోవిధముగా వ్రాసిన టీక కాక నానాదేశీయబహుగ్రంథపర్యాలోచనముతో సాంప్రదాయికపాఠనిర్ణయముతో గురుపరంపరాప్రసిద్ధమగు ప్రామాణికార్థమును పూర్వోత్తరసందర్భశుద్ధితో నిరూపించుచు వ్రాసినదే యీటీక యని స్పష్ట మగుచున్నది.

కావున మహాభారతతాత్పర్యజిజ్ఞాసువులకు ఈటీక అవశ్యాశ్రయణీయము. అందుచే నీలకంఠీయటీకానుసారముగనే మహాభారతమును గూర్చి మనము కొన్ని మాట లనుకొందము.

—♦ మహాభారతనామనిర్వచనము ♦—

"ఏకత శ్చతురో వేదా భారతం చైత దేకతః ।
(అ।)పురా కిల సురైః సర్వై స్సమేత్య తులయా ధృతమ్ ॥
చతుర్భ్య స్సరహస్యేభ్యో వేదేభ్యో హ్యధికం యదా ।
తదాప్రభృతి లోకేఽస్మిన్ మహాభారత ముచ్యతే ॥
మహత్త్వేచ గురుత్వేచ ధ్రియమాణం యతోఽధికమ్
మహత్త్వా ద్భారవత్త్వా చ్చ మహాభారత ముచ్యతే"

దేవతలు చతుర్వేదములను భారతమును న్యూనాధికభావమున బరీక్షింప నుపనిషత్తులతో గూడిన చతుర్వేదములకంటె అర్థగౌరవరూపమగు నాధిక్యము శబ్దాధిక్యము దీనియం దుండుటచే నీభారతమే మహాభారతమని చెప్పబడుచున్నదని తాత్పర్యము.

దీనిచే, భారతము మహాభారతము భిన్నగ్రంథములు కాక యేకగ్రంథమే యని మనకు స్పష్టమైనది.

—♦ మహాభారతరచనాపద్ధతి ♦—

ఈ మహాభారతరచనాపద్ధతిని గూర్చి గ్రంథమందిట్లు చెప్పబడినది—

"ఇతిహాసా స్సవైఖ్యా వివిధా శ్శ్రుతయోఽపిచ ।
ఇహ సర్వమనుక్రాన్త ముక్తం గ్రన్థస్య లక్షణమ్ ॥
విస్తీర్యైత న్మహజ్జ్ఞాన మృషి స్సంక్షిప్య చాబ్రవీత్ ।
దృష్టం హి విదుషాం లోకే సమాసవ్యాసధారణమ్"

టీ "సవైయాఖ్యాః వ్యాఖ్యాన మధికృత్య కృతో గ్రన్థః వైయాఖ్యః. తద్యుక్తాః। యథా—"బ్రహ్మవి దాప్నోతి పరమ్" ఇతి సూత్రస్య వ్యాఖ్యా 'సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మ' ఇతి మన్త్రః। అనువ్యాఖ్యానం। 'తస్మా ద్వా ఏతస్మాత్' ఇతి బ్రాహ్మణమ్। ఏవ మత్రాపి ప్రథమేఽధ్యాయే సూత్రిత తస్యార్థస్య ద్వితీయతృతీయాభ్యాం వ్యాఖ్యాన ముత్తరగ్రన్థే నాఽనువ్యాఖ్యానం చ।

అనగా వ్యాఖ్యానము నుద్దేశించి చెప్పబడిన గ్రంథము వైయాఖ్య మనబడును. ఆవైయాఖ్యముతో గూడినవి సవైయాఖ్యములు. (కుంభకోణప్రతిలో 'సహ వ్యాఖ్యాః' అని పాఠ మున్నది) కనుక వ్యాఖ్యానరూపములైన యుపాఖ్యానములతో గూడిన యితిహాసములును, వివిధశ్రుతులును యీ గ్రంథమందు ప్రతిపాదింపబడినవి. ఆనందవల్లిలో 'బ్రహ్మవి దాప్నోతి పరమ్' అనునది యీ వల్లికంతకు సూత్రభూతము. దానికి 'సత్యం జ్ఞానమ్' అను మంత్రము వ్యాఖ్యానము; 'తస్మా ద్వా ఏతస్మాత్' అను బ్రాహ్మణము అనువ్యాఖ్యానము. అట్లే యీ మహాభారతమందు ప్రథమాధ్యాయము సూత్రభూతము; ద్వితీయతృతీయములు వ్యాఖ్యానభూతములు; ఉత్తరగ్రంథమనువ్యాఖ్యానము.

లోకమందు విద్వాంసులకు సంక్షేపించియు, విస్తరించియు గ్రంథధారణము దృష్టమే కనుక వ్యాసమహర్షి మహాత్త్వము కలదై జ్ఞానప్రదమైన యీ గ్రంథమును సంక్షేపించియు, విస్తరించియు చెప్పెను. అని తాత్పర్యము.

దీనిచే ఆనందవల్లియందు 'బ్రహ్మవి దాప్నోతి పరమ్' అను వాక్య మొకకాలమందును, 'సత్యం జ్ఞానమ్' అనునది మఱియొక కాలమందును, 'తస్మా ద్వా ఏతస్మాత్' ఇత్యాదికము వేఱొక కాలమం

దును ఆవిర్భవింపక ఆవల్లి యంతయు నారూపముతో నేకకాలమందే యావిర్భవించినట్లు యీమహాభారతముకూడ నేకకాలమునందే యథాశ్రుతరూపముతో వ్యాసమహర్షి చేతనే యావిర్భూతమైనదని యర్థము.

ఈపద్ధతి యొక మహాభారతమందే కాక ఆర్ష గ్రంథములయందు సుప్రసిద్ధమే. వాల్మీకిరామాయణమందు ప్రథమసర్గ మగు బాలరామాయణము సూత్రభూత మనియు పైగ్రంథము దానికి వ్యాఖ్యానభూత మనియు తజ్జ్ఞులకు విదితమే. భగవద్గీతలోగూడ పంచమాధ్యాయాంతమందు "స్పర్శాన్ కృత్వా బహిర్బాహ్యాన్" ఇత్యాది శ్లోకత్రయముచే ధ్యానయోగమును సూత్రప్రాయముగా జెప్పి దానినే షష్ఠాధ్యాయములో విస్తరించి చెప్పెను. ఈవిషయమై షష్ఠాధ్యాయారంభమందు శాంకరభాష్య మిట్లున్నది—

"అతీతానన్తరాధ్యాయాన్తే ధ్యానయోగస్య సమ్యగ్దర్శనం ప్రత్యన్తరఙ్గస్య సూత్రభూతా శ్లోకాః 'స్పర్శాన్ కృత్వా బహిః" ఇత్యాదయ ఉపదిష్టా స్తేషాం వృత్తిస్థానీయోఽయం షష్ఠాధ్యాయ ఆరభ్యతే"

ఇట్లు చూడగా మొదట సూత్రప్రాయముగా జెప్పి తరువాత దానినివివరించి చెప్పుచుండుట ఆర్షగ్రంథలక్షణ మని విజ్ఞులకు విదితమే. కనుక నీమహాభారతము కూడ నట్టి రచనదే కలిగి యున్నదనుట అపూర్వము కాదు.

— ♦ మహాభారతకర్తృ ప్రభావము ♦ —

ఇక మనము మహాభారతకర్తృప్రభావమును గూడ నొకింత గ్రహింపవలసియున్నది. అది యిట్లు చెప్పబడినది—

"భూతస్థానాని సర్వాణి రహస్యం త్రివిధం చ యత్।

వేదా యోగ స్సవిజ్ఞానో ధర్మోఽర్థః కామ ఏవచ॥
ధర్మకామార్థయుక్తాని శాస్త్రాణి వివిధాని చ।
లోకయాత్రావిధానం చ సర్వం తద్దృష్టవా నృషిః॥ (అ. 1.)

అనగా దుర్గనగరాదులను, తీర్థక్షేత్రాదులను, ధర్మార్థకామ రహస్యములను, కర్మకాండమును, ఉపాసనాకాండమును, జ్ఞానకాండమును, స్మార్తధర్మమును, లోకప్రసిద్ధములగు అర్థకామములను, ధర్మార్థకామప్రతిపాదకములగు వివిధశాస్త్రములను, లోకయాత్రానిర్వాహకములగు ఆయుర్వేదధనుర్వేదగాంధర్వవేదముల విధులను, సర్వమును యోగశక్తిచే మహర్షి ప్రత్యక్షము చేసికొనెను. అనితాత్పర్యము. మఱియు సౌతి శౌనకున కిట్లు చెప్పెను—

"ఏత త్తే సర్వ మాఖ్యాతం వైశంపాయనకీర్తితమ్।
వ్యాసాజ్ఞయా సమాజ్ఞాతం సర్పసత్రే నృపస్య హి॥
పుణ్యోఽయ మితిహాసాఖ్యః పవిత్రం చేద ముత్తమమ్।
కృష్ణేన మునినా విప్ర నిర్మితం సత్యవాదినా॥
సర్వజ్ఞేన విధిజ్ఞేన ధర్మజ్ఞానవతా సతా।
అతీన్ద్రియేణ శుచినా తపసా భావితాత్మనా॥
ఐశ్వర్యే వర్తతా చైవ సాంఖ్యయోగవతా తథా।
నైకతంత్రవిబుద్ధేన దృష్ట్వా దివ్యేన చక్షుషా॥
కీర్తిం ప్రథయతా లోకే పాండవానాం మహాత్మనామ్॥
అన్యేషాం క్షత్రియాణాం చ భూరిద్రవిణ తేజసామ్।
క్రీడాంచ వాసుదేవస్య దేవదేవస్య శార్ఙ్గిణః॥
విశ్వేషాం దేవభాగానాంజన్మసాయుజ్య మేవచ।"(స్వర్గ.ప. శ్లో 34-39)

శౌనకమహర్షీ! జనమేజయుని సర్పసత్రమందు వ్యాసమహర్షి యాజ్ఞచే వైశంపాయనకీర్తితమై చక్కగా దెలిసికొనబడిన దీనినంతను

నీకు చెప్పితిని. ఈయితిహాసము పుణ్యమైనది. పవిత్రము, సర్వోత్తమము అగునీగ్రంథము సత్యవాది, సర్వజ్ఞుడు, విధిజ్ఞుడు, ధర్మజ్ఞుడు, అతీంద్రియవిషయవిశేషజ్ఞుడు, శుచి, తపశ్శుద్ధుడు, ఐశ్వర్యోపేతుడు, సాంఖ్యయోగనిరూఢుడు, నానాతంత్రనిష్ణాతుడు నగు వేదవ్యాసమహర్షిచే దివ్యదృష్టితో జూచి మహాత్ములగు పాండవులయొక్కయు, ఘనతేజస్సమృద్ధు లగు అన్యక్షత్రియులయొక్కయు కీర్తిని, దేవదేవుడగు వాసుదేవుని క్రీడను, దేవాంశజాతులగు నందఱియొక్క జన్మము క్తులను లోకమందు విస్తరింపజేయ దలచి యీయితిహాసము నిర్మింపబడినది. అని చెప్పెను.

దీనిచే మనమహాభారతకర్త ప్రామాణికమూర్ధన్యుడనియు, మహాప్రభావసంపన్నుడనియు, భ్రమప్రమాదరహితుడనియు, ధర్మసూక్ష్మాభిజ్ఞుడనియు, తత్త్వకథనతత్పరుడనియు స్పష్టమైనది. మఱియు ధృతరాష్ట్రుడాశ్రమవాసియైయుండ వ్యాసమహర్షి సాక్షాత్కరించి యిట్లనెను–

"సంశయచ్ఛేదనార్థాయ ప్రాప్తం మాం విద్ధి పుత్రక!
న కృతం యైః పురా కైశ్చి త్కర్మ లోకే మహర్షిభిః॥
ఆశ్చర్యభూతం తపసః ఫలం త ద్దర్శయామి వః।
కి మిచ్ఛసి మహీపాల మ త్తః ప్రాప్తు మభీప్సితమ్॥
ద్రష్టుం స్ప్రష్టు మథ శ్రోతుం తత్కర్తాస్మి తవానఘ।"

వత్సా! నీసంశయనివారణార్థము వచ్చితిని. ఇంతకుపూర్వమేమహర్షులచేతను లోకమందేపని చేయబడియుండలేదో అట్టి ఆశ్చర్యకరమగు కార్యమును తపశ్శక్తిచే నీకు ప్రదర్శించుచున్నాడను. నీవు దేనియొక్క ప్రాప్తినికాని, దర్శనమునుకాని, స్పర్శనమునుకాని, శ్రవణమునుకాని కోరెదవో అద్దానిని నీకు కలుగజేయుదును. ఇట్లు చెప్ప

గా 'యుద్ధమందు మరణించినవారిని జూడగోరిక కల'దని తెలిపినంతనే నాటి రాత్రియందు మహర్షి గంగాజలమం దవగాహనము చేసి యాహ్వానింప కురుపాండవపక్షములలోనివా రందఱు యథాపూర్వముగా స్వీయాభరణాయుధవాహనాదులతో గంగాజలమునుండి యావిర్భవించి తీరము జేరగా మహర్షిచే గటాక్షింపబడిన దివ్యదృష్టిచే ధృతరాష్ట్రుడు అందఱితో బ్రసంగించుచు నారాత్రి యంతయు గడపెను. (ఈగాథా విశేషము ముందు వేదవ్యాసనిందానిరాకరణఘట్టములో విపులముగా తెలుపబడును)

ఇట్టీవృత్తాంతమును వైశంపాయనుడు చెప్పగా వినుచుండిన జనమేజయునకు "ఇట్లుండునా?" అని సందేహము కలిగి వైశంపాయనునితో నిట్లనెను-

"మమాపి వరదో వ్యాసో దర్శయే త్పితరం యది।
తద్రూపవేషవయసం శ్రద్దధ్యాం సర్వ మేవ తత్॥
ప్రసాదా దృషిముఖ్యస్య మమ కామ స్సమృధ్యతామ్!"

వరదుడగు వ్యాసమహర్షి నాకుగూడ నాతండ్రిని అరూపవేషవయస్సులతో జూపునేని దానినంతను నేను విశ్వసింతును. ఋషిముఖ్యుని కటాక్షమున నాకోరిక యీడేరుగాక.

అనుచు తన యుత్కంఠేచ్ఛను వెల్లడించునంతలో వేదవ్యాసమహర్షి ప్రత్యక్షమై అట్లే పరీక్షిత్తును కనుపఱుపగా—

"తత స్తద్రూపవయస మాగతం నృపతిం దివః।
శ్రీమన్తం పితరం రాజా దదర్శ స పరీక్షితమ్॥"

తాను కోరినట్లే యుండి స్వర్గమునుండి వచ్చి ప్రత్యక్షమైన తండ్రియగు పరీక్షిత్తును జనమేజయుడు సందర్శించెను.

పాఠకులారా! ఈయాశ్రమవాసికపర్వవృత్తాంతముచే మన వ్యాసమహర్షి యొక్క అనితరసాధారణతపః ప్రభావము మనకు స్పష్టమైనది. ఈమహనీయుడే మన మహాభారతేతిహాసకర్త. కనుక నీమహాభారతము తెలిసినదికొంత; తెలియనిదికొంత; వినినదికొంత; కనినదికొంతకల్పించినది కొంతయుజేర్చి గ్రంథప్రతిపాద్యవ్యక్తులకు స్వభావవిరుద్ధాంశములగూర్చి చర్మచక్షుస్సులచే గ్రహించి మలినాంతఃకరణములచే నూహించి ధర్మసేతువుల నుల్లంఘించి ధనసంగ్రహేచ్ఛతో నధునాతనులచే రచింపబడెడి క్షుద్రగ్రంథములవంటిదికాక యోగబలము, తపశ్శక్తి, దివ్యదృష్టి, యనుపరికరముతో, కాలాంతరదేశాంతరవస్తుసాక్షాత్కారముతో, తత్తద్వ్యక్తిహృదయగ్రహణముతో, వివిధవేదార్థపరిష్కరణముతో, యథార్థేతివృత్తముతో, లోకానుగ్రహేచ్ఛతో, రచింపబడిన దీపవిత్రగ్రంథ మని యీగ్రంథకర్తృప్రభావమును గ్రంథస్వభావమును స్పష్టముగా గ్రహించితిమి.

—♦ గ్రంథాంతరస్థమహాభారతప్రశంస ♦—

ఇక మహాభారతమంతయు వ్యాసమహర్షిప్రణీతమే అనువిషయము గ్రంథాంతరసంవాదముతోగూడ గ్రహింతము-

మార్కండేయపురాణము. అ1.

"తపస్స్వాధ్యాయనిరతం మార్కండేయం మహామునిమ్।
వ్యాసశిష్యో మహాతేజా జైమినిః పర్యపృచ్ఛత॥
భగవన్! భారతాఖ్యానం వ్యాసేనోక్తం మహాత్మనా।
పూర్ణ మస్తమలై శ్శుభ్రై ర్నానాశాస్త్రసముచ్చయైః॥
జాతిశుద్ధసమాయుక్తం సాధుశబ్దోపశోభితమ్।
పూర్వపక్షోక్తిసిద్ధాన్తపరినిష్ఠాసమన్వితమ్॥
త్రిదశానాం యథావిష్ణు ర్ద్విపదాం బ్రాహ్మణో యథా।

భూషణానాంచ సర్వేషాం యథా చూడామణి ర్వరః॥
యథాయుధానాం కులిశ మింద్రియాణాం యథా మనః।
తథేహ సర్వశాస్త్రాణాం మహాభారత ముత్తమమ్॥
అత్రార్థశ్చైవ ధర్మశ్చ కామో మోక్షశ్చ వర్ణ్యతే।
పరస్పరానుబద్ధాశ్చ సానుబంధాశ్చ తే పృథక్॥
ధర్మశాస్త్ర మిదం శ్రేష్ఠ మర్థశాస్త్ర మిదం పరమ్।
కామశాస్త్ర మిదం చాగ్ర్యం మోక్షశాస్త్రం తథోత్తమమ్॥
చతురాశ్రమధర్మాణా మాచారస్థితిసాధనమ్।
ప్రోక్త మేత న్మహాభాగ వేదవ్యాసేన ధీమతా॥
తథా తాతకృతం హ్యేత ద్వ్యాసే నోదారకర్మణా।
యథా వ్యాప్తం మహాశాస్త్రం విరోధై ర్నాభిభూయతే॥
వ్యాసవాక్యజలౌఘేన కుతర్కతరుహారిణా।
వేదశైలావతీర్ణేన నీరజస్కా మహీ కృతా॥
కలశబ్దమహాహంసం మహాఖ్యానపరాంబుజమ్।
కథావిస్తీర్ణసలిలం కార్ష్ణం వేదం మహాహ్రదమ్॥
తదిదం భారతాఖ్యానం బహ్వర్థశ్రుతివిస్తరమ్।
తత్త్వతో జ్ఞాతుకామోఽహం భగవం స్త్వా ముపస్థితః॥"

తపస్స్వాధ్యాయనిరతు డగు మార్కండేయమహర్షి ని వ్యాసశిష్యుడు, మహాతేజశ్శాలియునగు జైమినిముని సమీపించి యిట్లనెను- మహర్షీ! వ్యాసప్రోక్తమగు భారతాఖ్యానము పరిశుద్ధములగు శాస్త్రసముచ్చయములతో పూరింపబడియున్నది. పూర్వపక్షసిద్ధాంతశోభితమై, సర్వశాస్త్రసారమై యీమహాభారత మొప్పుచున్నది. దీనియందు ధర్మార్థకామమోక్షములు వేర్వేరుగను, పరస్పరానుబంధముగను వర్ణింపబడుటచే నిది ధర్మశాస్త్రము, అర్థశాస్త్రము, కామశాస్త్రము, మోక్షశాస్త్రము నైయున్నది. చతురాశ్రమధర్మసాధనమైన యీగ్రం

థము విరోధములకు ప్రసక్తి లేకుండునట్లు ఉదారహృదయుడగు మహాత్మునిచే రచింపబడినది. వేదపర్వతమునుండి యవతరించి కుతర్కతరువుల నున్మూలించెడి వ్యాసవాక్యజలప్రవాహముచే భూమియందు రజస్సు అంతరింపజేయబడినది. యీకార్ష్ణవేద మను మహాహ్రదము మధుర శబ్దము లను మహాహంసములు, మహోపాఖ్యానము లను పద్మములు, విస్తృతకథ లను జలము కలిగి యున్నది అని తాత్పర్యము.

దీనిచే నుపాఖ్యానసహితమగు మహాభారతము వ్యాసప్రణీతమే యనియు, భారతమహాభారతనామములు కలది యొక్కగ్రంథమే యనియు, నందు విరోధము లేమియు లేవనియు, అది సకలశాస్త్రసంప్రదాయసమన్వితమై యున్న దనియు తేలినది.

—◆ సూతసంహిత — అ॥ 1. ◆—

"వ్యస్తవేదతయా వ్యాస ఇతి లోకే ప్రథితో మునిః ।
అయం సాక్షా న్మహాయోగీ వ్యాస స్సర్వజ్ఞ ఈశ్వరః ॥
మహాభారత మాశ్చర్యం నిర్మమే భగవాన్ గురుః ।"

విష్ణుపురాణము:— అ॥ 3.

"కృష్ణద్వైపాయనం వ్యాసం విద్ధి నారాయణం ప్రభుమ్ ।
కో హ్యన్యః పుండరీకాక్షా న్మహాభారతకృ ద్భవేత్ ॥ "

దేవీ భాగవతము— అ॥ 3.

"అష్టాదశపురాణాని కృత్వా సత్యవతీసుతః ।
భారతాఖ్యాన మతులం చక్రే తదుపబృంహితమ్ ॥"

పద్మపురాణము – సృష్టిఖండము. అ: 1.

మతిమంథాన మావిధ్య యేనాస్మా చ్ఛ్రుతిసాగరాత్ ।

ప్రకాశో జనితో లోకే మహాభారతచంద్రమాః॥
భారతం భానుమా నిన్దు ర్యది న స్యు రమీ త్రయః।
తతోఽజ్ఞానతమోన్ధస్య కాఽవస్థా జగతో భవేత్ ॥
కృష్ణద్వైపాయనం వ్యాసం విద్ధి నారాయణం ప్రభుమ్।
కో హ్యన్యః పుండరీకాక్షా న్మహాభారతకృ ద్భవేత్॥"

శ్రీమద్భాగవతము—స్క॥ 1. అ॥ 5.

"స్త్రీశూద్రద్విజబంధూనాం త్రయీ న శ్రుతిగోచరా।
కర్మశ్రేయసి మూఢానాం శ్రేయ ఏవం భవే దిహ॥
ఇతి భారత మాఖ్యానం కృపయా మునినా కృతమ్।"

మత్స్యపురాణము— అ॥ 53.

అష్టాదశపురాణాని కృత్వా సత్యవతీసుతః।
భారతాఖ్యాన మఖిలం చక్రే తదుపబృంహితమ్॥
లక్షే ణైకేన యత్ప్రోక్తం వేదార్థపరిబృంహితమ్।"

పద్మపురాణము.

"నిస్తారయితు లోకానాం స్వయం నారాయణః ప్రభుః।
వ్యాసరూపేణ కృతవాన్ పురాణాని మహీతలే॥
పఠనా చ్ఛ్రవణా ద్యేషాం నృణాం పాపక్షయో భవేత్।
ధర్మాధర్మపరిజ్ఞానం సదాచారప్రవర్తనమ్॥
గతిశ్చ పరమా తద్వ ద్భక్తి ర్భగవతి ప్రభౌ।
తాని తే కథయిష్యామి సప్రమాణాని భూతలే॥
పురాణాని చతుర్లక్షా ణ్యేతాని ధరణీతలే।
తథా మహాభారతం చ లక్షసంఖ్యం ప్రకీర్తితమ్॥"

స్కాందము-ప్రభాసఖండము. అ॥2.

“అష్టాదశపురాణాని కృత్వా సత్యవతీసుతః।
భారతాఖ్యాన మకరో ద్వేదార్థై రుపబృంహితమ్॥
లక్షే ణైకేన త త్ప్రోక్తం ద్వాపరాన్తే మహాత్మనా।”
శౌనకోక్తచరణవ్యూహపరిశిష్టము. ఖం॥ 5.
“లక్షం తు చతురో వేదా లక్షం భారత మేవచ।”

గీతాధ్యాయాంతగ్రంథము.

“శ్రీమహాభారతే శతసాహస్ర్యాంసంహితాయాం వైయాసిక్యాం”
ఆర్యాసప్తశతి-(గోవర్ధనాచార్యః-1080-1140 మధ్య)
“వ్యాసగిరాం నిర్యాసం సారం విశ్వస్య భారతం వన్దే।
భూషణతయేవ సంజ్ఞాం యదంకితాం భారతీ వహతి॥”

ఈవచనము లన్నియు వేదవ్యాసమహర్షి నారాయణస్వరూపు డనియు, ఆత డష్టాదశపురాణములు రచించి వేదార్థప్రకాశకము, శ్రేయోదాయకము నగు మహాభారతమును రచించెననియు, నామహాభారతము అంధకారము నణచు సూర్యచంద్రులవలె నజ్ఞానాంధకారము నణచుచుండుటచే లోకోపకారకమనియు, నది లక్షగ్రంథాత్మకమనియు, ద్వాపరాంతమందు రచింపబడె ననియు, భారతమహాభారత నామములుకల గ్రంథ మొక్కటే యనియు నైకకంఠ్యముతో నుద్ఘోషించుచున్నవి.

ఇట్లు మహర్షిని గూర్చియు, మహాభారతమును గూర్చియు నిస్సంశయముగా నార్షగ్రంథములు మనకు బోధించుచుండ వానిని విశ్వసింపక కొందఱాధునికు లపమార్గమున బడి స్వబుద్ధిప్రాభవమాత్రమున విమర్శింపమొదలిడి మహర్షియొక్కయు, మహాభారతము యొక్కయు పేరు లేకుండ జేయువలెనని యెంచియో, అట్లు వ్రాసిన గాని తమకు పేరు రాదని యెంచియో తలక్రిందుగా గొన్ని పుస్తకము

లను వ్రాసియుండిరి. మన మాపుస్తకములను పరామర్శించుచు వారి విమర్శనపాటవ మేపాటిదో కొంచెము పరీక్షింతము.

—♦ ప్రతివాదిప్రసంగపరామర్శము ♦—

మహాభారతమునకు వేదవ్యాసమహర్షి యొక్కఁడే కర్త కాఁడనియు, వ్యాసుఁడు, వైశంపాయనుఁడు, సౌతి యను ముగ్గురు కర్తలనియు, నందు వ్యాసుఁడు వ్రాసిన గ్రంథమునకు జయ మనియు, వైశంపాయనుఁడు వ్రాసిన గ్రంథమునకు భారత మనియు, సౌతి వ్రాసిన గ్రంథమునకు మహాభారత మనియు పేర్లనియు, ఆమహాభారతములోనే జయము, భారతము ఇమిడి యుండె ననియు, నవి విడదీయుటకు వీలుగా లేవనియు, నీసంగతు లాశ్వలాయనసూత్ర, మహాభారతవచనములచే స్పష్టమగుచుండె ననియు 'మహాభారతమీమాంస' 'శ్రీకృష్ణచరిత్రము' 'మహాభారతచరిత్రము' మున్నగు గ్రంథములు ప్రతిపాదించుచున్నవి. అందు ప్రదర్శింపబడిన ప్రమాణము లీవిధముగా నున్నవి:—

(1) "వేదా నధ్యాపయామాస మహాభారతపంచమాన్ ।
సుమన్తుం జైమినిం పైలం శుకం చైవ స్వ మాత్మజమ్ ॥
"ప్రభు ర్వరిష్ఠో వరదో వైశంపాయన మేవ చ ।
సంహితా స్తైః పృథక్త్వేన భారతస్య ప్రకాశితాః ॥" (ఆదిపర్వము)

(2) 'సుమంతు జైమిని వైశంపాయన పైల సూత్రభాష్య భారత మహాభారత ధర్మాచార్యాః'

(3) "అస్మింస్తు మానుషే లోకే వైశంపాయన ఉక్తవాన్ ।
ఏకం శతసహస్రన్తు మయోక్తం వై నిబోధత ॥"
(అనుక్రమణికాధ్యాయము)

(4) "ఇదం శతసహస్రాఖ్యం శ్లోకానాం పుణ్యకర్మణామ్ ।

ఉపాఖ్యానై స్సహ జ్ఞేయం శ్రావ్యం భారత ముత్తమమ్ ।
చతుర్వింశతిసాహస్రీం చక్రే భారతసంహితామ్ ।
ఉపాఖ్యానై ర్వినై తావ ద్భారతం ప్రోచ్యతే బుధైః ।
తతో౽ధ్యర్థశతం భూయ స్సంక్షేపం కృతవా నృషిః ॥" (ఆది. అ1)

(5) "మన్వాదిభారతం కేచి దాస్తీకాది తథా౽పరే।
తథోపరిచరా ద్యన్యే విప్రా స్సమ్య గధీయతే ॥ " (ఆదిప. అ 1)

ఇత్యాదులు. ఈవచనములు ప్రతివాదుల కెంత యనుకూలము లో పరిశీలింతము-

—♦ అనేకకర్తృత్వనిరాకరణము ♦—

(1) "వేదా నధ్యాపయామాస మహాభారతపంచమాన్ ।
సుమన్తుం జైమినిం పైలం శుకంచైవ స్వ మాత్మజమ్ ॥
ప్రభు ర్వరిష్ఠో వరదో వైశంపాయన మేవచ ।
సంహితా స్తైః పృథక్త్వేన భారతస్య ప్రకాశితాః॥

ఇచ్చట వేదములను, మహాభారతమును వేదవ్యాసమహర్షి సుమంత్వాదులకు అధ్యాపనము చేసెను. ఆసుమంత్వాదులచే భారత సంబంధములైన సంహితలు విడిగా ప్రకాశింపజేయబడినవి. అని చెప్ప బడుటచే సుమంత్వాదులకు ప్రకాశకత్వమేకాని ప్రణేతృత్వము చెప్ప బడలేదు. ఇచ్చట 'వ్యాసునిది జయము, వైశంపానునిది భారతము, సౌతిది మహాభారతము' అనివ్రాసిన ప్రతివాదుల నడుగవలసియున్నది. సుమంత్వాదులు వ్యాసమహర్షి యొద్ద జదువుకొన్నది మీవిభాగప్ర కారము జయము కావలసియుండగా నదికాక మహాభారత మెట్లైనది? అట్లు సుమంత్వాదులు వ్యాసమహర్షియొద్ద నేమహాభారతమును చదు వుకొనిన ట్లున్నదో ఆమహాభారతమే వ్యాసకర్తృక మనకతప్పునా?

మఱియు వారు మహర్షి యొద్ద జదువుకొనినది మహాభారతము. ఇక. 'భారతస్య సంహితాః స్తైః ప్రకాశితాః' అనునపుడు మీయూహనుబట్టి వారిచే రచింపబడినది 'భారతస్య సంహితా' అనుభేదనిర్దేశముచే భారతము యొక్క సంహితలుకదా, ఇచ్చట భారత మనగా వేదవ్యాసునియొద్ద వారు చదువుకొనిన మహాభారతమా? లేక మీర న్నట్లు వారిచే రచింపబడిన భారత మను గ్రంథాంతరమా? మహాభారతమే యైనయెడల మహాభారతముయొక్క సంహితలను చేసి రను మాటకు అర్థమేమి? సంహితాశబ్దమునకు మూలగ్రంథమని యర్థమా? వ్యాఖ్యానగ్రంథమని యర్థమా? మూలగ్రంథమనినచో వేదవ్యాసుని మహాభారతము జదువుకొని వేదవ్యాసశిష్యులు వేదవ్యాసమహాభారతమునకు మూలగ్రంథము వ్రాసినారనుట హాస్యాస్పదము. ఇకవ్యాఖ్యానగ్రంథ మనినచో మహాభారతవ్యాఖ్యాతలు కావలసిన వైశంపాయనాదులకు వ్యాఖ్యానరూపముకాని భారతగ్రంథమునకు కర్తృత్వము పొసగదు.

ఇక నిచ్చట భారత మనగా వారు చదివిన మహాభారతము కాక వారు రచించిన గ్రంథాంతరమగు భారతమే యందురా?

అట్లైన వారు భారతములను వ్రాసిరా? భారతముయొక్క సంహితలను వ్రాసిరా? భారతము లనినను భారతము యొక్క సంహిత లనినను ఒకటే యందురా? అట్లైన 'భారతస్య సంహితాః' అనునపుడు షష్ఠ్యర్థమును భ్రంశపఱచినారన్నమాటే.

మఱియు మీయభీష్టానుసారము 'వేదవ్యాసమహర్షి మహాభారతము సుమంత్వాదులకు జెప్పెను. వారిచేభారతసంహితలు చేయబడినవి' అని యింతమాత్రమే చెప్పక 'వేదా నధ్యాపయామాస మహా

భారతపంచమాః' అనుచు వేదములను గూడ మహాభారతముతో జదివించె ననుటెందులకు?

వారిచే జదివించినవాని నన్నిటిని జెప్పుట కందురా? అట్లైన వేదవ్యాసకర్తృకము లగు అష్టాదశపురాణములు, బ్రహ్మసూత్రములు, మున్నగువానిని గూడ జదివించియే యుండును గనుక వానిని బేర్కొ నకుండుట న్యూనత కాదా? కనుక వేదములతో మహాభారతమును చదివించె ననుటకును, వారిచే భారతముయొక్క సంహితలు ప్రకాశిం పజేయబడిన వనుటకును సంబంధము (హేతుహేతుమద్భావము)వర్ణిం పవలసియున్నది. అది యశక్య మందురేమో! ఈ నీలకంఠీయటీకను చూడుడు!!

"భారతస్య మూలభూతా స్సంహితాః మంత్రబ్రాహ్మణరూపా వేదాః। తై స్సుమంతుప్రభృతిభిః ప్రకాశితా ఇద మస్య మూల మిద మస్య మూల మితి స్పష్టీకృతా స్తేన ప్రత్యక్షవేదమూల మేత దితి భావః।"

అనగా—"సంహితా స్తైః పృథక్త్వేన భారతస్య ప్రకాశితాః' అనునపుడు సంహిత లనగా మంత్రబ్రాహ్మణరూపములగు వేదములే. భారత మనగా వారు చదువుకొనిన మహాభారతమే. ఇప్పుడు సమ న్వయింపగా భారతమునకు మూలభూతములైన మంత్ర బ్రాహ్మణరూప వేదములు సుమంత్వాదులచే వేఱువేఱుగా "భారతములోని యీ భాగమునకు ఈవేదభాగము మూలము" అని ప్రకాశింప (స్పష్టీకరింప) బడినవి. అని నిర్దుష్టార్థము. ఇట్లు చెప్పినపుడు 'భారతస్య సంహితాః' అను షష్ఠీవిభక్తి యుపపన్నమైనది. ఆ సుమంత్వాదులు వేదము లతో మహాభారతమును చదువుకొనినందులకు ఫలము తామా మహా భారతమున కర్థము చెప్పునపుడు ఆయా భాగముల కాయావేదభాగ

ములు మూలము లని యుదాహరించి చెప్పగల్గుటే యని సిద్ధించినది. వారు చదువుకొనిన వేదవ్యాసమహాభారతమునకు వేదభాగోదాహరణములతో వివరించి యర్థము చెప్పినవారే కాని తలకొక భారతము వ్రాసినవారు గారని కూడ తేలినది

కనుకనే "భారతం పంచమో వేదః, సర్వశ్రుతిసమూహోయమ్'' అని వేదవ్యాసమహర్షి యీమహాభారతము వేదమూలకమని యుపదేశించెను. ఇట్లు పరిశీలింపగా ప్రతివాదులు చూపియున్న 'వేదానధ్యాపయామాస మహాభారతపంచమాన్'' ఇత్యాది శ్లోకములు సుమంత్వాదులు భారతములు వ్రాయలేదనియే చెప్పుచుండ వ్రాసినారనియే చెప్పుచున్నవను ప్రతివాదుల వ్రాత హేయము. గీతారహస్యము (పు 719) లో 'సుమంతుడు జైమిని పైలుడు శుకుడు వైశంపాయనుడు అను నీ యైదుగురును వేర్వేరుగ నైదుభారతసంహితలను లేక మహాభారతములను వ్రాసి రని స్పష్టముగ జెప్పబడినది' (అ. 63-90) అను వ్రాతకూడ పరాస్తము.

ప్రతివాదులు కల్పించిన విభాగమును బట్టి చూడ జయ మను గ్రంథాంతరమును వ్రాసిన వ్యాసమహర్షి సుమంత్వాదులకు తనగ్రంథమును పాఠము జెప్పుటకాక యెక్కడో సౌతి వ్రాసిన మహాభారతమును పాఠము చెప్పె ననుట ప్రతివాదుల కెంత యుక్తముగా నున్నదో పాఠకు లూహింతురు గాక.

ఇంక 'భారతము మహాభారతము అని రెండుగ్రంథములు భిన్నముగా నుండినట్లు ఆశ్వలాయనగృహ్యసూత్రము బోధించుచున్న, దను ప్రతివాదుల వ్రాతను పరిశీలింతము.

(2) "సుమన్తుజైమినివైశంపాయనపైలసూత్రభాష్యభారతమహాభారతధర్మాచార్యాః''

ఈసూత్రము ఆశ్వలాయనుల బ్రహ్మయజ్ఞమునందు ఆచార్య తర్పణప్రకరణములోనిది. ఇందు భారత మహాభారతశబ్దములు వినబడు టచే మహాభారతమునకు అనేకకర్తృకత్వమును కల్పింప నుద్యమించు వారలకు ఇది కల్పవృక్షముగా గన్పట్టినది. అందుచే క్రమికాన్వయము నూహించి వైశంపాయనునకును భారతమునకును, కర్తృత్వసంబంధము నెట్లో కల్పించిరి. కాని యీసూత్రమందే వారి యన్వయ ప్రకారము పైలస్థానమునకు వచ్చిన మహాభారతమును సౌతి కంటగట్టుటకు జంకు గాని, సూత్రాంతమందున్న ధర్మాచార్యపదమునకు కర్తృత్వార్థము లేదనెడి యాలోచనకాని కలుగకుండుట చిత్రమే! మఱియు "వేదా నధ్యాపయామాస" అను పూర్వోక్తశ్లోకములలో నేసుమంత్వాదులు గ్రహింపబడిరో వారే యీయాశ్వలాయనసూత్రములో గూడ గ్రహింపబడియుండ ప్రతివాదు లీసూత్రములో సుమన్తు జైమిని వైశంపాయన పైలులకు యథాక్రమముగా సూత్రభాష్య భారత మహా భారతము లనబడు గ్రంథములకు కర్తృత్వమును కల్పించి 'వేదా నధ్యా పయామాస' అన్నపుడు ఆసుమంత్వాదు లందరు భారతములనే చేసి నారని చెప్పుటలో విరోధము స్ఫురింపకుండుటయు చిత్రమే!

అది యటుండనిచ్చి యీయాశ్వలాయనసూత్రమునకు ప్రమా ణాంతరసమ్మతమగు నర్థము గ్రహింతము.

—♦ దేవీభాగవతము.—స్కం 11. అ॥ 20. ♦—

"సుమన్తు జైమినీ వైశంపాయనః పైలసూత్రయుక్ ।
భాష్యభారతపూర్వాశ్చ మహాభారత ఇత్యపి ।
ధర్మాచార్యా ఇమే సర్వే తృప్యన్త్వితిచ కీర్తయేత్ ॥

∴ ఇది ప్రతివాదు లుదహరించిన ఆశ్వలాయనసూత్రమునకు శ్లోకరూపమైన వివరణము. ఇచ్చట 'పైలసూత్రయుక్' అనునపుడు

'సూత్రేణయుజ్యతే సూత్రియుక్ పైలశ్చాసౌ సూత్రియుక్చ పైల స్సూత్రయుక్' అని కర్మధారయసమాసము. సూత్రునితో గూడిన పైలుడని యర్థము ఇందు సుమంతుశబ్దము మొదలు మహాభారత శబ్దాంతము ఆచార్యనామములే కాని గ్రంథనామములు లేవను సంగతి "ఇమే సర్వే ధర్మాచార్యాః" అనినిర్దేశింపబడిన ధర్మాచార్యులందరు 'తృప్యన్తు' అని కీర్తింపుమనుటచే స్పష్టమగుచున్నది. ఇట్టిశ్లోకములలో క్రమికాన్వయధోరణి లేకుండుట, గ్రంథనామములు కాకుండుట ధ్రువమగుటచే నాసూత్రమున కిట్లేయర్థము చెప్పవలెను.

ఇట్టి ప్రమాణాంతరసిద్ధమగు నీసూత్రార్థమును ప్రమాదముననో, ప్రతారణముననో అస్తవ్యస్తముచేసి యెవ్వరో లోకమున బ్రవేశపెట్టగా "అంధగోలాంగూల' న్యాయమున దాని నందుకొని యెందరో ప్రమాదమునకు పాలైరి.

ఇట్లుండగా మహాభారతచరిత్రకారులు 'వేదా నధ్యాపయామాస(అను పైశ్లోకముల గూర్చియు, ఆశ్వలాయనుని పైసూత్రమును గూర్చియు నీక్రింద జెప్పబడు పండితులు విశేషముగా విమర్శించి నేచెప్పిన యర్థమునేచెప్పిరనుచు లోకమాన్యబాలగంగాధరతిలకు మొదలు తేవప్పెరుమాళ్ళయ్యగారివరకు 11 మంది పేర్ల నుదాహరించిరి. అందులో మహారాష్ట్రభాషలో గీతారహస్యకర్తను, ఆంధ్రములో గీతారహస్య అనువాదకర్తను, వంగభాషలో శ్రీకృష్ణచరిత్రకర్తను, ఆంధ్రములో శ్రీకృష్ణచరిత్ర అనువాదకర్తను, హిందీలో భారతమీమాంసాకర్తను, ఆంధ్రములో భారతమీమాంసానువాదకర్తను కలిపి యా 11 మందిని చూపినారు. ఆపై తేవప్పెరుమాళ్ళయ్యగారి వచనగ్రంథము నుదాహరించిరి. అది యిట్లున్నది. "విద్వాంసుడునుసమర్థుడును...అగు నాబ్రహ్మర్షి సుమంతుడు జైమిని... ...అనెడి యేవురు శిష్యులను

బిలిచి...నాల్గువేదములను, ఐదవవేదమైన మహాభారతమును నధ్యాయనమును చేయించెను. ఆశిష్యులచే వేదసంహితలును, భారతసంహితలును వేఱువేఱ చెప్పబడినవి' (మ. భా. చ. ఉపోద్ఘాతము-పు 16)

ఈగ్రంథములోని కడపటివాక్యము 'సంహితాస్తైః పృథక్త్వేన భారతస్య ప్రకాశితాః' అనుదాని యర్థమే. 'ప్రకాశితాః' అనుదానికి చెప్పబడిన వని యర్థము వ్రాయబడెనేకాని చేయబడిన వని యర్థము వ్రాయబడ లేదు. వేదసంహితలును, భారతసంహితలును చెప్పబడిన వనుటలో వేదసంహిత లెట్లుచేయబడినవికావో, అట్లే వారలచేత భారత సంహితలు చేయబడినవి కావనియు, అర్థము చెప్పబడిన వనియు ఆచెప్పుటలో వేదసంహిత లుదాహరింపబడిన వనియు స్పష్టముగా గోచరించుచున్నది. ఇది విద్వన్మార్గమునకు చెందియున్నది. ఇట్టి యీగ్రంథమును, సుమంత్వాదు లొక్కొక్కభారతము చేసినారను తమ వాదమునకు ప్రమాణముగా చూపు ప్రతివాదులకు ఎంతసాహసమో!

ఈ తేవప్పెరుమాళ్ళయ్యగారి గ్రంథమును చూపినతరువాత వారి వ్రాత యిట్లున్నది—"పై బదునొకండుమందియు బైశ్లోకములకు వ్యాసుడు- సుమంత్వాదులకు వేదములను మహాభారతమును చెప్పెననియు, సుమంత్వాదులు వేర్వేఱు భారతసంహితల జేసి రనియే తాత్పర్యములు జేసిరి. మొదట యెనిమిది మందిపండితులును పైశ్లోకములకు బలము కలిగించుటకు ఆశ్వలాయనుని గృహ్యసూత్రమును సాక్ష్యముగాజూపిరి" (మ. భా. చ. ఉపో. 17పు)

ఆహా! మహాభారతశ్లోకములకు నీలకంఠీయము, ఆశ్వలాయన సూత్రమునకు దేవీభాగవతశ్లోకములు న్యాయముగా నర్థనిర్ణయము చేసియుండ నట్టి ప్రామాణికార్థమును గ్రహింపలేక తమకు దోచినట్లు పూర్వోత్తరవిరుద్ధముగను, అసంగతముగను ఎంతమందికల్పించిన

యర్థమైనను ప్రమాణవిరుద్ధమైనచో హేయమే. ఈవిషయము మ. భా. చ. కారులు ఒప్పినదే. ఒకచోట నాటిట్లు వ్రాసియున్నారు–"లోకమాన్య తిలకు, భాసునకాళిదాసులకంటె బూర్వుఁడైనను క్రీ. త. 1–2–శతాబ్దములునాటివాడె యగునని తెలుపు చనినాడు. గణపతి శాస్త్రిలవారి శ్లోకదృష్టాంతపూర్వకమగు నిదర్శనము లోకమాన్యుని తలపుకంటె ప్రమాణము" (పు32)

ఇట్లు లోకమాన్యుని తలపుకంటె శ్లోకనిదర్శనము ప్రమాణమనిన మ. భా. చ. కారు లీయాశ్వలాయనసూత్రమునకు ఆలోకమాన్యప్రభృతు లూహించిన యర్థముకంటె దేవీభాగవతశ్లోకనిదర్శనపూర్వక మగు నర్థమే ప్రమాణ మనక తప్పునా?

కనుక భారతమహాభారతములు భిన్నగ్రంథము లనియు, భిన్నకర్తృకము లనియు నిర్ణయించుటకు ప్రతివాదు లాధారముగా బట్టుకొనిన ఆశ్వలాయనసూత్రము వారిని భంగపఱచినది.

కాబట్టి గీతారహస్యము (718 పు) లో "ఆశ్వలాయనగృహ్యసూత్రమందు సుమంతు, జైమిని, వైశంపాయన, పైల, సూత్ర, భాష్య, భారత, మహాభారత, ధర్మాచార్యాః" (ఆ గృ 3–4–4) అని ఋషితర్పణమందు భారత, మహాభారతము లనునవి రెండు . వేర్వేఱు గ్రంథము లని స్పష్టముగ జెప్పబడి యుండుటచే పైని మీ యనుమానమే దృఢ మగుచున్నది" అను మాటయు, మహాభారతమీమాంస (సంపుటం 15. సంచిక 4) లో "ఆశ్వలాయనుని యొక్క సూత్రమున భిన్నభిన్ననామముల గైకొని 'భారత మహాభారతధర్మాచార్యాః' అని చెప్పబడియున్నది. ఇందువలన వైశంపాయనాది ఋషులకు భారతాచార్యబిరుదము ప్రసిద్ధమయ్యెను. అందువలన, భారత మహాభారతనామకము లగు భిన్నభిన్నగ్రంథము లొకే సమయమున బ్రచలితములయ్యెననియు ననుమితి కలుగుచున్నది' అను మాటయు అప్రస్తుతము లైనవి.

(౩) "అస్మింస్తు మానుషే లోకే వైశంపాయన ఉక్తవాన్" అను వాక్యము నిక బరీక్షింతము. అందుకై ముం దిచ్చుట గ్రంథసందర్భము నవలోకింపవలసియున్నది.

సౌతి యనెను— (ఆది. అ. 1)

"మాతుర్నియోగా ద్ధర్మాత్మా గాంగేయస్య చ ధీమతః ।
క్షేత్రే విచిత్రవీర్యస్య కృష్ణద్వైపాయనః పురా ॥ 94 ॥
త్రీ నగ్నీ నివ కౌరవ్యాన్ జనయామాస వీర్యవాన్ ।
ఉత్పాద్య ధృతరాష్ట్రం చ పాండుం విదుర మేవచ ॥ 95 ॥
జగామ తపసే ధీమాన్ పున రేవాశ్రమం ప్రతి ।
తేషు జాతేషు వృద్ధేషు గతేషు పరమాం గతిమ్ ॥ 96 ॥"

టీ॥ తేషు= ధృతరాష్ట్రాదిషు; జాతేషు = పుత్రపౌత్రాదిరూపేణ ప్రాదుర్భూతేషు; వృద్ధేషు= రాజ్యభాగిషు; పరమాం గతిం = మృత్యుం గతేషు ॥

"అబ్రవీ ద్భారతం లోకే మానుషేస్మి న్మహా నృషిః ।
జనమేజయేన పృష్టస్సన్ బ్రాహ్మణైశ్చ సహస్రశః ॥ 97 ॥
శశాస శిష్య మాసీనం వైశంపాయన మంతికే ।
స సదస్యై స్సహాసీన శ్శ్రావయామాస భారతమ్ ॥ 98 ॥
కర్మాంతరేషు యజ్ఞస్య చోద్యమానః పునః పునః ।
విస్తరం కురువంశస్య గాంధార్యా ధర్మశీలతామ్ ॥ 99 ॥
క్షత్తుః ప్రజ్ఞాం ధృతిం కుంత్యా స్సమ్య గ్ద్వైపాయనోబ్రవీత్ ।
వాసుదేవస్య మాహాత్మ్యం పాండవానాం చ సత్యతామ్ ॥
దుర్వృత్తం ధార్తరాష్ట్రాణా ముక్తవాన్ భగవా నృషిః । 100 ।
ఇదం శతసహస్రం తు శ్లోకానాం పుణ్యకర్మణామ్ ।
ఉపాఖ్యానై స్సహ జ్ఞేయ మాద్యం భారత ముత్తమమ్ ॥ 101 ॥

చతుర్వింశతిసాహస్రీం చక్రే భారతసంహితామ్ ।
ఉపాఖ్యానై ర్వినా తావ ద్భారతం ప్రోచ్యతే బుధైః ॥ 102 ॥
తతోఽధ్యర్ధశతం భూయ స్సంక్షేపం కృతవా నృషిః ।
అనుక్రమణికాధ్యాయం వృత్తాంతానాం సపర్వణామ్ ॥ 103 ॥
ఇదం ద్వైపాయనః పూర్వం పుత్ర మధ్యాపయ చ్ఛుకమ్ ।
తతోఽన్యేభ్యోఽనురూపేభ్య శ్శిష్యేభ్యః ప్రదదౌ విభుః ॥104॥
షష్టిం శతసహస్రాణి చకారాన్యాం ససంహితామ్ ।
త్రింశ చ్ఛతసహస్రం చ దేవలోకే ప్రతిష్ఠితమ్ ॥ 105 ॥
పిత్ర్యే పంచదశ ప్రోక్తం గంధర్వేషు చతుర్దశ ।
ఏకం శతసహస్రం తు మానుషేషు ప్రతిష్ఠితమ్ ॥ 106 ॥
నారదోఽశ్రావయ ద్దేవా నసితో దేవలః పితౄన్ ।
గంధర్వయక్షరక్షాంసి శ్రావయామాస వై శుకః ॥ 107 ॥
అస్మిం స్తు మానుషే లోకే వైశంపాయన ఉక్తవాన్ ।
శిష్యో వ్యాసస్య ధర్మాత్మా సర్వవేదవిదాం వరః ॥ 108 ॥
ఏకం శతసహస్రం తు మయోక్తం వై నిబోధత" ॥ 109 ॥

ఈగ్రంథములో 108 గా నున్న శ్లోకమునే ప్రతివాదులు తమ వాదమునకు మూడవప్రమాణముగాను, దాని తరువాతపాదమునే నాల్గవప్రమాణముగాను, చూపియున్నారు.

పై గ్రంథమునకు తాత్పర్యము:— ధర్మాత్ము డగు వేదవ్యాసమహర్షి జనని యొక్కయు, భీష్ముని యొక్కయు నియోగముచేతనే ధృతరాష్ట్రపాండువిదురులను జనింపజేసి మఱల తపస్సునకై యాశ్రమమున కేగెను. ఆధృతరాష్ట్రాదులు పుత్రపౌత్రాదిరూపమున ప్రాదుర్భూతులై, రాజ్యప్రాప్తిచే ప్రవర్ధమానులై పరలోకగతులు కాగా నా వేదవ్యాసమహర్షి యీ మానుషలోకమందు భారతమునుజెప్పెను.

(ఇక్కడ ధృతరాష్ట్రాదులు గతించినతరువాత భారతమును మహర్షి చెప్పె ననగా రచించె నని యర్థము కాదు. పూర్వము బహుకాలమై రచింపబడియున్న గ్రంథమును ప్రకటించెనని యర్థము. అప్పుడాప్రకటించుట మనుష్యలోకవిషయము, వక్ష్యమాణప్రకారము దేవపితృగంధర్వలోకములలో గూడ ప్రకటింపబడియుండుటచే నిచట 'మనుష్యలోక మందు' అను విశేషణ ముపపన్నము. మనుష్యలోక మందు ఎప్పుడు ఎట్లు ప్రకటించెను? అను ప్రశ్నముపై సమాధానముగా నుత్తరగ్రంథము)

అ దెట్లనిన? సర్పసత్రయాగమందు జనమేజయునిచేతను, అచట వేలకొలది బ్రాహ్మణప్రవరులచేతను—

"కురూణాం పాండవానాం చ భవాన్ ప్రత్యక్షదర్శివాన్ ।
తేషాం చరిత మిచ్ఛామి కథ్యమానం త్వయా ద్విజ!"
(ఆది- అ. 60)

అని యడుగబడిన వ్యాసమహర్షి తన శిష్యుడగు వైశంపాయనునకు—

"కురూణాం పాండవానాం చ యథా భేదోఽభవ త్పురా ।
త దస్మై సర్వ మాచక్ష్వ య న్మత్తః శ్రుతవా నసి॥"(ఆది-అ60)

అని నావలన తెలిసికొనిన భారతమునంతను నీ వీతనికి చెప్పుమని యాజ్ఞాపింప నావైశంపాయనుడు ఆయా సమయములందు ప్రేరేపింపబడుచు, భారతమును వినిపించెను. ఆవినిపింపబడిన భారతమందు కురువంశవిస్తారమును, గాంధారీధర్మశీలతను, విదురప్రజ్ఞను, కుంతీధైర్యమును, వాసుదేవమాహాత్మ్యమును, పాండవుల సత్యతను, ధార్తరాష్ట్రుల దుర్వృత్తమును, భగవాను డగు వ్యాసమహర్షి చెప్పెను.

పుణ్యాత్ముల యుపాఖ్యానములతో గూడి యుత్తమమై ఆద్యమైన యీభారతము లక్షగ్రంథముగా దెలిసికొనవలసినది.

(ఈవాక్యము 'ఇదం శతసహస్రం తు' అనుదాని యర్థము. ఈ 'ఇదమ్' శబ్దము వేదవ్యాసవిరచితమై వైశంపాయనునిచే వినిపింపబడిన భారతమునే చెప్పుచుండుటవలన ఆభారతమే లక్షగ్రంథము అదియే ఆద్యము)

ఉపాఖ్యానములను విడిచి 24 వేల భారతసంహితను చేసెను. దీనిని ఉపాఖ్యానరహితభారత మని చెప్పుదురు.

(ఈ 24 వేలభారతసంహితను చేయుటలో కర్తృత్వము పూర్వసందర్భమునుబట్టి వ్యాసమహర్షిదేకాని వినిపించెడి వైశంపాయనునది కాదని విజ్ఞులకు తెలిసినవిషయమే. ఉపాఖ్యానములు విడిచి 24 వేలు చేసె ననగా ఆలక్షగ్రంథములోనే ఉపాఖ్యానభాగములు విడిచిపరిగణించిన యెడలనది 24 వేలగ్రంథ మని భావము)

మఱియు వ్యాసమహర్షి పర్వములతోగూడిన వృత్తాంతములయొక్క అనుక్రమణికాధ్యాయమును మఱల 150 శ్లోకములుగా సంక్షేపించెను.

(ఇచ్చట. భూయః సంక్షేపమ్' అని భూయః పదమును. 101 శ్లోకములోని 'ఆద్యమ్' అనుపదమును పరిశీలింప మొదటిది లక్షగ్రంథ మనియు దానిసంక్షేపము 24 వేలనియు మఱలసంక్షేపము 150 శ్లోకములనియు ఇదంతయు వ్యాసకృతమే అనియు మహాభారతఘటకమే యనియు స్పష్టము)

ఈభారతమును వ్యాసమహర్షి మొదట శుకునకును, తరువాత తగిన శిష్యులకును అధ్యాపనము చేసెను. ఇంతేగాక ఆవ్యాసమహర్షి

60లక్షల భారతసంహితను చేసెను. అందు 30లక్షలు దేవలోకమందును, 15లక్షలు పితృలోకమందును. 14లక్షలు గంధర్వలోకమందును, 1లక్ష మనుష్యలోకమందును ప్రతిష్ఠితమై యున్నది.

అందు దేవతలకు నారదుడును, పితృదేవతలకు అసితదేవలుడును, గంధర్వాదులకు శుకుడును వినిపించిరి.

(ఈవాక్యము "నారదోఽశ్రావయద్దేవాన్" 'గంధర్వయక్షరక్షాంసి శ్రావయామాస వై శుకః' అను శ్లోకార్థమే ఇచ్చట 'అశ్రావయత్' 'శ్రావయామాస' అనుటచే వినిపించె ననియే యర్థ మనుట నిర్వివాదము)

ఈమనుష్యలోకమునకు వ్యాసశిష్యుడు ధర్మాత్ముడు నగు వైశంపాయనుడు చెప్పెను, అనగా వినిపించెను. అని.

ఇట్లు ఎవ్వరెచ్చట వినిపించిరో చెప్పెడి సందర్భములో నున్న "అస్మింస్తు మానుషేలోకే వైశంపాయన ఉక్తవాన్" అను వాక్యమందలి 'ఉక్తవాన్' అను పదమునకు రచించెనని యర్థమును ప్రతివాదులు చెప్పుట అక్రమము. మఱియు "అబ్రవీద్భారతం లోకే మానుషేఽస్మిన్మహా నృషిః । జనమేజయేన పృష్టస్సన్' 97 'శశాస శిష్య మాసీనం వైశంపాయన మన్తికే । స సదస్యైస్సహాసీన శ్శ్రావయామాస భారతమ్" 98 అను పూర్వోక్తశ్లోకములలో సత్రయాగములో జనమేజయునకు నీవు వినిపింపుమని శిష్యుడగు వైశంపాయనునకు ఆజ్ఞాపించిన వ్యాసమహర్షియే 'అబ్రవీ ద్భారతం లోకే మానుషేఽస్మిన్' ఈమనుష్యలోకములో చెప్పెనని యుండుటచే దానికిగూడ ప్రతివాదులవ్రాత విరుద్ధము. మరియు ఆవైశంపాయనుడు "శ్రావయామాస భారతమ్" భారతము వినిపించెను అని యుండుటచే దానికి విరుద్ధము.

మరియు 'షష్టిం శతసహస్రాణి చకారాన్యాం స సంహితామ్' అను 106వ శ్లోకమునుండి, వ్యాసవిరచితమై 60 లక్షలగ్రంథముకల భారతసంహితలో నేలోకమున నెంత కలదో ఎవ్వనిచే వినిపింపబడినదో చెప్పెడి సందర్భములో దేవలోకమందున్నది 30 లక్షలు వినిపించిన వాడు నారదు డనియు, పితృలోకమం దున్నది 15 లక్షలు వినిపించిన వాడు అసితదేవలు డనియు, గంధర్వలోకమం దున్నది 14 లక్షలు వినిపించినవాడు శుకయోగియనియు చెప్పి 'ఏకం శతసహస్రంతు మానుషేషు ప్రతిష్ఠితమ్' 'అస్మింస్తు మానుషే లోకే వైశంపాయన ఉక్తవాన్' అనుచు మనుష్యలోకమందున్నది 1 లక్ష. వినిపించినవాడు వైశంపాయనుడు అని చెప్పినపుడు, 30_15_14_1 కలిపినగాని ఆ 60 లక్షలు పూర్తిగా సిద్ధింపకున్నపుడు ఏసందర్భము గమనింపక "వైశంపాయన ఉక్తవాన్' అను వాక్యమును చూపి భారతకర్త వైశంపాయనుడనుచు వ్రాసిన ప్రతివాదులు మతిమంతులనిపించుకొనరు మఱియు "ఇదం శతసహస్రంహి శ్లోకానామ్ పుణ్యకర్మణామ్ । సత్యవత్యాత్మజేనేహ వ్యాఖ్యాత మమితౌజసా" (ఆది. 62 అ) అనుచు ఈలక్షగ్రంథము వ్యాసప్రోక్తమని జనమేజయునకు వైశంపాయనుడే చెప్పియుండెను ఇట్లు పరీక్షింపగా వైశంపాయనునకు భారతకర్తృత్వము తొలగిపోయినది. వ్యాసమహర్షికే కర్తృత్వము స్థిరపడినది.

(4) ఇక సౌతికి మహాభారతకర్తృత్వము సాధించుటకు ప్రతివాదులు చూపిన వాక్య మిది.

"ఏకం శతసహస్రంతు మయోక్తం వై నిబోధత"

టీ॥ మయా ఉచ్యమానం, వైశంపాయనే నోక్తం, నిబోధత అర్థతో బుధ్యధ్వమ్'

అనగా, పూర్వము వైశంపాయనునిచే చెప్పబడినట్టియు మీకో

రికపై నాచే చెప్పబడుచున్నట్టియు లక్షగ్రంథమును అర్థముతో డెలిసి కొనుడు. అని సౌతి శౌనకాదులకు చెప్పెనని ఆవాక్యమున కర్థము.

ఇట్లుండ ప్రతివాదులు 'నాచే చెప్పబడిన లక్షగ్రంథమునువినుడు' అని యర్థము చెప్పి లక్షగ్రంథమునకు సౌతి కర్తయని సాగించినారు.

పూర్వము నిరూపింపబడినట్లు వ్యాసమహర్షికి తప్ప మఱెవ్వరికిని. కర్తృత్వసంబంధము లేదు అదియటుండగా. ప్రతివాదులన్నట్లు సౌతి, శౌనకాదులకు చెప్పె ననవలెనో, లేక నీలకంఠీయుప్రకారము చెప్పె ననవలెనో పూర్వప్రసంగమును చూచిన తేలును.

నైమిశారణ్యమందు కులపతియగు శౌనకమహర్షియొక్క ద్వాదశవార్షికసత్రయాగమందు సత్కథాశ్రవణతత్పరులగు తపస్వుల సమావేశము కలిగియుండ నచ్చటికి వచ్చిన సౌతికి ఉచితాసన మిచ్చి నీరాక యెచ్చటనుండి? యింతవరకు కాలక్షేపము ఎచ్చట? అని ప్రశ్నించిన మహర్షులకు సౌతి యిట్లు చెప్పెను—

"జనమేజయస్య రాజర్షేః సర్పసత్రే మహాత్మనః ।
సమీపే పార్థివేన్ద్రస్య సమ్యక్పారిక్షితస్య చ ॥
కృష్ణద్వైపాయనప్రోక్తా స్సుపుణ్యా వివిధాః కథాః ।
కథితా శ్చాపి విధివ ద్యా వైశంపాయనేనవై ॥
శ్రుత్వాఽహం తా విచిత్రార్థా మహాభారతసంశ్రితాః ।
బహూని సంపరిక్రమ్య తీర్థా న్యాయతనానిచ ॥
సమంతపంచకం నామ పుణ్యం ద్విజనిషేవితమ్ ।
గతవా నస్మి తం దేశం యుద్ధం యత్రాఽభవ త్పురా ॥
కురూణాం పాండవానాంచ సర్వేషాంచ మహీక్షితామ్ ।
దిదృక్షు రాగత స్తస్మా త్సమీపం భవతా మిహ ॥" ఆది. 1. అ.

జనమేజయుని సర్పయాగమందు వ్యాసమహర్షిప్రోక్తములై,

వైశంపాయనునిచే వినిపింపబడిన వివిధములై విచిత్రార్థములై యున్న మహాభారతకథలను విని, బహుతీర్థములు సేవించి, కురుపాండవయుద్ధము జరిగిన సమంతపంచక మను పుణ్యస్థలము దర్శించి, యచ్చట నుండి మీదర్శనము చేయదలచి యిచ్చటికి వచ్చితిని.

ఇట్లు చెప్పగా ఋషు లాతనిని కోరిరి—

"ద్వైపాయనేన యత్ప్రోక్తం పురాణం పరమర్షిణా ।
సురై ర్బ్రహ్మర్షిభి శ్చైవ శ్రుత్వా యదభిపూజితమ్ ॥ 17.
తస్యాఖ్యానవరిష్ఠస్య విచిత్రపదపర్వణః ।
సూక్ష్మార్థన్యాయయుక్తస్య వేదార్థై ర్భూషితస్యచ ॥. 18.
భారత స్యేతిహాసస్య పుణ్యాం గ్రంథార్థసంయుతామ్ ।
సంస్కారోపగతాం బ్రాహ్మీం నానాశాస్త్రోపబృంహితామ్ ॥. 9.
"జనమేజయస్య యాం రాజ్ఞో వైశంపాయన ఉక్తవాన్ ।
యథా వత్స! ఋషి స్తుష్ట్యా సత్రే ద్వైపాయనాజ్ఞయా ॥ 20 ॥
వేదై శ్చతుర్భి స్సంయుక్తాం వ్యాస స్యాద్భుతకర్మణః ।
సంహితాం శ్రోతు మిచ్ఛామః పుణ్యాం పాపభయాపహామ్ ॥21॥

అనగా వ్యాసమహర్షి ప్రోక్తమైనట్టియు, దేవతలచేతను, బ్రహ్మర్షులచేతను విని పూజింపబడినట్టియు, అతర్క్యములగుటచే సూక్ష్మములగు ఆత్మతత్త్వాదిరూపము లైన అర్థములచేతను, తదుపయుక్తములగు యుక్తులచేతను, వేదతాత్పర్యవిషయభూతము లైన అర్థములచేతను, అలంకరింపబడినట్టియు, నానాశాస్త్రవిషయములచే నుద్దీపితమైనట్టియు, వ్యాసమహర్షి యాజ్ఞవలన జనమేజయునకు వైశంపాయనునిచే వినిపింపబడినట్టియు, వ్యాసమహర్షియొక్క సంహితను (మహాభారతమును) వినగోరుచున్నాము. అని అర్థము. ఇట్లు కోరియున్న ఋషులకు అట్లే చెప్పెదు నని సౌతి యుపక్రమించుటలో వెనుక జూపిన 'మాతు ర్నిమోగా ద్ధర్మాత్మా' (94) అను శ్లోకముతో నారంభించి

చెప్పుచు వచ్చి, 'ఏకం శతసహస్రం తు మయోక్తం వై నిబోధత' (109) అని చెప్పెను. ఈసందర్భమును పరిశీలింపగా వ్యాసప్రోక్తమహాభారతమును సర్పసత్రములో వైశంపాయనుడు జనమేజయునకు వినిపింపగా నేను విని క్రమముగా నిక్కడకు వచ్చితి నని సౌతి చెప్పిన మాటమీద ఋషులు- మీరు విని వచ్చిన ఆవ్యాసప్రోక్తమహాభారతమునే మాకు చెప్పు మని కోరినమీదట చెప్పుట కుపక్రమించిన ఆ సౌతి ఆవ్యాసప్రోక్తమహాభారతమునే ఋషిప్రశ్నానుగుణముగా శౌనకాదులకు చెప్పినట్లు స్పష్టమగుచుండ దీని నంతను కప్పిపుచ్చి 'ఏకం శతసహస్రం తు మయోక్తం వై నిబోధత' అను వాక్యమును మాత్రము చూపి దీనిని బట్టి సౌతి లక్షగ్రంథమగు మహాభారతమునకు కర్త యని వ్రాసిన ప్రతివాదు లెంతమోసము చేసిరో చూడుడు!

మఱియు సౌతియే ఋషిప్రశ్నానుసారము తాను చెప్పబూనిన మహాభారతేతిహాసమునకు కర్త వ్యాసమహర్షి యని చెప్పెను. చూడుడు!—

"ఇదం తు త్రిషు లోకేషు మహ జ్జ్ఞానం ప్రతిష్ఠితమ్ ।
తపసా బ్రహ్మచర్యేణ వ్యస్య వేదం సనాతనమ్ ॥
ఇతిహాస మిమం చక్రే పుణ్యం సత్యవతీసుతః ॥" (ఆది. అ. 1)

ఇట్లు పరీక్షింపగా మహాభారతములో వైశంపాయనునకు గాని, సౌతికి గాని కర్తృత్వసంబంధ మెంతమాత్రము లేదనియు, వేదవ్యాసమహర్షియే కర్త యనియు, ఆమహాభారతమునే జనమేజయునకు వినిపించినవాడు వైశంపాయనుడు, శౌనకాదులకు వినిపించినవాడు సౌతి యనియు ధ్రువ మైనది.

ఇక ప్రతివాదులు చూపిన మఱియొకప్రమాణము నందుకొందము—

(5) 'మన్వాది భారతం కేచి దాస్తీకాది తథాపరే ।
తథోపరిచరా ద్యన్యే విప్రా స్సమ్య గధీయతే ॥' (ఆది. 1 అ)

ఈశ్లోకమును మహాభారతమునకు మూఁగురు కర్తలనుటకు ప్రమాణముగా ప్రతివాదులు ప్రదర్శించిరి. దీనిని పరిశీలింతము.

ప్రతివాదులు-వ్యాసునిది జయమనియు, వైశంపాయనునిది భారతమనియు, సౌతిది మహాభారతమనియు, సౌతి మహాభారతములోనే ఆజయము, ఆభారతము, ఇమిడి యున్న వనియు, వ్రాసి యీ 'మన్వాది భారతమ్' అను శ్లోకమును చూపి యిందు భారతాదిని గూర్చిన మూఁడు వికల్పములే పైజూపిన గ్రంథములు మూఁడు కలవనియు, మూఁడుగ్రంథములకు మూఁడువిధములైన ఆరంభములు కలవనియు, తెలిసికొనుటకై యూత యగుచున్న వనియు వ్రాసిరి. వారి నొకింత యడుగవలసి యున్నది.

మీనిర్ణయప్రకారము వ్యాసునిజయములో వైశంపాయనుని భారతము కాని, సౌతి మహాభారతము కాని అంతర్భూతముగా లేదనియు, వైశంపాయనుని భారతములో వ్యాసుని జయ మంతర్భూతమైయున్నను, సౌతి మహాభారత మంతర్భూతము గాలేదనియు, సౌతి మహాభారతములో మాత్రమే భారతము, ఆజయము అంతర్భూతములై యున్న వనియుగదా తేలుచున్నది. ఈస్థితిలో 'మన్వాదిభారతం కేచిత్' అను శ్లోకము భారతశబ్దనిర్దేశముచే వైశంపాయనభారతము యొక్క ఆరంభప్రభేదములనే చెప్పుచుండ భారత మహాభారతములం భిన్నగ్రంథము లను మీసిద్ధాంతములో మహాభారతారంభప్రభేదము లను చెప్పుచుండె ననుటెట్లు?

మఱియు మహాభారతాంతర్గతమగు వైశంపాయనభారతము యొక్క ఆరంభమే మూఁడువిధములుగా నున్నట్లు ఈశ్లోకముచే గ్రం

హింపవలసియుండగా నాభారతమందు మీయూహాను బట్టి వ్యాసుని జయము మాత్రమే అంతర్భూతమై యుండగా జయమునకును భారతమునకును ఆరంభభేదములు రెండే చెప్పవలసియుండ మూడవభేదమును చెప్పుట కేమి యుపపత్తిని చెప్పగలరు? దాని నెచ్చట లగింపగలరు?

మఱియు ఈ 'మన్వాదిభారతమ్' అనుశ్లోకము "సౌతి రువాచ" అని యుపక్రమించి చెప్పబడిన గ్రంథములోని దగుటచే మీదృష్టిని బట్టి చూడగా నిది సౌతికృతమే యని చెప్పవలసియుండును. అప్పుడు సౌతి గురుశిష్యసంప్రదాయముచే తనకు సువ్యక్త మగు గ్రంథారంభమును గూర్చి చెప్పునపుడు మీయూహానుగుణముగా తన మహాభారతములో చేర్చుకొనిన వైశంపాయనభారతమునకు ఇది యాది యనియు, వ్యాసుని జయమునకు ఇది యాదియనియు, తన మహాభారతమునకు ఇది ఆది యనియు స్పష్టముగా చెప్పవలసి యుండ తనకుగూడ సందిగ్ధమే యన్నట్లు 'కేచిత్' ఇత్యాదిశబ్దములతో చెప్పుట యనుచితము కాదా? అన్యగ్రంథములమాట యటుండనిచ్చినను తన గ్రంథమునకు గూడ నారంభ మేదో తనకు తెలియనట్లు సూచించుట యుక్తమా?

ఇక నీతగవు వచ్చునని మ. భా. చ. కారు లన్నట్లు "ఇది వ్యాసాదిసంస్కృతకవిత్రయకృతములోనిదై యుండదు" (పు37) అనగా ప్రక్షిప్త మందురా? అట్టి ప్రక్షిప్తమును మీకల్పనకు ప్రమాణముగా మీ రెట్లు ప్రదర్శించిరి? మఱియు అది ప్రక్షిప్తమే యనుటకు మీ కాధార మేమి? మీబుద్ధికి లొంగలేదని ప్రక్షిప్త మందు రేని మీబుద్ధికి లొంగని మహాభారతగ్రంథమున కంతకును ఆగతియే పట్టును.

ఇక మహాభారత మేకకర్తృకమనువారికైనను ఈచిక్కుతప్పనందున ప్రక్షిప్త మనవలసినదే కనుక ఇది మాకు మాత్రమే తటస్థించిన

దోషము కాదందురా? అట్టులైన నీలకంఠీయమును చూడుడు—

'వర్ణానుపూర్వీభేదేఽపి ప్రతికల్పమర్థానాం సమాననామరూప కర్మత్వాత్ భారతారంభే మతభేద మాహ–మన్వాదీతి। మనుర్మన్త్రో నారాయణం నమస్కృత్యేతి। ఓం నమో భగవతే వాసుదేవాయేతి వా। తదాదీతి ప్రాఞ్చః దివః పుత్రో వైవస్వతసహ్యాసంజ్ఞో మనుః తదాదీతి తత్త్వమ్''

శ్రీదేవబోధకృతమహాభారత తాత్పర్యటీకా. జ్ఞానదీపికా—

"కి మాది భారత మిత్యాహ—మన్వాదీతి. మనుః=ఆదిరాజః; ఆస్తీకో=జరత్కారుసుతః; ఉపరిచరో=వసువిశేషః; తచ్చరితప్రస్తావ నాది భారత మితి మునీనాం మతభేదః ॥

ఈటీకాకారు లాశ్లోకమును ప్రక్షిప్త మనలేదు. ఆయారంభ వికల్పముల కౌచిత్యమునే వర్ణించిరి. అ దెట్లనగా—

సృష్టితో గూడిన కాలమునకు కల్ప మని పేరు. ఆసృష్టినశించిన కాలమునకు ప్రళయ మని పేరు. సృష్ట్యనంతరము ప్రలయము, ప్రలయా నంతరము సృష్టి కలుగుచుండును. ఆయాకల్పములలో సృష్టములగు పదార్థములు వెనుకటి కల్పములలోని పదార్థములతో సమాననామ రూపకర్మములు కలిగియే యుండును. ఈవిషయమై వ్యాసమహర్షితో బ్రహ్మ యేమి చెప్పెనో చూడుడు:—

పద్మపురాణము–భూమిఖండము–అ21

"హన్త తే కీర్తయిష్యామి సర్వసందేహనాశనమ్ ।
దేవస్య లీలాసృష్ట్యర్థం వర్తతే ద్విజసత్తమ ॥
యథా వారాశ్చ పక్షాశ్చ మాసాశ్చ ఋతవో యథా ।
సంవత్సరాశ్చ మనవో యథాఽఽయాన్తి యుగానిచ ॥

తథా కల్పా స్సమాయాన్తి వ్రజామ్యేవం జనార్దనమ్ ।
అహమేవ మహాప్రాజ్ఞ మయి యాన్తి చరాచరాః ॥
పున స్సృజతి యోగాత్మా పూర్వవ ద్విశ్వ మేవహి ।
పున శ్చాహం పున ర్వేదాః పున స్తే దేవతా ద్విజాః ॥
తథా భూపాశ్చ తే సర్వే ప్రజాశ్చైవ తథాఽఖిలాః ।
ప్రభవన్తి మహాభాగ విద్వాం స్తత్ర న ముహ్యతి ॥
రామాదయో మహాప్రాజ్ఞా యయాతినహుషాదయః ।
మన్వాదయో మహాత్మానః ప్రభవన్తి లయన్తిచ ॥
ఏవం దేవాశ్చ వేదాశ్చ పురాణస్మృతిపూర్వకాః ॥"

అనగా, వారములు, పక్షములు, మాసములు, ఋతువులు, సంవత్సరములు, యుగములు, మనువులు, తిరిగి యెట్లు వచ్చుచుండెనో, అట్లే కల్పములు వచ్చుచుండును. బ్రహ్మనైన నేను శ్రీహరిలో జేరి యుందును. చరాచరములు నాలో చేరి యుందును. ఆశ్రీహరి, మఱల సృష్టికాలము రాగా పూర్వమువలెనే, ప్రపంచమును సృజింపగా మఱల నేను, వేదములు, దేవతలు, ద్విజులు, భూపతులు, సకలప్రజలు, ప్రభవించుట జరుగును. మహనీయులైన రామాదులు, యయాతినహుషాదులు, మన్వాదులు, దేవతలు, వేదములు, పురాణములు, స్మృతులు, ఇత్యాదును ప్రభవించుచుండును. అని భావము.

దీనినిబట్టి ఆయాకల్పములలో వెనుకటి కల్పములలోవలెనే ఆయాపేర్లు కల వ్యక్తులు ఆచర్యలు ఆకథ వానినిచెప్పెడి పురాణేతిహాసగ్రంథములు యథాపూర్వముగా నుద్భవించుచుండుటవలన కల్ప భేదమును బట్టి భిన్నములగు భారతగ్రంథములయందలి ఆరంభమును గూర్చిన వికల్పములనే "మన్వాది భారతమ్' అనుశ్లోకము వెల్లడించుచున్నది. కనుక విద్వత్సిద్ధాంతములో విమర్శకుల కల్పనలో దటస్థించిన దోషము లేదు. కల్పభేదమున భిన్నములైన భారతగ్రంథములు పొడు

షేయము లగుటచే వర్ణానుపూర్వీభేదము కలిగియుండును. కనుక భిన్న కల్పములలోని ఆయాభారతారంభములు మన్వాదిగను, ఆస్తీకచరిత్రాదిగను, ఉపరిచరవసుచరిత్రాదిగను ఉన్నవనుట యుచితమే.

"భారతం పంచమో వేదః" 'సర్వశ్రుతిసమూహోఽయమ్' అని కీర్తింపబడిన భారతము వేదార్థవివరణరూపము. ఆవేదమందలి జ్ఞానకాండమునకు బ్రహ్మసూత్రములను రచించిన మహనీయుడు ఈ మహాభారతకర్తయే. ఆబ్రహ్మసూత్రములలో 'సమాననామరూపత్వాచ్చావృత్తావప్యవిరోధో దర్శనాత్స్మృతేశ్చ' (సూ. 1-3-30) అను నదియొకసూత్రము. ఈసూత్రము 'సూర్యాచంద్రమసౌ ధాతా యథాపూర్వ మకల్పయత్' దివంచ పృథివీం చాంతరిక్ష మథో స్వః' (ఋ.10. 190-3) ఇత్యాది శ్రుతిమూలకము. ఇట్టిస్థితిలో శ్రుతిమూలకమగు బ్రహ్మసూత్రమందలి సమాననామరూపత్వహేతువు నుల్లేఖించి భిన్న కల్పములలోని భిన్నభారతముల ప్రారంభభేదమును నీలకంఠాచార్యులు సమర్థించుట విద్వన్మనోజ్ఞమే.

బ్రహ్మసూత్రములయందేకాక యీమహాభారతమందే 'మన్వాదిభారతం కేచిత్' అనుశ్లోకమునకు వెనుక

"యథర్తావృతులింగాని నానారూపాణి పర్యయే ।
దృశ్యన్తే తాని తాన్యేవ తథా భావా యుగాదిషు ॥ 39.
ఏవ మేత దనాద్యన్తం భూతసంహారకారకమ్ ।
అనాదినిధనం లోకే చక్రం సంపరివర్తతే ॥" 40 ఆది. అ. 1)

గడచిన ఋతువుల కుండెడి చిహ్నములే మఱల వచ్చుచున్న ఋతువులలో గూడ గనబడుచున్నట్లు గడచిన యుగములలోని విషయములే మఱల నాయుగములు వచ్చునప్పుడు ప్రాప్తించుచుండును. లోకమం దీవిధముగానే ఆద్యంతములు లేక కాలచక్రము తిరుగు

చున్నది అని చెప్పుటలో సమాననామరూపత్వము ప్రతిపాదింపబడినది. కనుక నీలకంఠీయోక్తప్రకార మీశ్లోకము సందర్భశుద్ధికలదేకాని ప్రక్షిప్తము కాదు. ఇక వెనుక జూపబడిన 'జ్ఞానదీపికా' వ్యాఖ్యానమును బట్టి చూచినయెడల వర్తమానమహాభారతమందే మనువును గూర్చి యొకచోట, ఆ స్త్రీకచరితమొకచోట, ఉపరిచరవసుచరిత్ర మొకచోట వర్ణింపబడుటచేతను,అవి భారతోపాఖ్యానమునకుసంబధించినవే అగుట చేతను భారతోపాఖ్యానమున కాదిని నిర్ణయించుటలో మూడు విధములుగా మునిమతభేదము ప్రదర్శింపబడినట్లు సమన్వయ మైనందున నాశ్లోకము ప్రక్షిప్తము కాదు. ప్రక్షిప్తత్వకల్పన ప్రతివాదులకు మాత్రమే. ఇట్లు పరీక్షింపగా నీశ్లోకము సర్వవిధముల ప్రతివాదులకే ప్రతికూలము.

(6)ఇక మ॥ భా॥ చ॥ కారులు॥ 'వ్యాసుడు 3సంవత్సరములురచించిన గ్రంథము 8800శ్లోకములు మాత్రమే' (పు33) అనుచు చూపియున్న ప్రమాణమును పరిశీలింతము—

"గ్రంథగ్రంథిం తదా చక్రే ముని ర్గూఢం కుతూహలాత్ ।
యస్మిన్ ప్రతిజ్ఞయా ప్రాహ ముని ర్ద్వైపాయన స్త్విదమ్ ॥
అష్టౌ శ్లోకసహస్రాణి హ్యష్టౌ శ్లోకశతానిచ ।
అహం వేద్మి శుకో వేత్తి సంజయో వేత్తివా న వా ॥
తచ్ఛ్లోకకూట మద్యాపి గ్రథితం సుదృఢం మునే ।
భేత్తుం న శక్యతేఽర్థస్య గూఢత్వా త్ప్రశ్రితస్యచ ॥" అని.

ఇచ్చట ముందుగా పూర్వోత్తరగ్రంథసందర్భము నవలోకింతము—

వ్యాసమహర్షి భారతగ్రంథము బుద్ధిస్థముగా జేసికొని దీనిని శిష్యులకు అధ్యాపనముచేయుట యెట్లని యాలోచించుచుండ నది గ్రహించి బ్రహ్మ మహర్షికి ప్రత్యక్షమై పూజింపబడి సుఖాసీనుడై

యుండ వ్యాసమహర్షి తాను బుద్ధిస్థముగా జేసియున్న భారతమందు గల విషయములను సంగ్రహముగా చెప్పి—

"పరం న లేఖకః కశ్చి దేతస్య భువి విద్యతే ॥"

అని యీగ్రంథమునకు లేఖకుడు మాత్రము ఇక్కడ లేడని చెప్పగా బ్రహ్మ—ఆగ్రంథకర్తృత్వమును, మహర్షి యోగ్యతను పరిశంసించి—

"కావ్యస్య లేఖనార్థాయ గణేశ స్స్మర్యతాం మునే ॥"

గ్రంథమునకు లేఖకునిగా గణపతిని స్మరింపుమని బోధించి వెళ్లెను.

"తత స్సస్మార హేరంబం వ్యాస స్సత్యవతీసుతః ।
స్మృతమాత్రో గణేశానో భక్తచింతితపూరకః ॥ 75.
తత్రాజగామ విఘ్నేశో వేదవ్యాసో యతః స్థితః ।
పూజిత శ్చోపవిష్టశ్చ వ్యాసే నోక్త స్తదానఘ ॥
లేఖకో భారత స్యాస్య భవ త్వం గణనాయక ।
మయైవ ప్రోచ్యమానస్య మనసా కల్పితస్య చ ॥
శ్రుత్వైత త్ప్రాహ విఘ్నేశో యది మే లేఖినీ క్షణమ్ ।
లిఖితో నావతిష్ఠేత తదా స్యాం లేఖకో హ్యహమ్ ॥
వ్యాసోఽప్యువాచ తం దేవ మబుద్ధ్వా మాలిఖ క్వచిత్ ।
ఓ మి త్యుక్త్వా గణేశోఽపి బభూవ కిల లేఖకః ॥" 79.

తరువాత మహర్షి స్మరింపగా వెంటనే దర్శన మిచ్చిన గణపతిని వ్యాసమహర్షి పూజించి—'నాబుద్ధిస్థమై నాచే జెప్పబడు భారతమునకు నీవు లేఖకుడవు కావలె' నని ప్రార్థింపగా, గణపతి—'వ్రాయునపుడు నాకలము క్షణమైనను ఆగకుండెడి పద్ధతిని నీవు చెప్పగలవేని నేను వ్రాయుదు' ననగా, వ్యాసమహర్షి—'నీవర్థము చేసికొనుచు వ్రాసిన యెడల నట్లే చెప్పెద' నని ప్రతిజ్ఞచేయ, దాని కంగీకరించి గణపతి వ్రాసెను.

అనేక కర్తృత్వ నిరాకరణము.

ఇంతవరకు ప్రతివాదులు చూపిన 'గ్రంథగ్రంథిం తదా' అను శ్లోకములకు పూర్వగ్రంథము. తరువాత 80. 81. 82. శ్లోకములు ప్రతివాదు లుదాహరించినవే. ఆపైనున్న 83వశ్లోకమిది—

"సర్వజ్ఞోపి గణేశో యత్ క్షణ మాస్తే విచారయన్ ।
తావ చ్చకార వ్యాసోఽపి శ్లోకా నన్యాన్ బహూనపి ॥"

'గ్రంథగ్రంథిమ్' ఇత్యాది నాల్గుశ్లోకములకు తాత్పర్య మేమనగా—

> గణతి వ్రాయునపుడు మహర్షి కుతూహలముతో గూఢముగా గ్రంథగ్రంథిని చేసెను. ఆగ్రంథులవిషయమై చెప్పుచు 8800శ్లోకములు నాకు శుకునకు తప్ప అన్యులకు దురవగాహము లని ప్రతిజ్ఞచేసెను. ఆశ్లోకకూట మిప్పటికి అర్థము గూఢమగుట చేతను, గౌణ్యాదివృత్తిభేదమున శబ్దము గూఢమగుటచేతను అభేద్యమైయున్నది. సర్వజ్ఞుడగు గణపతికూడ నాశ్లోకములు వినినప్పుడు వ్రాయుట మాని యర్థగ్రహణమునకై క్షణకాలము ఆలోచించుచుండువాడు అంతలో వ్యాసమహర్షి యితరములైన బహుశ్లోకములను చెప్పుచుండువాడు. అని.

దీనినిబట్టి గణపతి వ్రాతలోని వేగమునరికట్టుటకై మహర్షి నడుమ గూఢశ్లోకములు చొప్పించె ననియు, నట్టిగూఢశ్లోకములే 8800లనియు, అవికాక గ్రంథ మెంతో కలదనియు స్పష్టముగా జెప్పబడియుండ, నావిషయము తెలియకుండుటకై 74 మొదలు 79వరకు గల పూర్వశ్లోకములను, కడపటి 83 వశ్లోకమును ప్రదర్శింపక ప్రతివాదులు మాయచేసినారు.

మఱియు 'గ్రంథగ్రంథిమ్' అనునపుడు శబ్దజ్ఞాన మున్నవానికి

తత్త్వరుపసమానమునుబట్టి గ్రంథికంటె వేలుగా గ్రంథ మున్నదని తెలియుచునే యున్నది. మరియు ప్రతివాదులలో నొకరగు మహాభారతమీమాంసాకారులు— 'మేక్డనాల్డు వెబరు మొదలైన పాశ్చాత్యవిద్వాంసులు ఆశ్లోకముల (జయమందలిశ్లోకముల) సంఖ్య 8800 అయియుండె నని చెప్పుచున్నారు కాని యీమతము మనకు గ్రహింపదగినది కాదు... మహాభారతమున 8800 సంఖ్యయొక్క యుచ్చారణము వ్యాసమహర్షియొక్క కూటశ్లోకముల నుద్దేశించి వచ్చినది' అనుచు నీ మ॥ భా॥ చ॥ కారుల వాదమును త్రోసివేసియే యున్నారు.

మఱియు ప్రతివాదులలోనే మరియొకరగు శ్రీకృష్ణచరిత్రకారులుకూడ ఏకాదశపరిచ్ఛేదమున నిట్లు వ్రాసియున్నారు.—

> "మహాభారతమును అనేకపర్యాయములు చదివియును... విచారణచేసియును గ్రంథవిషయమును ముందు వేరు వేరు అంతరములుగ విభజింపవచ్చునని యోజించితిమి. మొదటిది మూలకథ ... అందు పాండవుల జీవనవృత్తాంతమును, తత్సంబంధమగు కృష్ణకథయును తప్ప మరేమియును లేదు... ఇదియే చతుర్వింశ సహస్ర (24 వేల) శ్లోకాత్మకమైన భారతసంహితగా కనబడుచున్నది"

ఇట్లు వ్రాసిన వీరుకూడ 8800 శ్లోకములే మొదటిగ్రంథమను మ॥ భా॥ చ॥ కారులవాదమును త్రోసివేసియే యున్నారు ఇట్లు ప్రతివాదులలోగూడ కొందరిచే త్రోసివేయబడి ప్రకరణవిరుద్ధమైయున్న యీవాదము హేయమే. (ఇచ్చట 24 వేలగ్రంథమే మొదటిది. (వ్యాసునిది) అనువాదము వెనుక విమర్శింపబడి లక్షగ్రంథము మొదటిది. దాని సంగ్రహము 24 వేలు అని నిరూపింపబడిన దను సంగతిని మఱువకుడు)

— ♦ గణేశ లేఖకత్వసమర్థనము ♦ —

ఇట్లు మనము మ॥భా॥చ॥ కారుల వాదమును పరీక్షించుటలో మహాభారతమునకు లేఖకుడు గణపతి యని సిద్ధించినది ఇట్లుండ మ॥ భా॥చ॥ కారులే 13-1-40 ఆంధ్రపత్రికలో 'విఘ్నేశ్వరుడు లేఖకుడా?' అని యొక వ్యాసము ప్రకటించి అందు 'విఘ్నేశ్వరుడు లేఖకు డను గాథ ఇటీవల సంస్కృతభారతమున కూర్చబడెను' అని వ్రాసి కొన్ని కారణములు చూపినారు. వానిని పరిశీలింతము.

(1) "విఘ్నేశ్వరుడు భారతసంహితను వ్రాసినయంశము దాక్షిణాత్యభారతపుప్రాచీనప్రతులలో లేదనియు, ఔత్తరా హుల ప్రతులలోనే ఇటీవల చేర్చబడె ననియు మదాసుప్రెసి డెన్సీకాలేజీలోని సంస్కృతపండితులగు శ్రీ పి. పి శాస్త్రిగారు తాము పరిష్కరించిన వావిళ్ళవారి నాగరలిపిభారతపీఠికలో విమర్శించి వ్రాసియున్నారు" అనునది యొక కారణము.

మన మిప్పుడు ఆపీఠికలోనే పి. పి. శాస్త్రిగారి కొన్నిమా టలు చూతము—

"1834 సం॥ మొదలు 1906 సం॥ వరకు దేవనాగరలిపి ఆం ధ్రలిపి గ్రంథలిపులలో ఆరువిధములగు మహాభారతప్రతులు ముద్రింపబడినవి... ఆముద్రింపబడిన ప్రతు లారింటిలోను గణేశవృత్తాంత మున్నది. మేముగ్రహించిన దాక్షిణాత్యశాఖా వలంబిమాతృకలలో గణేశవృత్తాంతములేదు"
"అస్మాభిశ్చ పరీక్షితాసు వస్తుతో దాక్షిణాత్యాసు బహ్వీషు మాతృకాసు గణేశోపాఖ్యానం నదృశ్యతే! ఇతి గణేశవృత్తాన్తో పన్యాసాభావ ఏవ దాక్షిణాత్యాయా మహాభారతమాతృకా శాఖాయా శ్చిహ్నమితి వక్తుం ప్రభవామః"

ఈవాక్యములచే పూర్వము ముద్రితములైన ఆరుప్రతులలోను గణేశవృత్తాంత మున్నది. మేము గ్రహించిన ప్రతిలో నావృత్తాంతము లేదు. మేము పరీక్షించిన దాక్షిణాత్యబహుకోశములలో గణేశవృత్తాంతము లేనందున గణేశవృత్తాంతము లేకుండుటే దాక్షిణాత్యభారత కోశములకు చిహ్న మని చెప్పగలను. అని తెలుపబడినది

ఇక, పి. పి. శాస్త్రిగా రన్న ఆరుప్రతులలో నొకటగు కుంభకోణపుప్రతిలో ముద్రాపకు లేమని వ్రాసిరో చూడుడు.

"అనేకేషాం విదుషాం సాహాయ్యేన దాక్షిణాత్యబహుకో
శానుసారేణ సంశోధ్య ... ప్రకాశితమ్"

దీనినిబట్టి కుంభకోణపుప్రతి దాక్షిణాత్యబహుకోశముల నాధారముచేసికొనియే పరిష్కరింపబడినట్లును, ఆబహుకోశములయందు గణేశవృత్తాంత మున్నట్లును స్పష్టమగుచుండ, దాక్షిణాత్యకోశములలో గణేశవృత్తాంతము లేనేలేదను పి. పి శాస్త్రిగారి మాటను విశ్వసించు టెట్లు ?

మఱియు గణేశవృత్తాంతము లేకుండ పి. పి. శాస్త్రిగారిచే పరిష్కరింపబడిన గ్రంథములోని పాఠక్రమమునందు ఔచిత్యము కనబడదు. చూడుడు!—

"అనుక్రమణికాధ్యాయం వృత్తాన్తం సర్వపర్వణామ్ ।
తస్యాఖ్యానవరిష్ఠస్య కృత్వా ద్వైపాయనః ప్రభుః ॥
కథ మధ్యాపయామీహ శిష్యా నిత్యన్వచిన్తయత్ ।
తస్య చిన్తయమానస్య ఋషే ర్ద్వైపాయనస్యచ ॥
స్మృత్వాఽఽజగామ భగవాన్ బ్రహ్మ లోకగురు స్స్వయమ్ ।
ప్రియార్థం మహర్షేశ్చాపి లోకానాం హితకామ్యయా ॥

మహాభారతేతిహాసమునకు సర్వపర్వవృత్తాంతరూపమైన అనుక్రమణికాధ్యాయమును చేసి వ్యాసమహర్షి శిష్యుల కధ్యాపనముచేయుట ఎట్లని చింతించెను. అప్పుడు బ్రహ్మ-మహర్షికి ప్రీతినిమిత్తము, లోకులకు హితమునిమిత్తము దర్శనమిచ్చెను. అని యున్నది.

తరువాత మహర్షి బ్రహ్మను పూజించుట, భారతవృత్తాంతము చెప్పుట యున్నది. కాని యితరములైన ప్రతులలో నున్నట్లు—

'పరం న లేఖకః కశ్చి దేతస్య భువి విద్యతే'అని చెప్పినట్లులేదు. బ్రహ్మ-మహర్షిని, భారతమును శ్లాఘించి వెళ్ళిపోయె నని యున్నది. ఇతరములైన ప్రతులలో నున్నట్లు 'కావ్య లేఖనార్థాయ గణేశ స్స్మర్యతాం మునే' అని చెప్పి వెళ్ళినట్లులేదు. ఈపాఠక్రమములో తాను సిద్ధము చేసిన గ్రంథమును శిష్యులకు చెప్పుట కేమి లోప మున్న దని వ్యాసమహర్షి చింతించెనో తేలలేదు. ఆమహర్షి చింతించుచుండగా తెలిసి వచ్చిన బ్రహ్మ ఆచింత నేయుపాయమున దీర్చెనో తేలలేదు. ఆమహర్షి యెందులకో చింతించుచుండ నాచింత తీరకయే బ్రహ్మ దర్శనముచే మహర్షికి ప్రీతి,లోకులకు హితముఎట్లయ్యెనో తెలియలేదు.

గణేశవృత్తాంతఘటితపాఠమందు ఇట్టిలోపములు లేవు ఏమనగా శిష్యులకు చెప్పుట యెట్లని మహర్షికి కలిగిన చింత లేఖకుని గూర్చియే యని తేలినది. ఆచింతను గ్రహించియే దర్శన మిచ్చిన బ్రహ్మ గణపతిని ప్రార్థించి లేఖకునిగా జేసికొను మని యుపాయము చెప్పి ఆచింత దీర్చె నని తేలినది, అట్లు లేఖకునిమాట చెప్పుటను బట్టియే మహర్షికి ప్రీతియు, తన్మూలమున గ్రంథముఖ్యాత మగుటచే లోకులకు హితము కలిగె నని తెలిసినది.

కనుక పి. పి. శాస్త్రిగారి పరిష్కరణములో గ్రంథము లుప్తమైనట్లు స్పష్టముగా గనబడుచుండుటచే గూడ గణేశవృత్తాంతము ప్రక్షిప్తము కాదు.

ఒకవేళ పి.పి. శాస్త్రిగారి పాఠమే ప్రమాణ మని మ॥ భా॥ చ॥ కారు లందు రేని "వ్యాసుని గ్రంథము 8800 మాత్రమే" అను తమ వాదమునకు ప్రమాణముగా నీయబడిన "గ్రన్థగ్రంథిమ్" 'అష్టౌ శ్లోక సహస్రాణి' అను శ్లోకములు గణేశవృత్తాంతఘటకములును పి. పి. శాస్త్రిగారి పాఠములో లేనివియు గనుక తమవాదమునకు ఆఘాతమే. ఆవాదము నిలవబెట్టుకొనుటకు గణేశవృత్తాంతము నంగీకరింతురా? అప్పుడు పి. పి. శాస్త్రిగారి పరిష్కరణమునుబట్టి గణేశవృత్తాంతము ప్రక్షిప్త మను తమవాదమునకు ఆఘాతము. ఇది ప్రతివాదులకు 'ఉభయత స్పాశా రజ్జుః' అన్నట్లు లైనది.

ఇట్లు 'విఘ్నేశ్వరుడు లేఖకుడా' అను వ్యాసములోని యొక కారణము విగళిత మైనది. మఱియొక కారణము పరిశీలింపవలసియున్నది.

(2) "లిపిశాస్త్రజ్ఞులు ప్రాచీనయుగములలో భరతఖండమున లిపి లేదనియు, అప్పటిపూర్వులు గురువుచెప్పగా శిష్యులు విని వల్లించుకొనువారె యనియు, అందువలననే భారతీయుల ప్రాచీనగ్రంథము లగు వేదములకు శ్రుతులు అను పేరు కల్గెననియు చెప్పుచున్నారు. ఇందుకై ఆంధ్రవిజ్ఞానసర్వస్వములోని 'అక్షర' వ్యాసము చదువదగినది. ఇందువలన విఘ్నేశ్వరుడు భారతసంహితను వ్రాసె ననుట పొసగదని చెప్పవలసియున్నది'

ఈప్రతివాదులకు ప్రాచీనయుగములలో లిపి యున్నదో లేదో చూపుదము—

రామాయణము. సుందరకాండము. స॥ 36.

"వానరో౾హం మహాభాగే! దూతో రామస్య ధీమతః ।
రామనామాంకితం చేదం పశ్య దే వ్యంగులీయకమ్ ॥"

మహాభారతము. ద్రోణపర్వ. అ 99.

"రథమార్గప్రమాణం తు కౌంతేయో నిశితై శ్శరైః ।
చకార తత్ర పంథానం యయౌ యేన జనార్దనః ॥"
తేతు నామాంకితాః పీతాః జ్వాలజ్వలనసన్నిభాః ।
స్నాయునద్ధా స్సుపర్వాణః పృథవో దీర్ఘగామినః ॥"

స్కాందము, ధర్మారణ్యఖండము, అ॥ 34.

"శాసనం తత్ర రామస్య రాఘవస్య చ నామతః ।
తామ్రపత్రం తత్ర లిఖితం ధర్మశాస్త్రతః॥"

పద్మపురాణము. రామాశ్వమేధము అ. 10.

'బబన్ధ భాస్వరం పత్రం తప్తహాటకనిర్మితమ్ ।
తత్రాలిఖ ద్దాశరథేః ప్రతాపబల మూర్జితమ్ ॥'

ఇత్యాది వచనము లెన్నియో లిపి అనాదిగా నున్న దని యుద్ఘోషించుచున్నవి.

ఇక ప్రతివాదులు చూడవలసిన దన్న ఆంధ్రవిజ్ఞానసర్వస్వము లోని అక్షరవ్యాసము ఇదిగో చూడుడు—

"...ఇట్లు తేలిన సారాంశ మేమనగా ఋగ్వేదకాలమునుండియు...హిందువులు లిపి నెరుంగుదురు" ఇంతపురాతనకాలము క్రిందట పూర్ణమైన అక్షరాత్మకలిపి నెరిగిన జాతి మరియొకటి లేదు. ఇట్లు వైదికకాలమునుండియు లిపి వాడుకయం దున్న యెడల వేదమును జనులు ముఖతః 'నేర్చుకొను నభ్యాసమును' దానికి శ్రుతి యని పేరును ఏలవచ్చెను ?...అని ప్రతిపక్షులు ప్రశ్న లడుగవచ్చును...శ్రుతిశబ్దమునకు విన్నదియని యర్థము

చేయునెడల 'పరమేశ్వరునివలన ఋషులు విన్నది' యని యేల అర్థము చేయగూడదు? ఋషులు కేవలము మంత్రద్రష్టలు కాని మంత్రకర్తలు కారనికదా మనవారి అభిప్రాయము... పుస్తకమును జూచి వేదము నేర్చుకొనుట మంచిది కాదన్న యూహ ఈదేశమందు పుట్టెనేకాని అక్షరలోపమువల్ల కాదు''

పాఠకులారా! మ. భా. చ కారులు ఎంత మోసము చేసినారో చూడుడు! వారు పూర్వము లిపియే లేదను టొకటి, దానికి బలముగా 'అక్షరవ్యాసము చదువు' మను టొకటి. మన మావ్యాసము చూచు నప్పటికి లిపి అనాదిసిద్ధమని నిరూపింపబడియున్నది. దీనిని బట్టి యీ మ. భా. చ. కారులు అపార్థములు చెప్పుటకు, అసత్యము లాడుటకు జంకులేనివారని తెలిసినది. ఇట్లు వీరిరెండవ కారణము కూడ విగళితమైనది.

(3) ఇక 'నన్నయభట్టారకుని పాఠములో నీగాథ లేకుండుటచే గణేశవృత్తాంతము ప్రక్షిప్తము' అనునది యొకటి.

ఈవిషయమై మహాభారతములో వారు వ్రాసిన దేవారికి సమాధానము.

"అనుక్రమణికాధ్యాయములో మూలభారతమున పాండవులను గుంతి వనమునుండి తీసికొని వచ్చినపుడు పౌరులలో గొందరనుమానించిరి ... ఆభాగమును తెలిగింపలేదు. లాక్షాగృహదహనానంతరము పాండవులు భీతులై పలాయితులైరని సంస్కృత భారతమున నుండగా దాని నాంధ్రీకరణమున సూచింపనేలేదు'' (పు) 69.

అని మ. భా. చ. కారులే నన్నయ విడిచివేసిన భాగములు ఉన్నవని నిర్ణయించియున్నపుడు గణేశవృత్తాంతముకూడ నట్లే విడువ

బడినదని సమాధానము మనము చెప్పుట సులభమే. ఇట్లు వారు చెప్పిన కారణము లన్నియు విగళితము లైనవి. విఘ్నేశ్వరుడు లేఖకుడే యని స్థిరపడినది. ఆగాధ ఇటీవల కల్పింపబడినది కాదు. అనుటకు మరియొక నిదర్శన మున్నది.

అతిప్రాచీను డైన రాజశేఖరకవి 'బాలభారతము' అను తన గ్రంథమున భారతసంహితకు గణపతి లేఖకు డని వ్యాసవాల్మీకిసంవాదములో వ్యాసునిచే జెప్పబడినట్లు వ్రాసెను. చూడుడు!—

వాల్మీకిః:—

వత్స! కృష్ణద్వైపాయన! కస్య పునః కవే ర్వాచః భారతస్య షోడశీ మపి కలాం కలయన్తి। యతః—'ధర్మే చార్థే చ కామే చ మోక్షే చ భరతర్షభ!, య దిహాస్తి త దన్యత్ర య న్నేహాస్తి న త త్క్వచిత్'...కిన్తు పృత మస్మాభి ర్యదు తాతివిరసే కావ్యకష్టేఽభినివిష్టోసి! వ్యాసః— ఇద ముపాధ్యాయపాదేభ్యో విజ్ఞాప్యతే॥ 'వినాయకో య శ్శివయో రపత్య మర్థం పుమా నర్ధ మిభశ్చ దేవః। స వర్తతే భారతసంహితాయాం వృత స్తపోభి ర్మమ లేఖకోత్ర' తేన చ ఛలయతు మహా ముపక్రాన్తః, యదుత బాఢ మహం తే లిపికారః కిం పున ర్యేన రంహసా లిఖేయం తేన యది న సందృభసే త త్తే విఘ్న స్స్యాత్। తతో మయాపి ప్రతిచ్ఛలితః ఓమిత్యస్తు। కిం పున ర్భవతా భావయతా లిఖితవ్య మితి। అతః కావ్యకష్టేఽభినివిష్టోస్మి।

ఇట్లు వ్యాసమహర్షి కఠినశైలిలో శ్లోకములు చెప్పుటకు హేతువు గణపతి యర్థము చేసుకొనునపుడు వ్రాతలోని వేగము తగ్గించుటకే యని చెప్పెను.

ఈవిధముగా మహాభారతమందున్న గణేశవృత్తాంతమునే భంగ్యంతరమున తన గ్రంథమందు ప్రతిపాదించిన యీ రాజశేఖర కవి కాలము ఆబాలభారతోపోద్ఘాతములో నిట్లు చెప్పబడెను.

"అథచ 881 మితే శకే 959 మితే వా ఖిస్తాబ్దే జైనసోమదేవేన యశస్తిలకచంపూః ప్రణీతా। తత్ర తృతీయాశ్వాసే మాఘాదికవినామసు రాజశేఖరస్యాపి నామ వర్తతే। తస్మాత్తత్కాలా త్ప్రాచీనో రాజశేఖరః।"

అనగా క్రీ. శ. 959 సంవత్సరములో జైనసోమదేవునిచే రచింపబడిన 'యశస్తిలకచంపులో' మాఘాదికవుల నామములలో రాజశేఖర కవి నామము కూడ తృతీయాశ్వాసములో పేర్కొనబడుటచే అంతకు వెనుకకాలము రాజశేఖరకవిది. అని తాత్పర్యము. ఈనిర్ణయమునుబట్టి ఇప్పటికి వేయిసంవత్సరములకు పూర్వుడు రాజశేఖరకవి. ఆతడు కూడ గణేశవృత్తాంతమును చెప్పినాడు. కనుక విఘ్నేశ్వరుడు లేఖకుడే.

ఇట్లు అనేకకర్తృత్వనిరాకరణప్రస్తావములో ప్రసక్తానుప్రసక్తముగ ప్రాప్తించిన గణేశలేఖకత్వవిషయము నందలి ఆక్షేపములు పరిహరింపబడినవి ఇక ప్రకృతము నందుకొందము—

(7) మహాభారతమీమాంసాకారులు మఱియొకపద్ధతిని కర్తృభేదము నిరూపించిరి—"ముందు వ్యాసమహర్షి 100 పర్వములను రచించెను. పిమ్మట సూతపుత్రుడు రోమహర్షణి నైమిశారణ్యమందు 18 పర్వములను మాత్రము పఠించెను—

"ఏత త్పర్వశతం పూర్ణం వ్యాసే నోక్తం మహాత్మనా।
యథావ త్సూతపుత్రేణ లోమహర్షణినా తతః॥
ఉక్తాని నైమిశారణ్యే పర్వా ణ్యష్టాదశైవ తు।" ఆది. అ౨.)

దీనివలన 18 పర్వముల విభాగమును సౌతియే చేసె నని నిర్వివాదముగా సిద్ధించుచున్నది"

వీరి వెనుకటి వ్రాత యిట్లున్నది—

"సౌతి తన గ్రంథమునకు 18 పర్వముల నేర్పరచెను. ఈపర్వవిభాగము క్రొత్తదియును, నతడే కావించినదియు నైయున్నది. వైశంపాయనుడు భారతమం దేపర్వములనేర్పఱిచెనో అవి మఱియొకవిధముగానున్నవి. చిన్నవి. మఱియును వాని సంఖ్య 100 అయియున్నది... ఇందువల్ల నుక్తమైన రెండు ప్రకారముల విభాగములు భిన్నభిన్నగ్రంథకారులు చేసినవే యని స్పష్టముగా తెలియుచున్నది. అనగా వైశంపాయనుని భారతగ్రంథమందు పర్వములని పేర్లు కల విభాగము లుండెను. అవిమిక్కిలి చిన్నచిన్నవిగా నుండెను. సౌతి యీచిన్నపర్వములను ఒక్కచో జేర్చి తన బృహద్గ్రంథములోని 18 భాగములను చేసెను"

ఈవ్రాతలలో నొకచోట 'మొుదు వ్యాసమహర్షి 100 పర్వములను రచించెను' అని చెప్పి, మఱియొకచోట 'వైశంపాయనుని భారతగ్రంథమందు ఆతడు చిన్నచిన్న 100 పర్వముల నేర్పఱిచెను' అని చెప్పుట పరస్పరవిరుద్ధము.

'ఏత త్పర్వశతం పూర్ణం వ్యాసే నోక్తం మహార్షిణా' అని వారు చూపిన ప్రమాణము పర్వశతము వ్యాసరచితమని చెప్పుచుండగా వైశంపాయనునకు ఆపర్వశతసంబంధము కల్పించుట విరుద్ధము.

ఇక, వ్యాసప్రోక్తగ్రంథమునే, పర్వశతముగా విభాగము చేసినవాడు వైశంపాయనుడని యొకవేళ అందురేమో. ఆమాట'నాటకము వ్రాసిన వా డొకడు, అందు అంకములను విభజించినవాడు మఱియొ

డు. కావ్యము వ్రాసిన వాడొకడు అందు సర్గములు విభజించిన
ాడు మఱియొకడు' అన్నట్లు హాస్యాస్పదము

ఇక ఆ 100పర్వములను 18పర్వములుగా సౌతి చేసెనను వారి
ాదమునకు వారు చూపిన ప్రమాణము బలకర మగునేమో
రాతము—

శౌనకాదులకు సౌతి చెప్పుచున్న సందర్భములో నిట్లున్నది—

'భారత స్యేతిహాసస్య శ్రూయతాం పర్వసంగ్రహః' అ॥2. శ్లో॥41.
ని ప్రారంభించి... "భవిష్యపర్వచా ప్యుక్తం ఖిలే ష్వేవాద్భుతం
హత్" 81. అనువరకు 100 పర్వములు చెప్పి, తరువాత—

"ఏత త్పర్వశతం పూర్ణం వ్యాసే నోక్తం మహాత్మనా।
యథావ త్సూతపుత్రేణ లౌమహర్షణినా తతః ॥
ఉక్తాని నైమిశారణ్యే పర్వా ణ్యష్టాదశైవ తు ॥')

అని చెప్పబడినది ఇచ్చట 'ఏత త్పర్వశతం వ్యాసే నోక్తమ్'
నునపుడు రచింపబడిన దని యర్థము. 'సూతపుత్రేణ అష్టాదశప
ర్వాణి నైమిశారణ్యే ఉక్తా న్యేవ' అనునపుడు ఋషిప్రశ్నానుగుణము
ా వ్యాసప్రోక్తమునే వినిపింప నారంభించిన సౌతిచే వినిపింపబడి
వనియే యర్థము ఇచ్చట 'గ్రంథ మంతయు వ్యాసకర్తృకమే యైన
యెడల వ్యాసుడే 'వ్యాసే నోక్తమ్' అని అన్యులు చెప్పినట్లు చెప్పుట
సంగత' మని ప్రతివాదులు ఆక్షేపింతురేమో—

"అనుక్రమణికాపర్వము, పర్వసంగ్రహపర్వము, పౌలోమపర్వము, పౌష్యపర్వము సౌతి కావించిన వనుటకు సంశయము లేదు"

అని వ్రాసిన మ. భా. మీ. కారులు సౌతియే తనగ్రంథ మందు 'సూతపుత్రే ణోక్తాని' అని అన్యులు చెప్పినట్లు చెప్పుట అసం గతము అను ఆక్షేపమునకు ఏమిసమాధాన మిచ్చెదరో? కనుక ఆర్ష శైలి యట్లుండు నని గ్రహింపవలెను.

పర్వశతమునకు కర్తయైన వ్యాసమహర్షియే అయష్టాదశపర్వ విభాగమునకు కర్తకాని, వినిపించెడిసౌతి కర్తకాడు. ఆసంగతి గ్రంథమే చెప్పుచున్నది. నూరు అవాంతరపర్వములలో ఏయేపర్వములు ఏమహా పర్వములో నంతర్భూతములో ఆమహాపర్వములోని శ్లోకసంఖ్య యెం తో అధ్యాయము లెన్నియో చెప్పిన సందర్భములో వ్యాసమహర్షియే కీర్తింపబడియుండెను. చూడుడు—

"ఇత్యే తదాదిపర్వోక్తం ప్రథమం బహువిస్తరమ్ ।
అధ్యాయానాం శతే ద్వేతు సంఖ్యాతే పరమర్షిణా ॥
సప్తవింశతి రధ్యాయా వ్యాసే నోత్తమతేజసా ।
ఉద్యోగపర్వనిర్దిష్టం సంధివిగ్రహమిశ్రితమ్ ॥
వ్యాసే నోదారమతినా పర్వ ణ్యస్మిం స్తపోధనాః ।
సప్తమం భారతే పర్వ మహ దేత దుదాహృతమ్ ॥
పారాశర్యేణ మునినా సంచిత్య ద్రోణపర్వణి ।
స్వర్గపర్వ తతో జ్ఞేయం దివ్యం య త్త దమానుషమ్ ॥
ఏత దష్టాదశం పర్వ ప్రోక్తం వ్యాసేన ధీమతా ।
అష్టాదశైవ మేతాని పర్వా ణ్యేతా న్యశేషతః ॥
ఖిలేషు హరివంశశ్చ భవిష్యం చ ప్రకీర్తితమ్ ।
దశశ్లోకసహస్రాణి వింశచ్ఛ్లోకశతాని చ ॥
ఖిలేషు హరివంశేచ సంఖ్యాతాని మహర్షిణా ।
ఏత త్సర్వం సమాఖ్యాతం భారతే పర్వసంగ్రహః ॥"

ఈవిధముగా అష్టాదశపర్వవిభాగము, హరివంశము, ఆయాపర్వములయందును హరివంశమందును శ్లోకపరిగణనము వ్యాసమహర్షియే చేసినట్లు కంఠోక్తిగా చెప్పబడియుండ ప్రతివాదులు దానిని తిరస్కరించి తమకు దోచినట్లు వ్రాయుట అన్యాయము.

హరివంశాంతము వ్యాసకర్తృకమైన భారతమే అని చెప్పు పై శ్లోకములను బట్టి మ॥భా॥చ॥ కారులు 'వ్యాసుని భారతము సౌప్తిక పర్వాంతము వఱకే యని వ్రాయబోవుచున్నాను' (పు. 32) అని వ్రాసినది పరాస్తమైనది. మ॥భా॥మీ॥ కారులు హరివంశమును గూర్చి యిట్లు వ్రాసిరి—

"హరివంశము ఖిలపర్వమని చెప్పబడుచున్నది. ఖిలశబ్దమునకు తరువాత గలుపబడిన దనియర్థము. దీనియొక్క పర్వసంఖ్య 18 కంటెను 100 కంటెను వేరై యున్నది. దీనిని సౌతి గ్రంథవిషయముయొక్క పూర్తికై కలిపియున్నాడు. కనుకనే దానికి ఖిలపర్వ మని పేరు పెట్టి 19వ పర్వమును చేసెను. అందు చిన్నచిన్నవి 3 పర్వము లున్నవి. ఈపర్వములకు కర్త సౌతి కాడని తెలియుచున్నది"

ఈవ్రాతలోని తప్పులు తెలిసికొందము—

నీలకంఠీయములో 'యచ్ఛ శాఖాన్తరస్థం శాఖాన్తరే ప్రయోజనవశా త్పఠ్యతే తత్ ఖిల మితి వైదికీ ప్రసిద్ధిః' అను నిర్వచనమును బట్టి విష్ణుపురాణాదిగతమై భారతేతిహాసమందు ఆకాంక్షావశమున పఠింపబడిన హరివంశమునకు ఖిల మను పేరు పెట్టబడియుండ 'తరువాత గలుపబడినది ఖిలము' అనివ్రాయుట తప్పు.

అనుక్రమణికాధ్యాయమందు 100 పర్వములను చెప్పుచు—

"హరివంశ స్తతః పర్వ పురాణం ఖిల సంజ్ఞితమ్ ।

విష్ణుపర్వ శిశో శ్చర్యా విష్ణోః కంసవధ స్తథా ॥
భవిష్యం పర్వచా ప్యుక్తం ఖిలే ష్వేవాద్భుతం మహత్ ।
ఏత త్పర్వశతం పూర్ణం వ్యాసే నోక్తం మహాత్మనా॥''

అనుచు హరివంశపర్వ విష్ణుపర్వ భవిష్యపర్వములతో నూరు పర్వములుపూర్ణముగా వ్యాసప్రోక్తము లని చెప్పబడి యుండగా 'దీని యొక్క పర్వసంఖ్య 100 కంటెను వేరైయున్నది'' అనుటతప్పు. 'దీనిని సౌతి గ్రంథవిషయముయొక్క పూర్తికై కలిపియున్నాడు' అనుటతప్పు.

భారతేతిహాసమందు సూచింపబడిన కృష్ణమహాత్మ్యము యొక్కయు, మోక్షధర్మోపయుక్తమగు వైరాగ్యము యొక్కయు, నుపబృంహణార్థమై శౌనకాదుల జిజ్ఞాసావశమున నుపదేశింపబడినహరి వంశాదిపర్వములు భారతఘటకములే. సారాంశమే యనగా—

వ్యాసకర్తృకమైన భారతము అవాంతరపర్వశతాత్మకమగుట చేతను, హరివంశమును విడిచినపర్వశతపూర్తి కాకుండుటచేతను 'ఏకం శతసహస్రంతు మానుషేషు ప్రతిష్ఠితమ్'' అని చెప్పబడిన లక్షగ్రంథ సంఖ్య కూడ హరివంశము కలిపినగాని సిద్ధింపకుండుటచేతను, హరివం శాంతమందు "భవిష్యోత్తర మేత త్తే కథితం భారతం మయా'' అని భారతశబ్దముచేతనే ఉపసంహరింపబడుటచేతను, హరివంశము భార తాంతర్గత మనక తప్పదు. ఇట్లు నీలకంఠీయములోనిరూపించి సిద్ధాంతీ కరింపబడియున్నది.

ఇక, హరివంశము చేర్చిన లక్షగ్రంథసంఖ్య యెట్లు సిద్ధించు నందురా? చూడుడు—

నీలకంఠీయమ్—దశశ్లోకసహస్రాణీతి. హరివంశే భవిష్యాన్త గ్రన్థస్య ద్వాదశసహస్రాన్మితత్వమ్. నతు కృత్స్నహరివంశస్య అధి

కస్య గ్రన్థస్య దర్శనాత్. తావన్మాత్రప్రవిష్టాయాంచ లక్షపూర్తే రయోగాత్. తథాహి—అత్రకంఠోక్తాయా స్సంఖ్యాయా స్సంకలనే షణ్ణవతిస్సహస్రాణి ద్వే శతే షోడశచ శ్లోకాః (96216) పరిశేషా త్పుష్కరప్రాదుర్భావాద్యుపరితనగ్రంథే కైలాసయాత్రాసహితే కించి దూనం సహస్రచతుష్టయం జ్ఞేయం। తేన "తతోఽధ్యర్థశతం భూయ స్సంక్షేపం కృతవా నృషిః। అనుక్రమణికాధ్యాయమ్" ఇత్యాదా భూయశ్శబ్దా దధ్యర్థశతాధికం లక్షం పరిపూర్ణం జ్ఞేయమ్॥

అనుక్రమణికాధ్యాయమునందు కంఠోక్తిగా జెప్పబడిన సంఖ్యను సంకలముచేయగా 96216 శ్లోకములు, అందు హరివంశ సంఖ్యగా జెప్పబడిన 12 వేలు భవిష్యపర్వపర్యంతగ్రంథసంఖ్యయే. యావద్గ్రంథసంఖ్యకాదు అధికగ్రంథము కనబడుచున్నది. అందుచే పైనున్న పుష్కరప్రాదుర్భావాదికైలాసయాత్రాంతగ్రంథసంఖ్య కించి న్న్యూనముగా 4 వేలు. ఇట్లు లక్షసంఖ్యాపూర్తియైనది ఆపై 'అధ్యర్థ శతం భూయ స్సంక్షేపం కృతవా నృషిః' అనుటచే లక్షమీద అధ్యర్థ శతము (150) ఇట్లు మనుష్యలోకప్రతిష్ఠితమైన భారతముయొక్క సంఖ్య సిద్ధించినది అని తాత్పర్యము.

ఇట్లు లక్షకు పైగా నున్నందున 'భారతము సపాదలక్షగ్రంథము' అనువ్యవహారముకూడ సశేషముగా లక్షగ్రంథ మను తాత్పర్యముతో నుపపన్నమే. ఇంత గ్రంథమునకు వ్యాసమహర్షియొకడె కర్త యనుట ప్రతివాదులకు కిట్టదు. మహాభారతమీమాంసాకారు లేమనిరో చూడుడు—

"వస్తుస్థితిని బట్టి మహాభారతగ్రంథమందు దగ్గర దగ్గరగా నొక లక్ష శ్లోకము లున్నవని తేలుచున్నది. ఇంతటి పెద్ద గ్రంథముయొక్క రచన నొక మనుష్యుడే గావించి యుంటుట

అసంభవముగా నగపడుచున్నది. దీనిబట్టి మహాభారతకర్తలు ఒకనికంటె నెక్కువమైయుందురని అనుమానింపవలసివచ్చుచున్నది.'' (ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక- సంపు 15)

ఇట్టి యూహ పుట్టుటచేతనే అనేకకర్తృత్వమును కల్పించుటకు అసంబద్ధముగా వ్రాసి, అపార్థములు చెప్పి పడరానిపాట్లు పడినారు. ఆ మహర్షియొక్క అసాధారణశక్తిని గ్రహింపగలిగినచో వీరి కీకుసృష్టు లుండకపోవును గురుకులవాసముతో నార్షవిద్యాభ్యాసము చేసియున్న యెడల వీరికి ఆమహర్షి యసాధారణశక్తి కొంచము గోచరించి యుండును

"అభక్తానా మనర్థానాం సచ్ఛాస్త్రం శ్రూయతేఽపివా ।
అన్యథా ప్రతిభాత్యేవ విషాక్తానాం యథా పయః॥"

అన్నట్లు విషసర్పము గ్రహించినక్షీరము విషముగు విధమున అర్హతనుసంపాదించుకొనక, భక్తివిశ్వాసములు లేక వర్తించువారికి సచ్ఛాస్త్రము విరుద్ధముగానే గోచరించును. అది గ్రాహకదోషముకాని శాస్త్రదోషము కాదు. ఇన్నిపాట్లు పడి ముగ్గురు కర్తలని చెప్పి అంతటితో జాలక యితరులుకూడ మరికొన్నిభాగములు చేసి భారతములో కలిపివేసినారని చెప్పి, ఆయాగ్రంథభాగములు విడదీయుటకు వీలుకానట్లు చేసినారని చెప్పి యేమేమో అల్లికల్లి అప్రమాణముగా వ్రాత సాగించిన ప్రతివాదులు గ్రంథమందు చెప్పబడినట్లు యథార్థముగా గ్రహించి ఆమహర్షిశక్తిని విశ్వసించిన కృతార్థులై యుందురుకదా!

ఇక ప్రకృతమునకు వత్తము. మ॥భా॥చ॥కారులు 'తతోఽధ్యర్థ శతం భూయ స్సంక్షేపం కృతవా నృషిః । అనుక్రమణికాధ్యాయం వృత్తాంతం సర్వపర్వణామ్' అను శ్లోకము నందుకొని యిట్లు వ్రాసిరి-

"అధ్యర్థశతమ్'' అను పదమునకు నూటయేబదిశ్లోకము లని

పెక్కం డర్థముచేయుచున్నారు. కాని అనుక్రమణికాధ్యాయము 280 శ్లోకములు కలిగి యున్నది. వివిధశ్లోకనిబద్ధమై యున్నది. అనుక్రమణిక లటుల నుండవు. అనుక్రమణికాధ్యాయమందు శౌనకాదులకు, సౌతికి జరిగిన యుత్తరప్రత్యుత్తరములతో 94 శ్లోకములును, శేషించిన 133 శ్లోకములలోను 108 శ్లోకములు ధృతరాష్ట్రపరివేదనము, సంజయు నోదార్పు నను గాథగా పోగా 78 శ్లోకములే మిగిలి యున్నవి'' (39 పు.)

ఆయనుక్రమణికాధ్యాయము నీలకంఠీయటీకతో నున్న గ్రంథమందు 275 శ్లోకములు కలిగియున్నది. అందు సౌతి శౌనకాదుల ప్రశ్నప్రతివచనాదులతో 'ఏకం శతసహస్రం తు మయోక్తం వై నిబోధత' అనువఱకు 109 శ్లోకము లైనవి ఆపై 'దుర్యోధనో మన్యుమయో మహాద్రుమః' అని యారంభించి చెప్పబడిన సర్వపర్వవృత్తాంతరూప మగు భారతకథాసంగ్రహము.- 'అధ్యాత్మం శ్రూయతే యచ్చ పంచభూతగుణాత్మకమ్ । అవ్యక్తాదిపరం యచ్చ స ఏవ పరిగీయతే ॥ యత్త ద్యతివరా ముక్తా ధ్యానయోగబలాన్వితాః । ప్రతిబింబ మివాదర్శే పశ్యం త్యాత్మ న్యవస్థితమ్॥' అనువఱకు చెప్పబడి, ఆపై 'శ్రద్దధాన స్సదా యుక్తః' అను శ్లోకముతో నారంభించి ఫలశ్రుతి చెప్పబడినది. ఆఫలశ్రుతిశ్లోకములు 15, కథాసంగ్రహమునకు పూర్వశ్లోకములు 109 కలిసి 124 అయినవి ఇక 275 ప్రాప్తికి కలియవలసిన 151 కథాసంగ్రహమై యున్నది. అవి 'అధ్యర్ధశతమ్' అని చెప్పబడినవి.

ఇచ్చట సోపాఖ్యానభారతము లక్షగ్రంథము. అందుపాఖ్యానరహితము 24 వేలు. అని చెప్పి 'తతోఽధ్యర్ధశతం భూయ స్సంక్షేపం కృతవా నృషిః । అనుక్రమణికాధ్యాయం।' అని చెప్పుటలో భూయ

శ్శబ్దమును బట్టి 150 శ్లోకములు లక్షకు పై నున్న వని నీలకంఠాచార్యులు నిర్ణయించెను అవి యెక్కడ నున్నవో చెప్పుటకే శ్లోకములోని అనుక్రమణికాధ్యాయశబ్దప్రయోగము.

కనుక 150 శ్లోకములే ఆయధ్యాయమం దుండవలె నను నియమము లేదు ఇట్లు చూచిన 'అనుక్రమణికాధ్యాయం వృత్తాంతం సర్వపర్వణామ్' అనుటను బట్టి సర్వపర్వవృత్తాంతరూపమైన అనుక్రమణికాధ్యాయ మదియే అగుటచే నీయధ్యర్ధశతశబ్దమునకు పెక్కండ్రు చేసియున్న 150 అను నర్థమే సమంజసమైనది. మ భా. చ. కారులు చెప్పినది సమంజసము కాదు. ఆపై 'అనుక్రమణికాధ్యాయము వివిధ శ్లోకనిబద్ధమై యున్నది అనుక్రమణిక లట్లుండవు' అందురే!

గ్రంథకారు డగు మహర్షి పేరుపెట్టి చెప్పిన అనుక్రమణికాధ్యాయముపై అనుక్రమణిక లట్లుండ వని వీరి ఆక్షేపమా? ఇట్లాక్షేపించిన యీ మ. భా. చ. కారులే "పరిశోధించినచో వ్యాసకృతానుక్రమణికాధ్యాయము ఆదిపర్వములోని ప్రథమాధ్యాయము కాదనియు, అది సౌతియొక్క మహాభారతమునకు ననుక్రమణికాధ్యాయమనియు విశద మగును" (పు 39) అను టేమి బాగున్నది? అది వ్యాసునిది కాకూడ దట! సౌతి మహాభారతమునకు అనుక్రమణికాధ్యాయము కావచ్చునట! ఆహా! వీ రాడిన దాట! పాడినది పాట! సౌతికి మహాభారతకర్తృత్వము సిద్ధింపనే లేదు కనుక వీరి యీ వ్రాత హేయము.

అధ్యర్థశతశబ్దమునకు వీరు చెప్పిన యర్థమును దానికి తగిన యధ్యాయమును చూపుచు చేసిన సమన్వయమును చూతుము!—

"అధ్యర్థశతశబ్దమునకు ఇదివరకు చెప్పిన గ్రంథమున కధికముగా నర్ధశతము (50) అను నర్థము పొసగియున్నది. అట్టి

యధ్యాయము ఆదిపర్వములో 61న యధ్యాయము. దానికికథా సంక్షేపాధ్యాయమని పేరు. దానియందు 56శ్లోకము లున్నవి. మొదటి యైదుశ్లోకములును వైశంపాయనుడు జనమేజయునకు చెప్పిన వాక్యములు. కడపటిశ్లోకము కూడ వైశంపాయనుని వాక్యమే. నడుమనుండిన 50 శ్లోకములలో భారతేతిహాసము నిరూపింపబడినది. కడపటి శ్లోకమునందు ఈ యనుక్రమణికాధ్యాయములోని గాధకు జయ మని పేరు గలదని చెప్పబడినది'' (పు 40)

ఈప్రతివాదులు అధ్యర్థశతశబ్దమునకు 150 అని యర్థము అనుక్రమణికాధ్యాయ మందధికశ్లోకము లున్నందున సరిపడదని తాము 50 అనిఅర్థముచెప్పి, అంతమాత్రమే శ్లోకము లున్న అనుక్రమణికాధ్యాయమును చూపలేక, కథాసంక్షేపాధ్యాయమును తాము చెప్పిన 50 శ్లోకములకంటె నధికశ్లోకములు కలదానినె చూపి, యిది యనుక్రమణికాధ్యాయమే యని చెప్పి, ముందువెనుక నున్న శ్లోకములు విడిచి, నడుమశ్లోకములే లెక్కించి, తమయర్థమునకు సరిపుచ్చినట్లు చేసినారు.

వీరీపనిని ఆయనుక్రమణికాధ్యాయమందే యేల చేయరాదో! అట్లు ఆయధ్యాయమందే చేసినచో అనుక్రమణికాధ్యాయము కాని దానిని అనుక్రమణికాధ్యాయ మని చెప్పినారను నేరము లేకనేపోవును.

ఈప్రతివాదులు తాము చూపిన 61 వ అధ్యాయము అనుక్రమణికాధ్యాయ మనియే చెప్పబడెనని వ్రాసినారు. దానిని చూతము—

"ఆ యధ్యాయమే అనుక్రమణికాధ్యాయ మని కూడ 62 వ అధ్యాయము 12 వ శ్లోకమునందు చెప్పబడి యున్నది'' (పు40) ప్రతివాదులు చెప్పిన ఆశ్లోక మేది యనగా—

"క్షణం కురు మహారాజ విపులోఽయ మనుక్రమః।
పుణ్యాఖ్యానస్య వక్తవ్యః కృష్ణద్వైపాయనేరితః ॥"

అనునది. ఇక్కడ మ. భా. చ. కారుల వ్రాతనుబట్టి 'అయ మనుక్రమః' ఈపూర్వాధ్యాయము అనుక్రమణికాధ్యాయము' అని యర్థ మన్నమాట. ఔను. 'నిరంకుశత్వా త్తే తుండస్య' అన్నట్లు వారి కడ్డేమున్నది!

మనము శ్లోకసమన్వయము చేయుదము—

"పుణ్యాఖ్యానస్య కృష్ణద్వైపాయనేరితః విపులః అయ మను క్రమః వక్తవ్యః మహారాజ క్షణం కురు"

ఇట్టియన్వయములో 'అయమ్' అనుపదముచే పూర్వాధ్యాయ మునే గ్రహించినయెడల నది ఉక్త మగుటచే వక్తవ్యపదముతో నన్వ యింపదు. మఱియు, వారు ఆయధ్యాయమందు 50 శ్లోకములనే పరి గ్రహించుటవలన నది సంక్షిప్తమే కనుక దానికి విపులపదముతో నన్వ యము కుదరదు. ఆపూర్వాధ్యాయమును వినియే యున్న జనమేజ యుని వినుటకు ప్రోత్సహించుటకై సావధానుడవు కమ్మను మాటకు ఆవశ్యకత కలుగదు. కనుక వారి యన్వయము దుష్టము.

ఇక్కడ 'అయమ్' అనుపదముచే బుద్ధిస్థమైన వక్ష్యమాణమునే గ్రహింపవలెను అది విపులమైనదియు, వక్తవ్యమై యున్నదియు, గనుక నాపదద్వయముతో సమన్వయించును. అది పూర్వాధ్యాయో క్తసంక్షిప్తగాథను అనుసరించి నడచునదికనుక ననుక్రమ మనబడును. అట్టి విపులమైన గాథను వినుటకు సావధానుడవై యుండు మనుమాట కావశ్యకత కలుగును. ఇదియే విద్వత్సమన్వయమార్గము

ఇక మ॥భా॥చ॥ కారుల చెనుకచూపిన వ్రాతలోని యంశ మొకటి మిగిలినది అది యేదనగా ఆ 61వ అధ్యాయములోని కడపటి

శ్లోకమందు ఈయనుక్రమణికాధ్యాయములోని గాధకు జయమని పేరు గలదని చెప్పబడినదట. వారన్న ఆకడపటిశ్లోక మిదిగో—

"ఏవ మేత త్పురావృత్తం తేషా మక్లిష్టకర్మణామ్ ।
భేదో రాజ్యవినాశశ్చ జయశ్చ జయతాంవర ॥"

ఇంతకు పూర్వగాధలో జనమేజయునితో కురుపాండవులకు రాజ్యార్థమై ద్యూతప్రయుక్తమైన కలహము, వనవాసము, యుద్ధము, ఎట్లయినదో చెప్పుచున్నాను విను మని వైశంపాయనుడు క్రమముగా చెప్పుకొనివచ్చి యీకడపటిశ్లోకమునకు వెనుక—

"తత స్తే క్షత్రి ముత్సాద్య హత్వా దుర్యోధనం నృపమ్ ।
రాజ్యం విహతభూయిష్ఠం ప్రత్యపద్యన్త పాండవాః ॥"

ఆపాండవులు సపరివారముగా దుర్యోధనుని వధించి రాజ్యమును పొందిరి. అని చెప్పి యీకడపటి శ్లోకముతో వారి కీవిధముగా విరోధము, రాజ్యనాశనము, జయము కలిగిన దని చెప్పెను.

ఇట్లు పాండవులకు గలిగిన జయముమాట శ్లోకములో జెప్పబడియుండగా నాయధ్యాయములోని గాధకు జయ మని పేరు చెప్పబడిన దనుట యెంతమోసమో చూడుడు. ఇట్టి యర్థరహితమైన ప్రతివాదుల వ్రాతలు విమర్శనములట. ఇట్టి విమర్శనశక్తి విద్వాంసులకు లేదట. ఇటువంటి విమర్శనశక్తి విద్వాంసుల కుండదన్న మాట నిజము. వారికుండెడిది యిట్టి దుర్విమర్శనములను ప్రమాణోపపత్తులతో విదళించెడి శక్తి. ఇక దీనిని విడిచి మరియొక విషయ మను కొందము—

ఈమహాభారతములో ప్రథమాధ్యాయము అనుక్రమణికా పర్వము. ద్వితీయాధ్యాయము పర్వసంగ్రహపర్వము. ఈరెండధ్యాయములలో గూడ భారతకథాసంగ్రహమే ప్రతిపాదింపబడినది. అందు

ప్రథమాధ్యాయస్థకథాసంగ్రహముకంటె ద్వితీయాధ్యాయస్థకథాసంగ్రహము విపులముగానున్నది. అవ్యవహితాధ్యాయద్వయమందు కథాసంగ్రహవైచిత్ర్యము, అంతేయధ్యాయమున కా యధ్యాయమునకే, ఫలశ్రుతియు, కలిగియుండుటకు తాత్పర్యము తెలిసికొనవలసియున్నది.

టీ. అత్ర కేవలస్య సోపాఖ్యానస్యచ భారతస్య స్మరణే ఆద్యయోః పర్వణో స్తాత్పర్యమ్ ॥

అని చెప్పబడుటచే, 24 వేలని చెప్పబడిన కేవలభారతము నందలి కథాసంగ్రహము ప్రథమాధ్యాయ మందును, లక్షసంఖ్యాకల సోపాఖ్యానభారతమునందలి కథాసంగ్రము ద్వితీయాధ్యాయ మందును పర్గ్రింపబడిన దని భావము.

ప్రథమాధ్యాయమాత్రపాఠమునకు ప్రథమాధ్యాయమందును, భారతపాఠమునకు ద్వితీయాధ్యాయమందును ఫలశ్రుతి చెప్పబడినది.

—॰అనుక్రమణికాధ్యాయ ఫలశ్రుతి॰—

"శ్రద్దధాన స్సదా యుక్త స్సదా ధర్మపరాయణః ।
ఆసేవ న్నిమ మధ్యాయం నరః పాపా త్ప్రముచ్యతే ॥
అనుక్రమణికాధ్యాయం భారత స్యేమ మాదితః ।
ఆస్తిక స్సతతం శృణ్వ న్న కృచ్ఛ్రే ష్వవసీదతి ॥
భారతస్య వపు ర్హ్యేత త్సత్యం చామృత మేవ చ ।
నవనీతం యథా దధ్నో ద్విపదాం బ్రాహ్మణో యథా ॥
య ఇమం శుచి రధ్యాయం పఠే త్పర్వణి పర్వణి ।
అధీతం భారతం తేన కృత్స్నం స్యా దితి మే మతిః॥
కార్ష్ణం వేద మిమం విద్వాన్ శ్రావయిత్వా ఽర్థ మశ్నుతే।
భ్రూణహత్యాదికం చాపి పాపం జహ్యా దసంశయమ్॥"

టీ॥ యుక్తో = నియమవాన్; ఆసేవన్ = జపన్; ఆదితః = నారా

యణం సమస్కృత్యైవ తతోజయ ముదీరయేత్; అనేన భారతకథాంశమాత్రం 'పరాశరాత్మజో విద్వాన్' ఇత్యేతపాఠభ్యా తదర్థ క్తవ్య మితి నాడ ర్తవ్య మితి భావః॥ ఏతద్భారతస్య వపుః = శరీరమ్; సత్యం = బ్రహ్మ; అమృతం = దేవభావ శ్చాత్రైవాస్తీత్యర్థః, ఉత్తరగ్రన్థ స్తస్య రాజ్ఞఇవ పరివారస్థానీయః తత్త్వం త్వత్రైవ సూత్రిత మిత్యర్థః"

ఇచ్చట శ్రద్ధయు నియమము కలిగి యీయధ్యాయము జపించినవాడు పాపవిముక్తు డగును. భారతముయొక్క ఈయనుక్రమణికాధ్యాయమును ఆదినుండియు శ్రవణముచేసిన ఆస్తికునకు కష్టములు తొలగును. ప్రతి పర్వకాలమందును శుచియై యీ యధ్యాయమును పఠించినవాడు భారత మంతను పఠించినఫలము నొందును. ఈకార్ష్ణ (వ్యాసప్రోక్త) వేదమును వినిపించిన విద్వాంసుడు పాపవిముక్తుడగును. అని అనుక్రమణికాధ్యాయపఠనశ్రవణఫలము చెప్పబడినది.

దీనినిబట్టి 'అనుక్రమణికాధ్యాయమందు ... సౌతి భారతపఠనశ్రవణములచే నగు ఫలము జెప్పియుండెను' (పు 39) అను మ॥భా॥చ కారుల వ్రాత నిరస్త మైనది"

మఱియొకవిషయ మనుకొనవలసియున్నది —

మహాభారతారంభమున శౌనకుడు సౌతిని ప్రశ్నించినపుడు జనమేజయునకు వైశంపాయనుడు వినిపించిన వ్యాసప్రోక్తభారతమును నీవు మాకు వినిపింపు మని కోరినట్లును, సౌతి యట్లే వినిపింతునని చెప్పి యుపక్రమము చేసినట్లును చెప్పబడినది. తరువాత సౌతి చెప్పుటలో పర్వసంగ్రహపర్వానంతరము ఆ వైశంపాయనుడు జనమేజయునకు చెప్పి నట్లున్న గాథనే యెత్తుకొనక, పౌష్య పౌలోమాస్తీకపర్వములను ముందు చెప్పినట్లు ప్రతిపాదింపబడినది శౌనకాదులు కోరినదానికంటె నధికముగా జెప్పబడిన ట్లున్న యీగ్రంథము వైశంపాయనుడు వినిపిం

చిన భారతమునకు ఆదియందున్నదే యనియు, సౌతి అధిక మువదే శింపలేదనియు బోధింపబడినది. చూడుడు—

"యత్తు శౌనక సత్రే తే భారతాఖ్యాన ముత్తమమ్ ।
జనమేజయస్య తత్సత్రే వ్యాసశిష్యేణ ధీమతా ॥
కథితం విస్తరార్థంచ యశోవీర్యం మహీక్షితామ్ ।
పౌష్యం తత్రచ పౌలోమ మాస్తీకంచాదిత స్స్మృతమ్ ॥" ఆ. 2అ.

టీ॥ కథిత మితి. సత్రే వ్యాసశిష్యేణ యత్ కథితం తత్ర భారతే పౌష్యం పౌలోమ మాస్తీకంచ మహీక్షితాం యశో వీర్యంచ వక్తు మితి శేషః. ఆదితః స్మృత మితి యోజనా. స్మరణన్తు విస్తరార్థమ్. అయం భావః—'తద్విజ్ఞానార్థం స గురు మేవాభిగచ్ఛే త్సమిత్పాణి శ్శ్రోత్రియం బ్రహ్మనిష్ఠమ్' 'అవిద్యయా మృత్యుం తీర్త్వా' ఇత్యాది శ్రుతేః గురుసేవామాహాత్మ్యం గురూణాం చ మాహాత్మ్యం యజ్ఞాదీనాం విద్యార్థత్వం చ నిరూపణీయమ్. తే ష్వన్యతమాభావేఽపి విద్యా నైవోదేతు మర్హతీతి తదర్థ మత్రాచార్యేణాఖ్యాయికాముఖే నైవ పౌష్యే గురుశుశ్రూషామాహాత్మ్యం పౌలోమే భార్గవాణాం గురూణాం మహాభాగ్య ముక్తమ్। ఆస్తీకే జరత్కారో రప్రతిపన్న గార్హస్థ్య స్యాకృతార్థత్వదర్శనేన యజ్ఞాదీనా మావిద్యకానా మపి విద్యాంగత్వ ముక్తం, 'వివిదిషన్తి యజ్ఞేన' ఇత్యాదిశ్రుతేః ।

తస్మా న్మహోపనిషదారంభే ఏతత్త్రయకథన మావశ్యక మితి ఆఖ్యాయికాముఖేన కథ్యమానగహనో ఽప్యర్థ స్సుగ్రహో భవతీతి అభిప్రేత్య మహీభృతాం యశో వీర్యం చోక్త మితి ॥

ఓశౌనకా! నీసత్రయాగమందు ఏభారతాఖ్యానము నావలన ప్రవృత్తమైనదో అది జనమేజయుని సత్రమందు వ్యాసశిష్యునిచే జెప్ప బడినది. ఆవ్యాసశిష్యునిచే జెప్పబడిన భారతమందు పౌష్యపౌలోమా

స్తీకపర్వములు ఆదిని ఘటన చేయబడినవి. గురుసేవామాహాత్మ్యము, గురుమహాత్మ్యము, విద్యోపకారకములైన యజ్ఞాదులు, అనువానిలో నేయొక్కటి లోపించినను విద్యోత్పత్తి కానేరదు. కనుక తదర్థమై ఆచార్యునిచే ఆఖ్యాయికాముఖమున పౌష్యమునందు గురుశుశ్రూషామాహాత్మ్యము, పౌలోమమునందు భార్గవులైన గురువులయొక్క మాహాత్మ్యము, ఆస్తీకమునందు జరత్కారువృత్తాంతముచే యజ్ఞాదులకు విద్యాంగత్వము చెప్పబడినది. మహోపనిషదారంభమందు ఈత్రయము చెప్పుట ఆవశ్యకమనియు, అర్థము గహనమైనను ఆఖ్యాయికాముఖమున జెప్పబడినపుడు సుబోధమగుననియు, తాత్పర్యముతో మహనీయులయొక్క యశోవీర్యములు ప్రతిపాదింపబడినవి. అని భావము.

"భారత స్యేతిహాసస్య శ్రూయతాం పర్వసంగ్రహః ।
పర్వానుక్రమణీపూర్వం ద్వితీయః పర్వసంగ్రహః ॥
పౌష్యం పౌలోమ మాస్తీక మాది రంశావతారణమ్ ।
తత స్సంభవపర్వోక్త మద్భుతం రోమహర్షణమ్ ॥"

టీ॥ అత్ర కేవలస్య సోపాఖ్యానస్య చ భారతస్య స్మరణే ఆద్యయోః పర్వణో స్తాత్పర్యం, పౌష్యాదిత్రయస్య తూక్త మేవేతి పర్వపంచకతాత్పర్య ముక్తం। తత్రాస్తీకే కర్మప్రాధాన్య ముక్తం। తత్కర్మిణో దేవభావం ప్రాప్యాపీహ జన్మ లభన్తే ఇత్యాద్యా వంశావతరణ ముక్తం షష్ఠే । అంశావతరణం దేవానాం భూమా భాగశోఽవతరణ మాదిః ప్రథమం పర్వేత్యర్థః । తేన పూర్వోక్తా సాతిప్రతిజ్ఞా సంగచ్ఛతే ॥

సంభవే, అత్ర లబ్ధజన్మనా మపి న తేషాం నియమేన స్వర్గతిః కిన్తు సర్పనాగాదితామసయోనిప్రాప్తి రపి కర్మవశా ద్భవతీ త్యుక్తం సప్తమే, తత్ర స్వార్థినో బన్ధూ న ప్యన్యాయేన ఘ్నన్తీతి జాతుషే దర్శిత మష్టమే, తథా కాముకాః స్త్రియః బన్ధూ నపి ఘాతయన్తీతి

అవిశ్వసనీయా స్త్రీ ఇతి హిడింబే నవమే దర్శితమ్। శ్వసూకరభక్ష్యస్యాపి శరీరస్యార్థే పరప్రాణానపి పామరాః ప్రత్యాహ మాదదత ఇతి బకవధే దశమే సూచితం। తతః కష్టతరాం గతిం తమఃప్రధానాః ప్రాణినః ప్రాప్నువన్తీతి ప్రబన్ధేన 'పరీక్ష్య లోకాన్ కర్మచితాన్ బ్రాహ్మణో నిర్వేద మాయాన్నాస్త్యకృతః కృతేన' ఇతి శ్రుత్యర్థ ఉపబృంహితః। ఏవ మగ్రేఽపి తత్తదాఖ్యానతాత్పర్యోన్నయనేన రాజసానాం సాత్త్వికానాం చ గతిః పరీక్షణీయా, అగ్రేప్రతిప్రకరణం వక్ష్యమాణత్వా దిహ గ్రన్థవిస్తరభయా న్న ప్రపంచ్యతే॥

వెనుక నైదుపర్వములకు తాత్పర్యము వర్ణింపబడినది. అందు ఆస్తీకమునందు- కర్మప్రాధాన్యము చెప్పబడినది. అట్లు కర్మచేసిన వారు దేవభావమును పొందియు, నిచ్చట జన్మింతురని ఆఱవదైన ఆది పర్వమందు- అంశావతరణము చెప్పబడినది. (అంశావతరణ మనగా దేవతలు తమతమ యంశములతో భూమియం దవతరించుట.) శ్లోకములో "ఆది రంశావతరణమ్" అనుటచే అంశావతరణపర్వము ప్రథమ మని యర్థము (భారతకథ కన్నమాట) కనుక సౌతి ప్రతిజ్ఞ సంగతమగుచున్నది. (ఇదిప్రథమనుటచే నంతకుమున్న గ్రంథము దీని యనుబంధమే కాని యప్రస్తుతముకాదని సూచింపబడినది)

సప్తమమైన సంభవపర్వమందు- ఇచ్చట జన్మించినవారందరికి నియమితముగా స్వర్గతి కలుగ దనియు, కర్మవశమున సర్పాది తామస జన్మములు కలుగు ననియు చెప్పబడినది. అష్టమమైన జాతుమపర్వమందు- అర్థార్థులు బంధువులను గూడ నన్యాయముచే హింసించు చుందురని చెప్పబడినది. నవమమైన హిడింబపర్వమందు- కాముక స్త్రీలు, బంధువులనుగూడ హింసింపజేయుదురు, వారిని విశ్వసించి యుండరాదని చెప్పబడినది. దశమమైన బకవధపర్వమందు- శునక

సూకరాదులకు భక్ష్యమగు శరీరమునిమిత్తము పామరులు నిత్యము పరుల ప్రాణములుకూడ పుచ్చుకొనుచుందు రని చెప్పబడినది. దాని వలన తామసప్రాణులు కష్టతరమైన గతి నొందుదు రని చెప్పి విషయ భోగములందు విరక్తి వహింపవలె నను శ్రుత్యర్థము వివరింపబడినది. ఇట్లే ముందు కూడ నాయా ఆఖ్యానముల తాత్పర్య మూహించి రాజససాత్త్వికప్రాణుల గతి పరిశీలింపదగినది. ముందు ప్రతిప్రకరణ మునకు తాత్పర్యము చెప్పబడుచుండుటవలన నిచ్చట గ్రంథవిస్తర భీతిచే వివరింపబడలేదు అని యీ నీలకంఠీయమునకు భావము. ఈవిధ మున జూడగా వేదవ్యాసకర్తృకమైన మహాభారతము-బ్రహ్మవిద్యా ప్రతిపాదనమున ముఖ్యతాత్పర్యము కలదై, తత్ప్రాప్త్యుపాయాదులను సుబోధ మగుటకు ఆఖ్యాయికాముఖమున వెల్లడించుచున్న దగుటచే నాయాస్థలములలోని తాత్పర్యవిశేషములు విద్వద్వ్యాఖ్యానమూల ముననే గ్రహించి శ్రేయస్సుఖము లానందింపవలసినది. పర్యవసాన మేమనగా—

"వేదా నధ్యాపయామాస మహాభారతపంచమాన్"

అనుటనుబట్టి వేదవ్యాసమహర్షి శిష్యులగు వైశంపాయనాదులు ఆమహర్షి కృతిమైన మహాభారతమునే యమహర్షియొద్ద జదువుకొని యుం డుటచేతను, జనమేజయసర్పసత్రములో దర్శన మిచ్చిన వ్యాస మహర్షిని కురుపాండవచరిత్రము నీవలన వినదలచి యుంటినని జనమే జయుడు ప్రార్థింప—

"తస్య తద్వచనం శ్రుత్వా కృష్ణద్వైపాయన స్తదా ।
శశాస శిష్య మాసీనం వైశంపాయన మన్తికే ॥
కురూణాం పాండవానాం చ యథా భేదోఽభవత్పురా ।
తదస్మై సర్వ మాచక్ష్వ య న్మత్తః శ్రుతవా నసి ॥
గురో ర్వచన మాజ్ఞాయ స తు విప్రర్షభ స్తదా ।

ఆచచక్షే తత స్సర్వ మితిహాసం పురాతనమ్ ॥'' (ఆది. అ60)

అనుటను బట్టి వ్యాసమహర్షి శిష్యుడగు వైశంపాయనునకు, 'ఇది వరలో నాయొద్ద నీవు చదువుకొనియున్న దాని నంతను ఈజనమేజయునకు నీవు చెప్పు' మని యాజ్ఞాపించి వైశంపాయను డప్పుడు పురాతనమైన యితిహాసమును సర్వము వినిపించినట్లుండుటచేతను ఆసమయమం దక్కడనే యుండి ఆఇతిహాసము నంతను విని శౌనకసత్రమునకు వచ్చిన సౌతిని శౌనకాదు లాదరించి యెక్కడనుండి యీరాక యని యడిగినపుడు ఆతడు చెప్పిన సందర్భమున జనమేజయసర్పసత్రమునందు వ్యాసప్రోక్తములై వైశంపాయనునిచే వినిపింపబడిన మహాభారతగాథలను విని యిట్లు వచ్చితి నని చెప్పగా ఋషులు—

''ద్వైపాయనేన యత్ప్రోక్తం పురాణం పరమర్షిణా ।
సురై ర్బ్రహ్మర్షిభిశ్చైవ శ్రుత్వా యదభిపూజితమ్ ॥
తస్యాఖ్యానవరిష్ఠస్య విచిత్రపదపర్వణః ।
భారత స్యేతిహాసస్య పుణ్యాం గ్రన్థార్థసంయుతామ్ ॥
జనమేజయస్య యాం రాజ్ఞో వైశంపాయన ఉక్తవాన్ ।
వేదై శ్చతుర్భి స్సంయుక్తాం వ్యాస స్యాద్భుతకర్మణః ॥
సంహితాం శ్రోతు మిచ్ఛామః పుణ్యాం పాపభయాపహామ్॥(ఆ1అ)

అనుటనుబట్టి వైశంపాయనుడు వినిపించిన ఆవ్యాసప్రోక్తభారతమునే మాకు వినిపింపు మని సౌతిని కోరగా దానినే సౌతి వినిపించినట్లుండుటచేతను, ఆభారతేతిహాసముయొక్క నూరుపర్వములు చెప్పుటలో

''భారత స్యేతిహాసస్య శ్రూయతాం పర్వసంగ్రహః ।
పర్వానుక్రమణీపూర్వం ద్వితీయః పర్వసంగ్రహః ॥
పౌష్యం పౌలోమ మాస్తీక మాది రంశావతారణమ్ ।
తత స్సంభవపర్వోక్త మద్భుతం రోమహర్షణమ్ ॥''

అని చెప్పుకొనుచువచ్చి —

"మహాప్రస్థానికం పర్వ స్వర్గారోహణికం తతః ।
హరివంశ స్తతః పర్వ పురాణం ఖిలసంజ్ఞితమ్ ॥
విష్ణుపర్వ శిశో శ్చర్యా విష్ణోః కంసవధ స్తథా ।
భవిష్యం పర్వచా ప్యుక్తం ఖిలే ష్వేవాద్భుతం మహత్ ॥
ఏత త్పర్వశతం పూర్ణం వ్యాసే నోక్తం మహాత్మనా ।"(ఆది 2అ)

అనుటబట్టి అనుక్రమణికాపర్వము మొదలు హరివంశాంతము కల నూరుపర్వముల గ్రంథము భారతేతిహాస మనియు, నూరు పర్వములు పూర్ణముగా వ్యాసప్రోక్తములే యనియు సౌతియే చెప్పి యుండుటచేతను,

ఆనూరుపర్వములలో అష్టాదశమహాపర్వాంతర్గతములు—

"స్వధర్మనిర్జితం స్థానం స్వర్గే ప్రాప్య స ధర్మరాట్ ।
ముముదే పూజిత స్సర్వై స్సేంద్రై స్సురగణై స్సహ ॥
ఏత దష్టాదశం పర్వ ప్రోక్తం వ్యాసేన ధీమతా ।
అష్టాదశైవ మేతాని పర్వా ణ్యేతా న్యశేషతః ॥
ఖిలేషు హరివంశశ్చ భవిష్యం చ ప్రకీర్తితమ్ ।" (ఆది. 2అ)

అనుటనుబట్టి అనుక్రమణికాపర్వము మొదలు స్వర్గారోహణ పర్వాంతముకల 97 పర్వములే యనియు, మిగిలినవి హరివంశములోని వనియు, అష్టాదశపర్వవిభాగము వ్యాసకృతమే యనియు, సౌతియే చెప్పియుండుటచేతను మహాభారతకర్త వేదవ్యాసమహర్షియే.

వ్యాసమహాభారతి మట్టి యసాధారణరచనాదికము కలది కనుకనే—

"కృష్ణద్వైపాయనం వ్యాసం విద్ధి నారాయణం ప్రభుమ్ ।
కోహ్యన్యః పుండరీకాక్షా న్మహాభారతకృ ద్భవేత్ ॥"

అని విష్ణుపురాణవచనము నారాయణునికంటె నన్యుఁడెవ్వఁడు మహాభారతకర్త కాఁగలఁ డనుచు మహాభారతకర్తృత్వమును బట్టియే వేదవ్యాసమహర్షి నారాయణావతారమే యని నిరూపించినది.

ఇట్టిస్థితిలో ప్రతివాదులు ఎవ్వరెవ్వరో కర్త లనుచు ప్రమాణవిరుద్ధముగా శబ్దమర్యాదను పాటింపకయే, స్వకపోలకల్పితములతో, పూజ్యమైన మహాభారతమును నానాదురవస్థలకు పాలుచేసినారు. మనము వారి వ్రాతలలోని దోషములునిరూపించుకొనుచువచ్చినాము ఆప్రతివాదులు మహాభారతములోని వ్యాసకృతగ్రంథమునకు జయ మనియే పేరనుటచే జయశబ్దార్థమును గూడ పరిశీలింతము—

ప్రతిపురాణమునకు ఆదిని "నారాయణం నమస్కృత్య. తతో జయ ముదీరయేత్" అని యున్నది. శ్రీమద్భాగవతద్వితీయాధ్యాయమున కథారంభము చేయు సూతుఁడు గురునమస్కారానంతరము—

"నారాయణం నమస్కృత్య నరం చైవ నరోత్తమమ్ ।
దేవీం సరస్వతీం వ్యాసం తతో జయ ముదీరయే ॥"

అని జయమును చెప్పుచున్నా ననియే వచించెను. అచ్చట శ్రీధరీయమున—

"జయ త్యనేన సంసార మితి జయో గ్రన్థః ॥

అని వ్యుత్పత్తి చెప్పబడినది. ఇట్లు సర్వగ్రంథసాధారణముగా ప్రయోగింపబడియున్న జయశబ్దమును బట్టుకొని మహాభారతమందు కొంతభాగమునకు జయ మని పేరని వ్రాయుట యుక్తముకాదు. మహాభారతాదియందున్న 'నారాయణం నమస్కృత్య తతో జయ ముదీరయేత్' అనుచోట నీలకంఠీయ మిట్లున్నది—

టీ॥ జయం- జయోనా మేతిహాసో౽ య మితి వక్ష్యమాణ త్వాత్ జయసంజ్ఞం భారతాఖ్య మితిహాసం వా । "అష్టాదశపురాణాని రామస్య చరితం తథా । కార్ష్ణం వేదం పంచమంచ యన్మహాభారతం విదుః । తథైవ విష్ణుధర్మాశ్చ శివధర్మాశ్చ శాశ్వతాః । జయేతి నామ తేషాంచ ప్రవదంతి మనీషిణః॥" ఇతి భవిష్యవచనా త్పురాణాదికం వా । "చతుర్ణాం పురుషార్థానా మపి హేతౌ జయోఽస్త్రియామ్॥" ఇతి కోశా దన్యం వా సర్వపురుషార్థప్రతిపాదికం గ్రన్థం శారీరకసూత్రభాష్యాదిరూప ముదీరయేత్ ॥"

అనగా అష్టాదశపురాణములు, రామచరితము, పంచమవేద మగు వేదవ్యాసమహాభారతము, విష్ణుధర్మములు, శివధర్మములు, వీని కన్నిటికి జయ మని వ్యవహార మున్నదని భవిష్యపురాణవచనము బోధించుచున్నది. సర్వపురుషార్థప్రతిపాదకమైన గ్రంథము జయమని కోశము బోధించుచున్నది. మహాభారతమందు— 'జయోనామేతిహాసోయమ్' అని చెప్పబడుటచేత భారతేతిహాసము జయ మని బోధింపబడినది. అని భావము.

ఈ ప్రమాణములచే మహాభారతమంతయు జయ మనబడును కాని, అం దేదో కొంతభాగము జయ మనబడ దని స్పష్టము

దీనిచే గీతారహస్యము (718 పు) లో 'జయశబ్దముచే భారతయుద్ధమందు ప్రాప్తమైన పాండవులయొక్క జయ మర్థమని వివక్షితముగ గన్పట్టుచున్నది. మఱియు నటు లర్థము గావించి కొంటిమేని భారతయుద్ధముయొక్క వర్ణనము జయ మనుపేరు గలిగిన గ్రంథమున వర్ణింపబడిన దనియు, పిదప దానికే మైతిహాసికగ్రంథములలోని యుపాఖ్యానములు చేరుటవలన నితిహాసము, ధర్మాధర్మవివేచన మను నీరెండింటిని నిరూపించుట

వలన మహాభారతము నను గొప్పగ్రంథ మైనదనియు గాన్పిం చుచున్నది' అని వ్రాయబడినదియు,—

మహాభారతమీమాంస (సంపు 15. సంచిక 5) లో—
"ఆదిపర్వమందును, అంత్యపర్వమందును 'జయోనామేతిహాసోయమ్' అని యున్నది. అనగా మూలగ్రంథ మైతిహాసికమై యున్నది. దానిపేరు జయము. ఒక కొంత గడచిన పిదప నీగ్రంథమునకు భారతనామము ప్రాప్త మయ్యెను. మిక్కిలి విస్తరిల్లినపుడు దానిని మహాభారత మని పిలువనారంభించిరి. ఈ మూడు పేరులు భిన్నభిన్నులైన ముగ్గురు కర్తలయొక్క కృతులకు జక్కగా నుపయుక్తము లైనవి" అని వ్రాయబడినదియు పరాస్తము.

ఇతిహాస మనగా కేవలచరిత్రమే యనుకొను ప్రతివాదులకు ఇతిహాసపదనిర్వచన మెట్లున్నదో ప్రదర్శింతము—

కావ్యమీమాంసావివృతి—
ధర్మార్థకామమోక్షాణా ముపదేశసమన్వితమ్ ।
పూర్వవృత్తకథాయుక్త మితిహాసం ప్రచక్షతే ॥

ఈ నిర్వచనమును బట్టి ధర్మార్థకామమోక్షముల నుపదేశించునదై పూర్వప్రవృత్త కథను బోధించునదే ఇతిహాసము. ఆయితిహాసమే 'జయోనామేతిహాసోయం'అనుటచే జయమను పేరుకలది. ఆజయము—

"కార్ష్ణం వేదం పంచమం చ యన్మహాభారతం విదుః ।
జయేతి నామ తేషాం చ ప్రవదంతి మనీషిణః ॥"

అను పూర్వోక్తభవిష్యపురాణవచనమును బట్టి వేదవ్యాసమ

హాభారతమే. అదియే 'భారతం పంచమో వేదః' అనుచు పంచమ వేద మని కీర్తింపబడినది. పురుషార్థప్రతిపాదకము కాన నిది పంచమ వేద మనబడును.

'ఇతిహాసపురాణాభ్యాం వేదం సముపబృంహయేత్ ॥'

అనుచు వేదోపబృంహణమునకు ఇతిహాసము సాధన మనుట ఆయితిహాసము పురుషార్థప్రతిపాదకము కాకున్న సంభవింపదు.

కనుక జయ, ఇతిహాస, భారత, మహాభారత శబ్దము లేకార్థము లే. కనుక నే రాజశేఖరకవి కావ్యమీమాంసలో వేదోపవేదవివరణ ప్రస్తావమున "ఇతిహాసవేదధనుర్వేదౌ గాంధర్వాయుర్వేదౌ వప్యుప వేదాః" అనుచు ఇతిహాసవేద మని కీర్తించెను. తరువాత ఇతిహాసస్వరూపమును—

యదాహుః— "వరక్రియా పురా కల్ప ఇతిహాసగతి ర్ద్వి్వధా ।
స్యాదేకనాయకా పూర్వా ద్వితీయా బహునాయకా"

"తత్ర రామాయణం భారతం చోదాహరణె" అని బోధించెను. అనంతరము—

"సతు మహామునిః ప్రవృత్తవచనో రామాయణ మితిహాసం సమదృభత్ । ద్వైపాయనస్తు ... శతసాహస్రీం సంహితాం భారతమ్" అని ప్రతిపాదించెను. ఇప్పటికి వేయిసంవత్సరములకు పూర్వుడైన రాజశేఖరకవి యిట్లు భారతమును ఇతిహాస మనియును, ఆయితిహాస ము పవేద మనియును, ఆ భారతేతిహాసము లక్షగ్రంథాత్మక మనియును, దానికి కర్త వేదవ్యాసమహర్షి యనియును విస్పష్టముగా నుద్ఘోషించి యుండుటచే గూడ ప్రతివాదుల విరుద్ధప్రవాతలు నిరస్తము లైనవి.

ఇక మహాభారతమున కంతకు వేదవ్యాసమహర్షియే కర్త యైన

యెడల నందున్న వ్యాసవృత్తాంతశ్లోకములు వ్యాసమహర్షియే రచించె ననుటయు, నవి పరు లుపదేశింపవ ట్లుండుటయు నసంగత మని ప్రతివాదు లాక్షేపింతురు కాబోలు.

ముగ్గురు కర్తలను కల్పించిన ప్రతివాదులైనను వ్యాసవృత్తాంతశ్లోకములు వైశంపాయనకృతము లనియు, వైశంపాయనవృత్తాంత శ్లోకములు సౌతికృతము లనియు, చెప్పగలుగుదురు కాని సౌతివృత్తాంతశ్లోకముల మాట నేమని చెప్పగలరు?

మ, భా. చ. కారులు వ్రాయుటలో—

"ఉపరిచరనుండి ప్రారంభింపబడినది వ్యాసభారత మగును. దానికే జయ మని పేరు. అది యాదిపర్వమునందు 63వ అధ్యాయమునుండి యారంభ మగుచున్నది. వ్యాసుడు గ్రంథరచనకు ముందు తన వృత్తాంతము జెప్పుకొనుట యుక్తమై యున్నది. గాన వ్యాసుడు తన మాతామహు డగు నుపరిచరవసువు గాథనే యారంభించి చెప్పి యున్నాడు" (పు 58)

అని వెల్లడించినారుకనుక వ్యాసు డచ్చట తనవృత్తాంతమును పరు లుపదేశించినట్లే చెప్పుకొనెనో మఱియొకవిధముగా జెప్పుకొనెనో చూతము— వైశంపాయన ఉవాచ—(అ. 63)

"రాజో పరిచారోనామ ధర్మనిత్యో మహామతిః ।
జజ్ఞేచ యమునాద్వీపే పారాశర్య స్సవీర్యవాన్ ॥
స మాతర మనుజ్ఞాప్య తప స్యేవ మనో దధే ।
స్మృతోఽహం దర్శయిష్యామి కృత్యే ష్వితి చ సోబ్రవీత్ ॥
వివ్యాస వేదాన్ యస్మా త్స తస్మా ద్వ్యాస ఇతి స్మృతః ।

"వేదా నధ్యాపయామాస మహాభారతపంచమాన్ ॥
ప్రభు ర్వరిష్ఠో వరదో వైశంపాయన మేవచ ।"

ఈగ్రంథములో "స వీర్యవాన్ పారాశర్యో యమునాద్వీపే జజ్ఞేస వేదాన్ వివ్యాస, ప్రభుః వరిష్ఠః వరదశ్చ స వైశంపాయనం చాధ్యాపయామాస"

అని యున్న వాక్యములలో వ్యాసుడు తనను చెప్పుకొనుచు పరులుచెప్పినట్లు తచ్ఛబ్దములను ప్రయోగించుట, పరోక్షార్థకలిడంత ప్రయోగములు చేయుట, వీర్యవాన్. ప్రభుః. వరిష్ఠః వరదః ఇత్యాది విశేషణములతో తాను ఆత్మప్రశంస చేసికొనుట ప్రతివాదిమతమున మాత్రము అసంగతము కాదా?

ఇక నీయధ్యాయమున కాదిని 'వైశంపాయన ఉవాచ' అని చెప్పబడుటచే నవి వైశంపాయనకృతము లందురా? అప్పుడైనను 'వైశంపాయనం చాధ్యాపయామాస' అని వైశంపాయనుడు పరులు చెప్పినట్లు చెప్పుకొనుట అసంగతమే అగును. మఱియు మ. భా. చ. కారులు (పు. 30)

"సౌతి శౌనకాదులకును, వైశంపాయనజనమేజయులకును, నైన ప్రశ్నోత్తరములు మాత్రము వ్యాసుని జయములోనివి కావు"

అని వ్రాయుటచే వైశంపాయనజనమేజయప్రశ్నోత్తరరూపముగనే ఆఉపరిచరనుండి ప్రారంభింపబడిన గ్రంథ ముండుటవలన నది వ్యాసభారత మనుట వారి వ్రాతకే విరుద్ధము

ఇక దీనిని విడిచి వ్యాసవృత్తాంతశ్లోకములను వ్యాసమహర్షియే రచించుటయు, నది పరు లుపదేశించిన ట్లుండుటయును ఆర్షశైలీసిద్ధమని తెలుపుటకు ప్రమాణములను ప్రదర్శింతము—

—♦ అష్టశైలీపరిచయము ♦—

– పరాశరస్మృతి–

"అథాతో హిమశైలాగ్రే దేవదారువనాలయే ।
వ్యాస మేకాగ్ర మాసీన మపృచ్ఛ న్నృషయః పురా॥
మానుషాణాం హితం ధర్మం వర్తమానే కలౌ యుగే ।
శౌచాచారం యథావచ్చ వద సత్యవతీసుత ! ॥
త చ్ఛ్రుత్వా మునివాక్యస్తు సశిష్యోఽగ్న్యర్కసన్నిభః ।
ప్రత్యువాచ మహాతేజా శ్శ్రుతిస్మృతివిశారదః ॥
నచాహం సర్వతత్త్వజ్ఞః కథం ధర్మం వదా మ్యహమ్ ।
అస్మత్పితైవ ప్రష్టవ్య ఇతి వ్యాస స్సుతోఽబ్రవీత్ ॥
తత స్తే ఋషయ స్సర్వే ధర్మతత్త్వార్థకాంక్షిణః ।
ఋషిం వ్యాసం పురస్కృత్య గత్వా బదరికాశ్రమమ్ ॥"

మాధవీయమ్– సుతో వ్యాస ఇత్యుక్తే రయమాశయః; కలిధర్మసంప్రదాయోపేతస్యాపి పరాశరసుతస్య యదా తద్ధర్మరహస్యాభివదనే సంకోచ స్తదా ॥ను వక్తవ్య మన్యేషా మితి, తదేవం వ్యాసముఖేన పరాశరే గౌరవాతిశయ ముత్పాదయితుం పరాశరస్మృత్యవతారేఽపి వ్యాసం ప్రతి ప్రశ్నో న వ్యధికరణ ఇత్యవగన్తవ్యమ్ ॥

"తస్మి న్నృషిసభామధ్యే శక్తిపుత్రం పరాశరమ్ ।
సుఖాసీనం మహాతేజా మునిముఖ్యగణావృతమ్ ॥
కృతాంజలిపుటో భూత్వా వ్యాసస్తు ఋషిభిస్సహ ।
ప్రదక్షిణాభివాదైశ్చ స్తుతిభి స్సమపూజయత్ ॥
తత స్సంతుష్టహృదయః పరాశరమహామునిః ।
ఆహ సుస్వాగతం బ్రూహి త్యాసీనో మునిపుంగవః ॥
కుశలం సమ్య గిత్యుక్త్వా వ్యాసః పృచ్ఛ త్యతః పరమ్ ।

చతుర్ణా మపి వర్ణానాం క_ర్తవ్యం ధర్మకోవిదైః ॥
బ్రూహి ధర్మస్వరూపజ్ఞ సూక్ష్మం స్థూలంచ వి_స్తరాత్ ।
వ్యాసవాక్యావసానేతు మునిముఖ్యః పరాశరః ॥
ధర్మస్య నిర్ణయం ప్రాహ సూక్ష్మం స్థూలంచ వి_స్తరాత్ ।'' 19.

మాధవీయమ్—19. నను కస్యాయం శ్లోకః, నతావ ద్వ్యాసస్య, ప్రశ్నరూపత్వాభావాత్. నాపి పరాశరస్య, ఉ_త్తరరూపతాయా అభావాత్, నన్వత్యల్ప మిద ముచ్యతే ఆద్యశ్లోకేపి సమానమిదం చోద్యమ్, ఏవం త్వాదిదృశేషు సర్వేషుపరిహారోన్వేష్టవ్యః, ఉచ్యతే–పరాశర ఏవ భావిశిష్యబుద్ధిసమాధానాయ స్వకీయవృత్తాంతాదిజ్ఞాపకా నీదృశ శ్లోకా న్నిర్మమ ఇతి ద్రష్టవ్యం, భారతాదౌ వ్యాసవృత్తాంతశ్లోకానాం వ్యాసేనైవ నిర్మితత్వేన సర్వసంప్రతిపత్తేః ॥

ఈపరాశరస్మృతిలో–హిమాలయశిఖర మందున్న వ్యాసమహర్షిని ఋషులు సమీపించి, వ_ర్తమానకలియుగమందు మనుష్యులకు హితమైన ధర్మమును శౌచాచారములను ఉపదేశింపు మని కోరగా, శ్రుతిస్మృతివిశారదుడు, మహాతేజశ్శాలియు, సుతుడు నగు వ్యాసుడు– 'సర్వత_త్త్వజ్ఞుడను నేను కాను. మాతండ్రియే అడుగదగినవాడు' అని చెప్పగా నాఋషులు వ్యాసమహర్షిని పురస్కరించుకొని పరాశరదర్శనార్థము బదరికాశ్రమమునకు వెళ్లిరి.

అచ్చట ఋషిసభామధ్యమందు సుఖాసీనుడైయున్న పరాశరుని ఋషులతోఁగూడ ప్రదక్షిణనమస్కారములు స్తుతులు చేసి వ్యాసుడు పూజించెను. అంతట సంతుష్టహృదయుడైన పరాశరమహాముని స్వాగత మడిగెను. తరువాత వ్యాసుడు– ఓధర్మస్వరూపజ్ఞా! చాతుర్వర్ణ్యముయొక్క స్థూలసూక్ష్మధర్మములను వి_స్తరించి చెప్పు మని యడిగెను.

వ్యాసప్రశ్నానంతరము మునిముఖ్యుడగు పరాశరుడు స్థూల సూక్ష్మధర్మముల నిర్ణయమును విస్తరించి చెప్పెను. అని యున్నది. ఇందు పరాశరమహర్షి తన వృత్తాంతమును చెప్పుచో పరులుచెప్పినట్లే చెప్పెను. ధర్మస్వరూపనిరూపణములో తన ఘనతను వ్యాసముఖమున వ్యక్తీకరించెను. మాధవీయములోని విచారణ యేమనగా—

ప్రశ్నోత్తరరూపమైన ఈగ్రంథములో ప్రశ్నభాగము వ్యాసునిది. ఉత్తరభాగము పరాశరునిది అని తేలుచున్నది ప్రశ్నోత్తరరూపము కానట్టి ఆద్యశ్లోకము, 'వ్యాసవాక్యావసానే తు' అను శ్లోకము ఎవ్వనిది? అని శంకించి పరాశరమహర్షియే ముందుముందు ఈగ్రంథము నధ్యయనముచేయు శిష్యుల బుద్ధికి విశ్వాసము కలిగించుటకై స్వకీయ వృత్తాంతజ్ఞాపకము లైన ఇట్టి శ్లోకములను రచించియుండెను. భారతాది గ్రంథములయందు వ్యాసవృత్తాంతశ్లోకములు వ్యాసరచితములే యని సర్వసమ్మతము కనుక నట్లే యీశ్లోకములు పరాశరునివి. అని స్థిరపరు పబడినది. ఇట్లుచూడగా—

పరాశరస్మృతిలోని పరాశరవృత్తాంతబోధకశ్లోకములు పరాశరునివే. వేదవ్యాసమహాభారతములోని వేదవ్యాసవృత్తాంతబోధక శ్లోకములు వేదవ్యాసునివే. అని సారాంశము.

మనుస్మృతి—

"మను మేకాగ్ర మాసీన మభిగమ్య మహర్షయః।
ప్రతిపూజ్య యథాన్యాయ మిదం వచన మబ్రువన్॥
భగవన్ సర్వవర్ణానాం యథావ దనుపూర్వశః।
అన్తరప్రభావాణాంచ ధర్మా న్నో వక్తు మర్హసి॥
త్వ మేకో హ్యస్య సర్వస్య విధానస్య స్వయంభువః।

అచిన్త్యస్యాప్రమేయస్య కార్యతత్త్వార్థవిత్ప్రభో ॥
స తైః పృష్ట స్తథా సమ్య గమితౌజా మహాత్మభిః ।
ప్రత్యువాచార్చ్య తాన్ సర్వాన్ మహర్షీన్ శ్రూయతామితి ॥"

కుల్లూకభట్టీయమ్—నను మనుప్రణీతత్వేఽస్య శాస్త్రస్య 'స పృష్టః ప్రత్యువాచేతి న యుక్తమ్. 'అహం పృష్టో బ్రవీమీతి యుజ్యతే. అన్యప్రణీతత్వేచ కథం మానవీయసంహితేతి. ఉచ్యతే—

ప్రాయేణాచార్యాణా మియం శైలీ యత్స్వాభిప్రాయ మపి పరోపదేశమివ వర్ణయన్తి. అతఏవ 'కర్మాణ్యపి జైమినిః ఫలార్థత్వాత్' ఇతి జైమినేరేవ సూత్రమ్. అతఏవ "తదుప ర్యపి బాదరాయణ స్సంభవాత్" ఇతి బాదరాయణ స్యైవ శారీరకసూత్రమ్ ॥

ఈమనుస్మృతిలో- మహర్షు లేకాగ్రత కలిగియున్న మనువును ప్రజలకు ఆచరణీయము లైన ధర్మములను చెప్పుమని యథాన్యాయగా పూజించి యడిగిరి. ఓభగవానుడా! నీవు అద్వితీయుడవు. అపౌరుషేయము, అచిన్త్యము, దురవగాహము నగు వేదమునందు కర్మబ్రహ్మస్వరూపాభిజ్ఞుడవు. అని యిట్లు అడుగబడిన ఆమనువు ఆమహర్షుల నాదరించి వినుడని బదులు చెప్పెను. అని యున్నది.

ఇచ్చట మనువు తన వృత్తాంతమును పరులు చెప్పినట్లే చెప్పుట, తచ్ఛబ్దప్రయోగము చేయుట, తనయం దున్న ఘనతను చెప్పుట స్పష్టము. కుల్లూకభట్టీయములోని విచారణ ఏమనగా—

ఈ శాస్త్రము మనుప్రణీతమైనపుడు 'అహం పృష్టోబ్రవీమి' (అడుగబడిన నేను చెప్పుచున్నాను) అని యుండవలెను. కాని 'స పృష్టః ప్రత్యువాచ' (ఆతడు అడుగబడి పలికెను) అని యుండరాదు. ఈశాస్త్ర మన్యప్రణీతమే యైనపుడు దీనికి మనుస్మృతి

యను పేరు యుక్తము కాదు. అని శంకించి స్వాభిప్రాయ మునుగూడ పరోపదేశమునలె వర్ణించుట ఆచార్యుల (ఋషుల) శైలి. కనుకనే జైమిని తన సూత్రములో జైమినిశబ్దమునే కాని అహంశబ్దమును వాడలేదు బాదరాయణుడు కూడ తన సూత్రములో బాదరాయణ శబ్దమునే కాని అహంశబ్దమును వాడ లేదు అని స్థిరపరుపబడినది. ఇట్లుచూడగా, మనుస్మృతిలోని మను వృత్తాంతశ్లోకములు మనువిరచితములే యైనట్లు మహాభారతములోని వ్యాసవృత్తాంతశ్లోకములు వ్యాసవిరచితము లని సారాంశము.

యాజ్ఞవల్క్యస్మృతి —

"యోగీశ్వరం యాజ్ఞవల్క్యం సంపూజ్య మునయోఽబ్రువన్ ।
వర్ణాశ్రమేతరాణాం నో బ్రూహి ధర్మా నశేషతః ॥
మిథిలాస్థ స్సయోగీన్ద్రః క్షణం ధ్యాత్వాఽబ్రవీ న్మునీన్ ॥"

అపరార్కవ్యాఖ్యా— 'యాజ్ఞవల్క్యప్రణీతే ఉప్యత్ర శ్లోకే "యాజ్ఞవల్క్యం సంపూజ్య' ఇతి వచనం. తథోత్తరశ్లోకే 'యోగీన్ద్రో ఽబ్రవీత్' ఇతి ప్రథమపురుషప్రయోగశ్చ నాయుక్తః, దృశ్యతే హి మానవే గ్రన్థే 'మను రబ్రవీత్' ఇతి ప్రయోగః, బౌధాయనేచ 'స హాస్మాహ బోధాయనః' ఇతి నచ మను రబ్రవీ దితి భృగో ర్వచన మిదం న మనో రితి వాచ్యమ్. యత ఏతదుత్తరకాల మేవ మను రాహ— 'ఏతద్వోఽయం భృగు శ్శాస్త్రం శ్రావయిష్య త్యశేషతః । ఏతద్ధి మత్తోఽధిజగే సర్వమేషోఽఖిలం మునిః' ఇతి. అధిజగే అధీతవాన్।

అస్యాశ్చ సంహితాయా యాజ్ఞవల్క్యః ప్రణేతేతి వ్యాఖ్యా తౄణాం స్మృతి రేవ ప్రమాణమ్। న చార్థమేవ యాజ్ఞవల్క్యీయ తయా తే స్మరంతీతి వాచ్యమ్ । గ్రంథే హి ప్రణేతృతయా తస్యాఽసాధారణ్యం సంభవతి, న చార్థే ద్రష్టృతయా, ము

స్యంతరే౽పి తస్య దృష్టత్వాత్ । అసాధారణ్యేన చ వ్యపదేశో న సాధారణ్యే ఘటతే । అసాధారణ్యేన హి వ్యపదేశా భవంతి... యాజ్ఞవల్క్యప్రోక్తతాం శాస్త్రే వక్తుం స ఇత్యుక్తం । న పున రహమితి । న పున రహంశబ్దా ద్యాజ్ఞవల్క్యసంప్రత్యయః । స ఇతి శబ్దాత్ప్రకృతవాచినః యాజ్ఞవల్క్య ఏవ ప్రకృతే బుద్ధి ముపైతీతి తమేవ ప్రయుక్తవాన్ । తత్సామానాధికరణ్యా చ్చ అబ్రవీ దితి ప్రథమపురుష ఏవ యుజ్యతే, న పున రబ్రువ మి త్యుత్తమః ॥

విశ్వరూపాచార్యకృతబాలక్రీడావ్యాఖ్యా—

మిథిలాస్థ స్స యోగీంద్రః । కథం యోగీంద్ర ఏవై వం బ్రూయాత్ । 'యోగీశ్వరం యాజ్ఞవల్క్యం, మిథిలాస్థ స్స యోగీంద్రః' ఇతి చ । నా వ్యస్యః కర్తేతి శక్యం వక్తుం । 'శ్లోకత్రయ మపి హ్యాస్మాత్' ఇతి వక్ష్యమాణత్వా ద్గ్రన్థకర్తాపి భగవా నేవేతి గమ్యతే । నైవాన్యకృతత్వం ధర్మశాస్త్రస్యేతి బ్రూమః । కింతు భగవతైవ పరోక్షీకృత్యాత్మా నిర్దిశ్యతే స్వప్రశంసానిషేధాత్ । యదిహి మాం యోగీశ్వరం 'అహం యోగీశ్వరః' ఇతి బ్రూయా త్తదాఽఽత్మస్తుతి రాపద్యేత, వక్తవ్యం చైత దాత్మప్రవృత్తి ప్రయోజనకథనాయ। అతో హాచ్యత్వా దాత్మనః ప్రకరణాయోగాచ్చ పరోక్షతయాఽభిధానా న్నాయ ముపాలంభః ॥

ఈ యాజ్ఞవల్క్యస్మృతిలో-యోగీశ్వరుడైన యాజ్ఞవల్క్యుని పూజించి యశేషధర్మములను చెప్పు మని ఋషు లడుగగా, మిథిలావాసియగు నాయోగీశ్వరుడు క్షణకాలము ధ్యానించి చెప్పెను. అని యున్నది ఇచ్చట పరులు చెప్పినట్లే చెప్పుట, తచ్ఛబ్దమును ప్రయోగించుట, యోగీంద్రు డను విశేషణముతో తన ఘనత దెలుపుట సుస్పష్టము.

అపరార్క వ్యాఖ్యలోని విచారణ యేమనగా—

యాజ్ఞవల్క్యప్రోక్తమైన యీ శ్లోకమందు 'యాజ్ఞవల్క్యం సంపూజ్య' అనియు, 'యోగీంద్రో౽బ్రవీత్' అనియు ప్రయోగించుట అయుక్తము కాదు. బోధాయనగ్రంథములో 'సహ స్మాహ బోధాయనః' అనియు, మనుస్మృతిలో— 'మను రబ్రవీత్' అనియు, నున్నట్లే యీ గ్రంథమందు గూడ నున్నది

'మను రబ్రవీత్' అని మను వన్నది కాదు భృగు వన్నదే యని భావింపరాదు. "ఈశాస్త్రమును ఈభృగువు మీకు పూర్తిగా వినిపింపగలడు. ఈ ముని ఈశాస్త్రము నంతను నావలన నధ్యయనముచేసి యున్నాడు" అని ఋషులతో మనువు చెప్పినట్లు ముందుండుటవలన భృగువు వినిపించినవాడే కాని రచించినవాడు కాడు. ఈయాజ్ఞవల్క్యస్మృతికి కర్త యాజ్ఞవల్క్యుడే యనుటకు వ్యాఖ్యాతలు అట్లు స్మరించుచుండుటే ప్రమాణము. గ్రంథరచన కాక స్మృత్యర్థముమాత్రమే యాజ్ఞవల్క్యునిదని వ్యాఖ్యాతలు భావించుచున్నారని యనుకొనరాదు. గ్రంథమునకు అసాధారణనామము రచననుబట్టి కాని అర్థజ్ఞానమునుబట్టి కాదు ఈయాజ్ఞవల్క్యస్మృతిలో ప్రతిపాదింపబడిన విషయము శ్రుత్యుక్తమే కనుక ఆ యర్థజ్ఞానము ఇతరఋషులకు లేదనుట కవకాశము లేనందున 'యాజ్ఞవల్క్యస్మృతి' యని దానికి అసాధారణనామము యాజ్ఞవల్క్యరచిత మగుటచేతనే కలిగె ననక తప్పదు. అని స్థిరపరుపబడినది.

బాలక్రీడావ్యాఖ్యలోని విచారణ యేమనగా—

ఈయాజ్ఞవల్క్యస్మృతిలో యాజ్ఞవల్క్యుడే 'యోగీశ్వరం యాజ్ఞవల్క్యమ్' "మిథిలాస్థ స్సయోగీన్ద్రః" అని యెట్లనును? ఈస్మృతికి అన్యుడు కర్త యనుటకు అవకాశము లేదు. గ్రంథాంతమందు—

'శ్రుత్వైతాన్ ఋషయో ధర్మాన్ యాజ్ఞవల్క్యేన భాషితాన్ ।
ఇద మూచు ర్మహాత్మానం యోగీన్ద్ర మమితౌజసమ్ ॥
శ్లోకత్రయ మపి హ్యస్మా ద్యశ్శ్రాద్ధే శ్రావయిష్యతి ।
పితౄణాం తస్య తృప్తి స్స్యా దక్షయ్యా నాత్ర సంశయః ॥'

అని యాజ్ఞవల్క్యభాషితధర్మములను ఋషులు విని యీధర్మ శాస్త్రమునుండి శ్లోకత్రయము నైనను శ్రాద్ధకాలమందు వినిపించిన, పితరులకు అక్షయతృప్తి నిస్సంశయముగా గలుగును. అని యాజ్ఞవల్క్యునితో సంభాషించినట్లుండుటచే యాజ్ఞవల్క్యప్రోక్తగ్రంథము శ్లోకాత్మకమే యని స్పష్టమగుచున్నందున యీస్మృతి యన్యకృతము కాదు. యాజ్ఞవల్క్యకృతమే. తానీస్మృతి రచనయందు ప్రవర్తించుటలో ప్రయోజనము చెప్పుట తనస్వరూపపరిచయము కలిగించుట అవసరము అందుకై ఆత్మస్తవము లేనట్లు అహంశబ్దము మాని తచ్ఛబ్దముతో పరోక్షనిర్దేశము చేయబడినది. అని స్థిరపరుపబడినది.

ఇక మనుస్మృతిలోని యాశ్లోకములు భృగుమహర్షివనియు, యాజ్ఞవల్క్యస్మృతిలోని యీశ్లోకములు యాజ్ఞవల్క్యశిష్యుని వనియు కల్పింపబూనినను 'కర్మాణ్యపి జైమినిః ఫలార్థత్వాత్' "తదుపర్యపి బాదరాయణ స్సంభవాత్' అను సూత్రములలోని పరోక్షనిర్దేశములకు గత్యంతరము లేదుకనుక సర్వసాధారణముగా పరోపదేశములోవలె పరోక్షనిర్దేశములు కలిగియుండుట ఆర్షశైలియే యనుట నిర్వివాదము.

అత్రిస్మృతి —

"హుతాగ్నిహోత్ర మాసీన మత్రిం వేదవిదాం వరమ్ ।
సర్వశాస్త్రవిధిజ్ఞం త మృషిభి శ్చ నమస్కృతమ్ ॥
నమస్కృత్య చ తే సర్వ ఇదం వచన మబ్రువన్ ।"

విష్ణుస్మృతి —

'విష్ణు మేకాగ్రి మాసీనం శ్రుతిస్మృతివిశారదమ్ |
పప్రచ్ఛు ర్మునయ స్సర్వే కలాపగ్రామవాసినః ||'

యమస్మృతి—

శ్రుతిస్మృత్యుదితం ధర్మం వర్ణానా మనుపూర్వశః |
ప్రాబ్రవీ దృషిభిః పృష్టో మునీనా మగ్రణీ ర్యమః ||''

ఈవిధముగా నార్షగ్రంథములయందు ఋషులు తమ విషయమును పరు లుపదేశించినట్లు చెప్పుట వారి శైలి.

"తప స్స్వాధ్యాయనిరతం తపస్వీ వాగ్విదాం వరమ్ |
నారదం పరిపప్రచ్ఛ వాల్మీకి ర్మునిపుంగవమ్||"

అను వాల్మీకిరామాయణప్రథమశ్లోక శైలియు నట్లేయున్నది.

కనుక మహాభారతమందు వ్యాసవృత్తాంతశ్లోకములు వ్యాసవిరచితములే కాని యన్యవిరచితములు కావని నిర్ధరితార్థము.

ఇక మహాభాతమును వ్యాసమహర్షి యెప్పుడు రచించెను ? అను విషయము పరిశీలింప దగియున్నది. ఈవిషయమై విమర్శకులు ఏమనివ్రాసిరో చూతము—

మహాభారతరచనాకాలము

మహాభారతమీమాంసాకారు లిట్లు వ్రాసిరి—

'భారతీయయుద్ధమునకు పిదప వ్యాసుడు జయనామకమైన యితిహాసమును రచించెను''

'వ్యాసమహాకవి యొక తెగక మూడు సంవత్సరములదాక ప్రయత్నించి యుద్ధము సమాప్తమైన వెంటనే తన గ్రంథము రచించెను''

మహాభారతచరిత్రకారు లిట్లు వ్రాసిరి—

'వ్యాసుడు భారతయుద్ధ మిక జరుగు ననగా ధృతరాష్ట్రునికడకు వచ్చి మహోత్పాతములను వర్ణించి యుద్ధము ఘోరముగ దప్పక యగుననియు, అందు గౌరవులు నశింతురనియు, వారికీర్తిని గ్రంథరూపముతో లోకమున వ్యాపింపజేయుదు ననియు జెప్పి, యుద్ధవృత్తాంతముల జెప్పుటకు సంజయుని నియోగించి, హిమాలయారణ్యమున కేగెను. అత డచట మూడేండ్లు భారతమును రచించె నని యీక్రింది శ్లోకార్థములు చెప్పుచున్నవి.

"త్రిభి ర్వర్షైః సదోత్థాయీ కృష్ణద్వైపాయనో మునిః ।
మహాభారత మాఖ్యానం కృతవా నిద మద్భుతమ్ ॥' (పు. 33)

మహాభారతరహస్యకర్త లిట్లు వ్రాసిరి—

"ఆశ్రమవాసమునందు వృద్ధులందరు గతించునంతవరకు గ్రంథరచనకై వ్యాసుడు హిమాలయమున కరుగుట కవకాశమే లేదు. కనుక అందరు గతించిన పిమ్మట హిమాలయమునకరిగి విశ్రాంతిగా 3 సం॥లలో యావద్గ్రంథమును రచించెను. ఈమహాభారత రచనను గురించిన యొక పాశ్చాత్యపండితుని వ్రాతను హా॥ బిలాసశారదాగారు తమగ్రంథములో నీక్రిందిరీతిగా నుదాహరించి యున్నారు.

"సంపూర్ణత యను గుణము ఒక్క హిందువులకే తెలియును. కవి యైరోపీయు డైనచో పాండవుల జయముతో యుద్ధము పరిసమాప్తి యగుటతోడనే కథను పూర్తిచేసి విడిచెడివాడు. కాని యా సంస్కృతకవి... యెట్టి యవశేషము నుండనీయక పాండవుల స్వర్గారోహణమును గూడ వర్ణించి కథను సంపూర్ణమైన దానినిగా జేసెను" కాన యావద్గ్రంథము పాండవుల మరణానంతరముననే వ్రాయబడె ననుటలో సంశయ మేమియు లేదు" (పు. 107)

ఈ వ్రాతలవలన యుద్ధము సమాప్తమైన వెంటనే వ్యాసుడు రచించె నని మ. భా. మీ. కారులును, 'యుద్ధ మింక నగు ననగా రచించె' నని మ. భా. చ. కారులును, 'పాండవుల మరణానంతరము రచించె' నని రహస్యకారులును పరస్పరవిరుద్ధముగా నిర్ణయించినా రని స్పష్టమైనది.

వీరిలో మ. భా. చ. కారులు తమ నిర్ణయమునకు శ్లోకము నుదాహరించినందున దానిని పరిశీలింతము.

వా రుదాహరించిన శ్లోక మిది—

"త్రిభి ర్వర్షైః సదోత్థాయీ కృష్ణద్వైపాయనో మునిః ।
మహాభారత మాఖ్యానం కృతవా నిద మద్భుతమ్ ॥
తస్మిను కీర్తయత స్తస్మి ఇతిహాసం పురాతనమ్ ।"

ఇది ఆదిపర్వము 62 వ అధ్యాయములో కొస నున్నది. వైశంపాయనవాక్య మిది. దీనిలో మూడు సంవత్సరములు నిష్ఠతో జేసె ననియే యున్నది కాని 'యుద్ధవృత్తాంతముల జెప్పుటకు సంజయుని నియోగించి హిమాలయారణ్యమున కేగి అత డచట మూడేండ్లు భారతమును రచించెను' అని వా రన్నట్లు లేదు. ఇక యుద్ధ మింక నగు ననగా వ్యాసమహర్షి ధృతరాష్ట్రునితో మాట్లాడినట్లు వారు వ్రాసిన విషయము చూతము—

భీష్మపర్వము— అధ్యాయము 2.

"భవిష్యతి రణే ఘోరే భరతానాం పితామహః ।
ప్రత్యక్షదర్శీ భగవాన్ భూతభవ్యభవిష్యవిత్ ॥
వైచిత్రవీర్యం రాజానం రహస్య మిద మబ్రవీత్ ।
శోచంత మార్తం ధ్యాయంతం పుత్రాణా మనయం

రాజన్! పరీతకాలా స్తే పుత్రా శ్చాన్యేచ పార్థివాః ।
తే హింసంతీవ సంగ్రామే సమాసా ద్యేత రేతరమ్ ॥
తేషు కాలపరీతేషు వినశ్య త్స్వేవ భారత!
కాలపర్యాయ మాజ్ఞాయ మాస్మ శోకే మనః కృథాః ॥
యది చేచ్ఛసి సంగ్రామం ద్రష్టు మేనం విశాంపతే!
చక్షుర్దదాని తే పుత్ర! యుద్ధ మేత న్నిశామయ ॥"

ధృతరాష్ట్రః—

న రోచయే జ్ఞాతివధం ద్రష్టుం బ్రహ్మర్షి సత్తమ ।
యుద్ధ మేత త్త్వశేషేణ శృణుయాం తవ తేజసా ॥
తస్మి న్ననిచ్ఛతి ద్రష్టుం సంగ్రామం శ్రోతు మిచ్ఛతి ।
వరాణా మీశ్వరో వ్యాస స్సంజయాయ వరం దదౌ ॥
ఏష తే సంజయో రాజ౯! యుద్ధ మేత ద్వదిష్యతి ।
ఏతస్య సర్వం సంగ్రామే న పరోక్షం భవిష్యతి ॥
అహం తు కీర్తి మేతేషాం కురూణాం భరతర్షభ!
పాండవానాంచ సర్వేషాం ప్రథయిష్యామి మాశుచః ॥
దిష్ట మేత న్నరవ్యాఘ్ర! నాభిశోచితు మర్హసి ।
న చైవ శక్యం సంయంతుం యతో ధర్మ స్తతో జయః ॥"

అనగా భూతభవిష్యద్వర్తమానవృత్తాంతాభిజ్ఞుడైన వ్యాసమహర్షి - దుర్యోధనాదుల అవినీతిని గూర్చి శోకించుచున్న ధృతరాష్ట్రునకు దర్శన మిచ్చి 'నీ పుత్రులు, ఇతరులు అన్యోన్యము హింసించుకొందురు. నీవు దుఃఖింపకుము. నీకు యుద్ధముజూడ సంకల్ప మున్నయెడల దృష్టి నిచ్చెదను చూడు' మనగా ధృతరాష్ట్రుడు వారి హింసనే చూడజాలను. నీయనుగ్రహముచే యుద్ధవృత్తాంతము సాకల్యముగా వింతునని చెప్పగా మహర్షి సంజయునకు వర మిచ్చి యుద్ధములో

నీతనికి తెలియని దేదియు నుండదు. నీ కీతడు చెప్పును. నేను కురు పాండవుల కీర్తిని విస్తరింపజేయుదును. భవితవ్య మిట్లున్నది. నీవు శోకింపకుము. ఎక్కడ ధర్మమో అక్కడ జయము. అని బోధించె నని భావము.

ఇట్లుండ మ. భా. చ. కారులు "వారి కీర్తిని గ్రంథరూపము తో లోకమున వ్యాపింపజేయుదు" నని చెప్పినట్లు వ్రాయుట అన్యాయము.

ధృతరాష్ట్రున కిట్లు చెప్పినతరువాత దుర్నిమిత్తములను, జయ సిద్ధిలక్షణములను చెప్పి వ్యాసమహర్షి వెళ్ళె ననుచు—

'ఏవ ముక్త్వా యయౌ వ్యాసో ధృతరాష్ట్రాయ ధీమతే॥' భీష్మ అ4

అని చెప్పబడినదికాని అట్లు వెళ్ళి భారతము వ్రాసెనని చెప్ప బడలేదు.

ఇట్లుండ మ. భా. చ. కారులు అక్కడనుండి వెళ్ళి భారతము వ్రాసిన ట్లుల్లేఖించుట నిరాధారము. మనము చూచియున్న ఆదిపర్వ ములోని గ్రంథముకాని, భీష్మపర్వములోని గ్రంథము కాని మహా భారతరచన యిట్టి సమయ మందైన దని తెలుపుట లేదు.

ఆదిపర్వప్రథమాధ్యాయమున—

"ఉత్పాద్య ధృతరాష్ట్రం చ పాండుం విదుర మేవచ।
జగామ తపసే ధీమాన్ పున రేవాశ్రమం ప్రతి॥
తేషు జాతేషు వృద్ధేషు గతేషు పరమాం గతిం।
అబ్రవీ ద్భారతం లోకే మానుషేస్మి న్మహా నృషిః॥
జనమేజయేన పృష్టస్సన్ బ్రాహ్మణైశ్చ సహస్రశః।
శశాస శిష్య మాసీనం వైశంపాయన మంతికే॥
స సదస్యైస్సహాసీన శ్శ్రావయామాస భారతమ్॥"

అని యున్న శ్లోకములలో "తేషు జాతేషు వృద్ధేషు గతేషు పరమాం గతిం । అబ్రవీ ద్భారతం లోకే మానుషేస్మి న్మహానృషిః' అని యుండుటచే ధృతరాష్ట్రాదులు గతించినతరువాత భారతము రచింపబడిన దని యనిపించును. కాని యాశ్లోకములోనే 'మానుషే లోకే భారత మబ్రవీత్ ॥' అనుటలో 'మానుషే లోకే' అనునది యెందులకు భారతము రచించెను? అన్నపుడు మనుష్యలోకములో గాక మఱెక్కడ రచించును. కాబట్టి దానికి వైయర్థ్యము కలుగుచున్నది. 'అబ్రవీత్' వెల్లడించెను. అని యర్థము చేసినయెడల 'మానుషే లోకే' అనునది సార్థక మగును ఎట్లనగా, మహర్షి భారతమును జనమేజయుడు, వేలకొలది బ్రాహ్మణులు అడిగినపుడు ఈమనుష్యలోకములో వెల్లడించెను అని చెప్పినపుడు ఉత్తరశ్లోకములలో—

'షష్టిం శతసహస్రాణి చకారాన్యాం స సంహితాం ।
త్రింశ చ్ఛతసహస్రం చ దేవలోకే ప్రతిష్ఠితమ్ ॥
పిత్ర్యే పంచదశ ప్రోక్తం గంధర్వేషు చతుర్దశ ।'

అనుటనుబట్టి దేవపితృగంధర్వలోకములలో గూడ నది వెల్లడింపబడుటచే నీమనుష్యలోకములో జనమేజయసర్పసత్రసమయమున వెల్లడింపబడినది అనుటలో మనుష్యలోకమందు అనుమాటకు సార్థక్యము స్పష్టమే.

వ్యాసమహర్షి ఆజ్ఞచే వైశంపాయనుడు అప్పుడు వెల్లడించి యుండగా వ్యాసుడు వెల్లడించె నను మాట యెట్లు పొసగును? అని ప్రశ్నింపవచ్చును 'అబ్రవీ ద్భారతమ్' అను శ్లోకముచే వ్యాసమహర్షి భారతమును వెల్లడించెను. అనిచెప్పి అదెట్లనగా 'శశాస శిష్య మాసీనం వైశంపాయన మన్తికే' 'స శ్రావయామాస భారతమ్' అనుచు దాని వివరణమే చేయబడినది. కనుక పర్యవసానములో భారతమును ఈ

మనుష్యలోకమున వ్యాసమహర్షి వైశంపాయనముఖమున వెల్లడించెను. అని యర్థము సిద్ధించును కనుక విరోధము లేదు.

నన్నయభట్టారకుడు గూడ ఉపపర్వమహాపర్వములు గల మహాభారతమును వ్యాసమహర్షియే రచించె ననియు, దాని వ్యాప్తి లోకాంతరములందును, ఈలోకమందును కలిగె ననియు వ్రాసియుండెను. చూడుడు—

'ఇట్టి మహాభారతంబు ననేకవిధపదార్థప్రపంచసంచితంబు, నుపపర్వమహాపర్వోపశోభితంబు, నుపద్వీపమహాద్వీపసంభృతం బగు భువనం బజుండు నిర్మించినట్లు కృష్ణద్వైపాయనుండు నిఖిలలోకహితార్థంబు దత్తావధానుండై సంవత్సరత్రయంబు నిర్మించి దాని దేవలోకంబునందు వక్కాణింప నారదుం బనిచె. పితృలోకంబున వక్కాణింప నసితుండైన దేవలుం బనిచె. గరుడగంధర్వయక్షరాక్షసలోకంబులందు వక్కాణింప శుకుం బనిచె. నాగలోకంబునందు వక్కాణింప సుమంతుం బనిచె. మనుష్యలోకంబున జనమేజయునకు వక్కాణింప వైశంపాయనుని బనిచె నే నావైశంపాయనమహామునివలన వినివచ్చితిని"

ఇట్లు పూర్వోక్తగ్రంథపరిశీలనమువలన మహాభారతరచన యుద్ధము సమాప్తమైన వెంటనే జరిగెనో, యుద్ధ మిక నగు ననగా నారంభింపబడి జరిగెనో, అందరు గతించిపోయిన తరువాత జరిగెనో యేమియు చెప్పబడలే దని తేలినది. ఆవిమర్శకులు మాత్రము వచనాధారము లేకయే తమ తమ యూహలను బట్టి పలువిధముల వ్రాసియున్నారు.

మహాభారతరచన యెప్పుడు జరిగెనో తెలిసికొనుటకు ఒక మార్గ మున్నది. మహాభారతము రచించిన తరువాత వ్యాసమహర్షి

శ్రీమద్భాగవతమును రచించె ననియు నాభాగవతమును వ్యాసమహా ర్షియొద్ద శుకయోగి ద్వాపరయుగాంతమందు జదువుకొనె ననియు శ్రీమద్భాగవతమందు చెప్పబడియున్నది.

1 స్కంధము- అ 4.

'ద్వాపరే సమనుప్రాప్తే తృతీయే యుగపర్యయే ।
జాతః పరాశరా ద్యోగీ వాసవ్యాం కలయా హరేః ॥'

శ్రీధరీయమ్—ద్వాపరే సమనుప్రాప్తే, కదేత్యపేక్షాయా మాహ తృతీయే యుగస్య పర్యయే పరివర్తే (కృతయుగాపేక్షయా తృతీయే ద్వాపరే సమనుప్రాప్తే కింభూతే యుగస్య పర్యయో ఽవసానం యత్ర తస్మిన్ ద్వాపరాన్త ఇత్యర్థ మాహ తీర్థః) వాసవ్యా ముపరిచరస్య వసో ర్వీర్యా జ్జాతాయాం సత్యవత్యాం యోగీ జ్ఞానీ వ్యాసోజాతః.

"నాతిప్రసీదద్ధృదయ స్సరస్వత్యా స్తటే శుచౌ ।
వితర్కయన్ వివిక్తస్థ ఇదం ప్రోవాచ ధర్మవిత్ ॥
ధృతవ్రతేన హి మయా ఛందాంసి గురవోఽగ్నయః ।
మానితా నిర్వ్యలీకేన గృహీతం చానుశాసనమ్ ॥
భారతవ్యపదేశేన హ్యామ్నాయార్థశ్చ దర్శితః ।
దృశ్యతే యత్ర ధర్మాది స్త్రీశూద్రాదిభి రప్యుత ॥
అథాపి బత మే దైహ్యో హ్యాత్మా చైవాత్మనా విభుః ।
అసంపన్న ఇవాభాతి బ్రహ్మవర్చస్యసత్తమః ॥"

వ్యా. దైహ్యః- దేహే భవః ఆత్మా- జీవః వస్తుతో విభుః పరి పూర్ణఏవ ఆత్మనా స్వేన రూపేణాసంపన్నః తాదాత్మ్య మప్రాప్త ఇవాభాతి. బ్రహ్మవర్చసం వేదశ్రవణాధ్యాపనోత్కర్షజం తేజః తత్ర సాధవః బ్రహ్మవర్చస్యాః తేషు సత్తమః అతిశ్రేష్ఠోఽపి.

(2 స్కంధము. అ. 1.) శుకః—

'ఇదం భాగవతం నామ పురాణం బ్రహ్మసమ్మితమ్ ।
అధీతవాన్ ద్వాపరాదౌ పితుర్ద్వైపాయనాదహమ్ ॥'

వ్యా- బ్రహ్మసమ్మితం- సర్వవేదతుల్యం; ... కుత స్త్వయా ప్రాప్తం తత్రాహ- అధీతవా నితి, కదా ద్వాపరాదౌ, ద్వాపర ఆదిర్యస్య కాలస్య తస్మిన్ ద్వాపరాన్త ఇత్యర్థః, తదనుసమకాలే వ్యాసావతారాత్.

ద్వాపరయుగాంతమందు వ్యాసమహర్షి యావిర్భవించెను. వేద విభాగాదికార్యములు చేసి భారతము రచించెను కర్తవ్యాంతర మున్నట్లు ఏకాగ్రత కలుగకుండుటచే సరస్వతీనదీతీరమున గూర్చుండి వితర్కించుకొనుటలో నిట్టి లోకోపకారకార్యములు చేసియున్నను ఏకాగ్రత కలుగకుండెనే యని చింతించుచుండ నారదు డేతెంచి భాగవతము రచింపవలసిన దని యుపదేశింప నట్లే యని భాగవతము రచించెను. దానిని శుకయోగి ద్వాపరయుగాంతమం దధ్యయనము చేసెను. అని భావము.

ఈభాగవతము ద్వాపరాంతమందు రచింపబడినట్లు కంఠోక్తిగా జెప్పబడుటచే దానికి పూర్వము రచింపబడిన మహాభారతముకూడ ద్వాపరాంతమందే రచింపబడినట్లు తేలుచున్నది.

భారతము రచించియే వ్యాసమహర్షి భాగవతము రచించె నని వీరరాఘవీయవ్యాఖ్యానమునందు చెప్పబడినది. చూడుడు—

'తత్ర భవా న్పారాశర్య స్సత్యవత్యాం భగవదంశేనావతీర్ణో బాదరాయణః ... పంచమవేదత్వేన ప్రసిద్ధం శ్రీమహాభారతాఖ్య మితిహాసం నిర్మాయ ప్రాధాన్యేన వేదాన్తార్థోపబృంహణాత్మకం శ్రీమద్భాగవతాఖ్యం పురాణరత్నం చికీర్షు స్తావ

దిష్టదేవతోపాసనాత్మకం మంగళ మాచరతి ప్రథమశ్లోకేన.'

మ. భా. చ. కారులుకూడ 'భారతము వ్రాసి వ్యాసుడే చింతించి నారదోపదేశముచే భాగవతము రచించియుండెను'' (పు. 294) అని వ్రాసిరి. కాని వీరు 14-10-46 గోలకొండపత్రికలో నిట్లువ్రాసిరి.

> "నేను భాగవతము వ్యాసకృతముగానే కాన్పించుచున్నదనుట ...కల్గెను. ఇటీవల ... హరివంశభాగవతవిష్ణుపురాణాదులను సంస్కృతవాఙ్మయచరిత్రలను చదువగా నేను తొలుత వ్రాసిన యంశములు పొరపాటని భావించితిని ... భాగవతము వ్యాసకృతముకాక బోపదేవుడు అను నాతడు రచించి వ్యాసుని పేరు పెట్టె నని పెద్దవాదము"

దీనినిబట్టి వీరు తమకు పొరపా ట్లున్నవని భావించుచున్నవారే యని తేలినది. భాగవతము వ్యాసకర్తృకమే యని ప్రమాణము లుద్ఘోషించుచున్నవి—

భాగవతము— స్క॥ 1. అ॥ 3—

"ఉత్తమశ్లోకచరితం చకార భగవా నృషిః ।
నిశ్శ్రేయసాయ లోకస్య ధన్యం స్వస్త్యయనం మహత్ ॥
త దిదం గ్రాహయామాస సుత మాత్మవిదాం వరం ।
అనర్థోపశమం సాక్షా ద్భక్తియోగ మధోక్షజే ॥
లోకస్యాజానతో వ్యాస శ్చక్రే సాత్వతసంహితామ్ ॥"

ద్వితీయస్కంధము— అ॥ 1—

"ఇదం భాగవతం నామ పురాణం బ్రహ్మసమ్మితమ్ ।
అధీతవా న్ద్వాపరాదౌ పితు ర్ద్వైపాయనా దహమ్ ॥"

నవమస్కంధము— అ॥ 22—

"యస్యాం పరాశరా త్సాక్షా దవతీర్ణో హరేః కలా ।

వేదశాస్త్ర మునిః కృష్ణో యతో హి మద మన్యగామ్ ।
హిత్వా స్వశిష్యాన్ పైలాదీన్ భగవాన్ బాదరాయణః ।
మహ్యం పుత్రాయ శాంతాయ పరం గుహ్య మిదం జగౌ ॥"

స్కాందము—

"పరీక్షి చ్ఛుకసంవాదో యోఽజనో వ్యాసేన వర్ణితః ।
గ్రంథోఽష్టాదశసాహస్రో సోఽయం భాగవతాభిధః ॥"

నారదీయము—

"మరీచే శృణు వక్ష్యామి వేదవ్యాసేన యత్కృతమ్ ।
శ్రీమద్భాగవతం నామ పురాణం వేదసమ్మితమ్ ॥"

ఇ ట్లనేకప్రమాణములు శ్రీమద్భాగవతము వ్యాసకృతమే యని యుద్ఘోషించుచుండ బోపదేవకృత మను వాదము నిరాధారము.

బోపదేవుడు వ్రాసి, వ్యాసుని పేరు పెట్టెనట. ఆహా! భాగవతములో, స్కాందములో, నారదీయపురాణములో వ్యాసుని పేరు బోపదేవుడే పెట్టెనా? బోపదేవుడు వ్రాసిన భాగవతమును వ్యాసునియొద్ద శుకయోగి ద్వాపరయుగాంతమున జదువుకొనెనా? స్పష్టముగా జెప్పబడిన గ్రంథకారుని పేరును తిరస్కరించి మరియొకని పేరు పెట్టుట కుపక్రమించిన యెడల నేగ్రంథమందు పేరును బట్టి గ్రంథకారుని నిర్ణయింప వీలిచ్చును?

ఇంతకును శ్రీభాగవతముయొక్క పూజ్యత యెట్టిదో, అందలి విషయవిన్యాసవిశేషము లెట్టివో, దానిని పరమప్రమాణముగా భావించెడి విద్వత్పుంగవులు, మతాచార్యులు, వ్యాఖ్యాతలు ఎట్టివారో, ఏమాత్రము తెలియనిదోషమే యిట్టి వాదమునకు మూలము.

ఈ వాదమును గూర్చి 'వంశీధరీయవ్యాఖ్యాన' ప్రస్తావనలో నిట్లు సమాధానము చెప్పబడినది—

“నను భాగవతం న వ్యాసదేవకృతం, కింతు బోపదేవాదిభిః కృతం స్యా దితి ప్రాయః పుష్కలా శ్శంకా భవంతి। త దేత దత్ర సమాధానకదంబక మవధేయమ్— బోపదేవేన భాగవతం యది కృతం తర్హి :వ్యాసనామ సమాప్తౌ కి మితి లిఖితం? గ్రంథకర్తు ర్నామ్ని యది సందేహ స్తర్హి మహాభాష్యాదిగ్రంథేష్వపి సందేహో దుర్వారః।

కించ బోపదేవా త్ప్రాగుత్పన్నై శ్చిత్సుఖాచార్యైః భాగవతే టీకా కృతా। విజయధ్వజేనాపి భాగవతే టీకా కృతా। తత్రాదౌ, అష్టౌ టీకా అవలోక్య ఇత్యుక్తమ్— 'హనుమట్టీకాం, శంకరాచార్యటీకాం దృష్ట్వా' ఇతి వర్ణితమ్। త త్కథం సంగచ్ఛేతః శంకరాచార్యాణాం సప్తశతసంవత్సరాణాం వ్యతీతౌ బోపదేవస్య పంచశతీ వ్యతీ తేతి రామాశ్రమేణ లిఖితమ్।

అన్య చ్చ భట్టోజీదీక్షితై ర్బృహుపక్రాకారై ర్భాగవతం స్తుతమ్। శివతత్త్వవివేకాదౌ సమ్మతిత్వేన గృహీతం, మధుసూదనసరస్వతీభిః భక్తిరసాయనగ్రంథే భాగవతం వ్యాఖ్యాతం। విద్యారణ్యగురుభి రపి సూతసంహితాదిటీకాదౌ భాగవతం సమ్మతిత్వేన గృహీతం। శంకరాచార్యై ర్గోవిందాష్టకే 'మృత్స్నామత్సీ' త్యాద్యుక్తం, తచ్చ భాగవతా దన్యత్ర నాస్తి, ఏవ మేకనాథప్రభృతిభిః ప్రాకృతగ్రంథకారై రపి స్వీకృతం। ఏత దధికః కో వా పండితః యో భాగవతం నిన్దేత్ ?

కించ భాగవతం వామమార్గిణో నిన్దంతి। తే నిన్దంతునామ! తేషా మపి భాగవతే నిందితత్వాత్। చోరా శ్చంద్రమివ, ఉపపతయో

ముఖ్యపతి మివ, పాఖండినో వేదమివ, చైద్యః కృష్ణమివ, రజకో రామ మివ, గతశ్రీ ర్గణక మివ, గతాయు శ్చికిత్సక మివ, ఉభయ వర్జితో బ్రాహ్మణ మివ తాదృశా స్సర్వపురుషార్థభ్రష్టా నిందంతు భాగవతం న నః కించిచ్ఛిద్యతే !

కించ మహాభాగవత మేవ సర్వపురాణప్రసిద్ధ మితి దామోదర శాస్త్రిభి రపి నిర్ణీతం ! త ద్యథా— "అష్టాదశపురాణానాం కర్తా సత్యవతీసుతః ॥" ఇతి !

ఇది యిట్లుండగా మ. భా. చ. కారులు చూచితి మని చెప్పిన సంస్కృతవాఙ్మయచరిత్రములో నేమని యున్నదో చూడుడు!

భాగవతకర్తృనిర్ణయము— (పు. 69)

"భాగవతపురాణమహాత్మ్యము బహువిధముల గరుడ, మత్స్య స్కందపురాణములు ప్రశంశించియున్న మాట యటుండ క్రీ. శ. ఎని మిదవశతాబ్దికడపట నున్న శంకరభగవత్పాదులు భాగవతమునకు వ్యాఖ్య రచించి యున్నారని దీనికి ద్వైతవ్యాఖ్య రచించిన విజయధ్వజాచార్యులు చెప్పుచుండ నేటికి ఆరువందల యేండ్ల క్రిందటి బోపదేవుడు భాగవతము రచించియుండె ననుటకంటె నసంగతమైన మాట వేరుండునా?"

కావున బహువిధముల హరివంశవిష్ణుపురాణముల ననుసరించిన యిది కొన్ని యితరపురాణములవలె ప్రాచీనమే కాని మొన్నమొన్నటిది కాదని విశ్వసింపవచ్చును. ఇట్లున్న సంస్కృతవాఙ్మయచరిత్రను చూచి మ. భా. చ. కారులు భాగవతము బోపదేవకృతమే యని వ్రాసినపుడు వారి నేమనవలసియున్నది?

ఇంతవరకు భారతరచనాకాలనిర్ణయమునకై భాగవతరచనా

కాలపరీక్షణముచేయుచుండ ప్రసంగవశమున భాగవతముబోపదేవకృత మను వాదము పొడసూపి దానిని నిరసించుటచే భాగవతము వ్యాస కర్తృకమేయని స్థిరపడినది. అట్టిభాగవతమును వ్యాసమహర్షి ద్వాప రాంతమందు రచించె ననియు పూర్వోక్తవచనములచేత నిశ్చితమైనది. ఇటుపై నొక శంక కలుగుచున్నది—

వ్యాసమహర్షిచే ద్వాపరమందు రచింపబడిన భాగవతము శుక పరీక్షిత్సంవాదసూతశౌనకసంవాదములతో ఘటితమై యున్నది. ఆపరీ క్షిత్తునకు శుకయోగి భాగవత ముపదేశించుట—

ఆకృష్ణనిర్గమాత్ త్రింశ ద్వర్షాధికగతే కలౌ ।
నవమీతో నభస్యేచ కథారంభం శుకోఽకరోత్ ॥

వ్యా—ఆకృష్ణనిర్గమాత్=కృష్ణస్య స్వధామగమనం మర్యాదీకృత్య; త్రింశద్వర్షాధికగతే=త్రింశద్వర్షేభ్యః అధికం కాలం గతః। తథా భూతే కలౌ సతి నభస్యే=భాద్రపదే మాసే; నవమీతః కథా రంభం శుకః అకరోత్=కృతవాన్ ॥

అను భాగవతమాహాత్మ్యములోని వచనమునుబట్టి కలియుగ ప్రవేశోత్తరము 30సంవత్సరములు గడచిన తరువాత జరిగెను. ఇట్టి స్థితిలో ముం దెప్పుడో జరుగబోవు విషయమును వ్యాసమహర్షి వెను కనే వ్రాసియుంచె ననియు, దానిని శుకయోగిచే జదివించె ననియు చెప్పుట స్వభావవిరుద్ధము కాదా? అనిపించును.

ఇది మనుష్యస్వభావమునకు విరుద్ధమే కాని, మహర్షిస్వభా వమునకు విరుద్ధము కాదు. త్రికాలజ్ఞానసంపన్నులగు ఋషులు మను ష్యులకంటె మహామహిమకలవారు. వారిస్వభావమును మనుష్యజాతి స్వభావముతో పోల్చరాదు. చూడుడు!

యోగదర్శనము—4-33—

"మనుష్యజాతి శ్శ్రేయసీ న వా శ్రేయసీ త్యేవం పరిపృష్టే విభజ్య వచనీయః ప్రశ్నః పశూ నధికృత్య శ్రేయసీ దేవా నృషీ నధికృత్య నేతి ॥

అనగా మనుష్యజాతి గొప్పది యగునా కాదా? అని ప్రశ్నించి నపుడు పశువులకంటె గొప్పది. దేవతలకంటెను ఋషులకంటెను కొద్దిది యనియే సమాధాన మని భావము.

మనకు శంకలు కలిగినపుడు శాస్త్రములు చూచియో శాస్త్రజ్ఞుల నడిగియో తొలగించుకొనవలెను కనుక భాగవతరచనావిషయమైన శంకను కూలంకషజ్ఞానముకల వ్యాఖ్యాతలు ఏమని పరిహరించి యుండిరో చూతము—

"నిగమకల్పతరో ర్గళితం ఫలం శుకముఖా దమృతద్రవసంయుతమ్" శ్రీధరీయమ్—ఏతచ్చ భవిష్యదపి భూతవ న్నిర్దిష్టమ్. అనాగతాఖ్యానేనై వాస్య శాస్త్రస్య ప్రవృత్తేః ॥

వీరరాఘవీయమ్—

యద్య ప్యేత త్ప్రబన్ధనిర్మాణోపక్రమదశాయా మస్య శుకముఖాస్వాదితత్వం న విద్యతే, తథాపి భవిష్య దభిప్రాయేణ త్రైకాలజ్ఞస్య నిర్మాతు రేవ ముక్తిః ॥

తదేవ మనుస్మృతిత్రివిధమంగళః... భగవాన్ బాదరాయణః త్రైకాల్యజ్ఞః అస్య చికీర్షితస్య వేదాన్తార్థోపబృంహణాత్మకస్య పురాణస్య పరీక్షిచ్ఛౌనకశుకసూతాదిప్రష్టృప్రతివక్తృప్రశ్నోత్తరముఖేన భావినీం ప్రవృత్తి మాలోచ్య తత్ర తేషాం ప్రశ్నోత్తరరూపాన్ శ్లోకాన్ స్వయమేవ తత్ర తత్ర నిర్మిత్సుః

తావ త్తదుపోద్ఘాతరూపేఽస్మిన్ ప్రథమస్కన్ధే ప్రథమప్రశ్నః
పరీక్షితః ప్రతివక్తుశ్శుకస్య చైకత్ర సమావేశం ప్రతివక్తుశ్శు
కస్య సమాగమం పరీక్షితః ప్రష్టుప్రశ్నోద్యోగహేతుం ప్రా
యోపవేశం తన్నిమిత్తవిప్రశాపంచ వివక్షుః ప్రాయోపవేశా
త్ప్రాక్తనం జన్మావధికం పారీక్షితం వృత్తాంతం తతః ప్రాక్త
నం తత్పిత్రాదివృత్తాన్తం తథైవ తత్ప్రబన్ధకర్తుః స్వస్యైతన్ని
ర్మాణనిమిత్తదర్శనసమాగతదేవర్షేశ్చ సంవాదం తదాజ్ఞయైత
త్ప్రబన్ధనిర్మాణం చ శౌనకసూతప్రశ్నోత్తరముఖేన వివక్షు
స్తావచ్ఛౌనకాదిప్రశ్నప్రకారం వక్తుం తదుపోద్ఘాత మాహ-
నైమిశఇతి॥ అత్ర కేచిత్ శౌనకాదిప్రశ్నాదిరూపాశ్శ్లోకా స్త
దర్వాచీనైః నిర్మాయాత్ర తత్రతత్ర నిబద్ధాః పరీక్షిదాది
ప్రశ్నాదిరూపాస్తు సూతేనేతి వదన్తి

తదసారమ్ త్రైకాల్యజ్ఞస్య ప్రబన్ధప్రబన్ధురేవ తన్నిర్మాణోపపత్తేః
నహి సద్విద్యానన్దవల్లీప్రతర్దనవిద్యాదిషు 'శ్వేతకేతు ర్హారు
ణేయ ఆసతగ్ం హ పితోవాచ శ్వేతకేతో', 'భృగుర్వై వా
రుణిః వరుణం పితర ముపససార' 'ప్రతర్దనో హ వై దైవో
దాసి రిన్ద్రస్య ప్రియం ధామోజగామ'

ఇత్యాదీనాం ప్రశ్నప్రతివచనాదిరూపాణాం శ్రౌతవచసా మా
ధునికత్వం వక్తుం యుక్తం, నను వేదే కర్తురభావాత్ స్వయ
మేవ వేదః ప్రశ్నోత్తరరూపేణ ప్రతిపిపాదయిషితా నర్థాన్
ప్రతిపాదయతి. అత్ర తు పౌరుషేయేఽ న్యకర్తృకాణా మపి
వచసాం సందర్భ స్తత్ర తత్ర నదోషావహా ఇతిచేన్న। ఏవమపి
కృత్స్నప్రబన్ధ స్యైకకర్తృత్వాసిద్ధేః కృత్స్నస్య పురాణప్రపం
చస్య ప్రశ్నోత్తరరూపత్వేన కాని గ్రన్థకర్తు ర్వచాంసి కాని
చేతరేషా మితి విభాగ స్యాశక్యత్వాచ్చ తస్మా ద్యథోక్తమేవ
న్యాయ్యమ్॥

ఈవ్యాఖ్యానముల సారాంశము—

ఈభాగవతగ్రంథనిర్మాణకాలమునకుపూర్వము శుకోపదేశము పరీక్షిత్తునకు జరిగియుండ లేదు. అయినను జరుగబోవువిషయముతోడనే యీగ్రంథము మహర్షివలన ప్రవృత్తమైనది. త్రైకాలజ్ఞాననిధియగు బాదరాయణు డనబడు వ్యాసభగవానుడు పరీక్షిచ్ఛుకయోగుల యొక్కయు, శౌనకసూతుల యొక్కయు, ప్రశ్నప్రతివచనముఖముననే భవిష్యద్వృత్తాంతమును గ్రహించి ప్రశ్నోత్తరరూపశ్లోకములను స్వయముగా రచించి ఉపోద్ఘాతరూపమైన పూర్వగాథను ప్రతిపాదించియుండెను. కొంద రిచ్చట శౌనకాదిప్రశ్నోత్తరరూపశ్లోకములు నవీనులచే రచింపబడి అచ్చటచ్చట జేర్పబడిన వనియు పరీక్షిదాదిప్రశ్నోత్తరశ్లోకములు సూతునిచే జేర్పబడినవనియు చెప్పుచున్నారు. ఆమాట నిస్సారము. అట్లైన యెడల యావద్గ్రంథమునకు సుప్రసిద్ధమైన యేకకర్తృత్వప్రతీతికి హాని కలుగును. యావద్గ్రంథము ప్రశ్నప్రతివచనసరణి కలిగియే యుండుట వలన నేవి గ్రంథకారునివచనములో ఏవి యితరుల వచనములో నిర్ణయింప శక్యముకూడ కాదు. కనుక యావద్గ్రంథము వ్యాసరచిత మనుటయే న్యాయము. అని.

దీనిని బట్టి భవిష్యదాఖ్యానముతోడనే భాగవతము ద్వాపరాంతమందు వ్యాసమహర్షి రచించియుండె ననుట విద్వన్మార్గ మని తేలినది. దీని నిటుంచి మ. భా. చ. కారులు భాగవతము వ్యాసకృతము కాద నుచు దానికి కారణమును గోలకొండపత్రికలో వ్రాసినంమున దానిని జూతము—

"పరీక్షిత్తునకు భాగవతాంశముల జెప్పిన శ్రీశుకులవారు పరీక్షిత్తు పుట్టుకపూర్వమె దివంగతు డయ్యె నని మహాభారతమున... కలదు. అట్టి శ్రీశుకుల నిర్యాణమునకు వ్యాసులవారు విచారించు

చుండగా శివుడు వచ్చి వ్యాసులవారి నోదార్చె ననియు ఈయంశ మును భీష్ముడు ధర్మరాజుతో జెప్పె ననియు"

ఈవార్తవలన శుకుడు పూర్వమే నిర్యాణమును పొందినపుడు మరల పరీక్షిత్తుదగ్గరకు వచ్చుట, భాగవతము చెప్పుట అసంభవము కనుక భాగవతము వ్యాసకృతము కాదని ప్రతివాదులు తెల్పిరి. వారి కొకింత చెప్పవలెను.

శుకయోగి కప్పుడు దేహత్యాగము కాలేదు. దేహముతోడనే యోగసిద్ధినిబట్టి యదృశ్యు డయ్యెను. భారతము చూడుడు—

"లోకేషు సర్వభూతాని ప్రవిశ్యాయం స సంశయః ।
పశ్యన్తు యోగవీర్యం మే సర్వే దేవా స్సహర్షిభిః ॥
అన్తర్హితః ప్రభావన్తు దర్శయిత్వా శుక స్తదా ।
గుణాన్ సంత్యజ్య శబ్దాదీన్ పద మభ్యగమ త్పరమ్ ॥
మహిమానంతు తం దృష్ట్వా పుత్ర స్యామిత తేజసః ।
నిషసాద గిరిప్రస్థే పుత్ర మేవానుచిన్తయన్ ॥
పినాకహస్తో భగవా నభ్యాగచ్ఛత శంకరః ।
త మువాచ మహాదేవ స్సాంత్వపూర్వ మిదం వచః ॥
అగ్నే ర్భూమే రపాం వాయో రంతరిక్షస్య చైవ హ ।
వీర్యేణ సదృశః పుత్రః పురా మత్త స్త్వయా వృతః ॥
స గతిం పరమాం ప్రాప్తో దుష్ప్రాపా మజితేన్ద్రియైః ।
దైవతై రపి విప్రర్షే తం త్వం కి మనుశోచసి ॥
ఛాయాం స్వపుత్ర సదృశీం సర్వతోఽనపగాం సదా ।
ద్రక్ష్యసే త్వం చ లోకేఽస్మిన్ మత్ప్రసాదా న్మహామునే ।"

ఈవచనములు యోగప్రభావముచే సర్వభూతములయందు ప్రవేశింతు నని యాప్రభావము జూపి యంతర్హితుడైన శుకుని మహి

మను జూచి నాపుత్రుని యెడబాటు సహింపలేక చింతించుచుండిన వ్యాసునకు శంకరుడు దర్శనమిచ్చి నీవు పంచభూతముల ప్రభావము కల పుత్రుని కోరగా నట్టివాడే జన్మించి యితరుల కప్రాప్యమైన పరమ గతిని బొందెను. నీకాతని ఛాయ అవినాభావముగా గోచరించు చుండును. అని యనుగ్రహించెను. అని చెప్పుచున్నవి.

ఈవిషయమునే భాగవతమున కాదియందున్న "యం ప్రవ్రజన్త మనుపేత మపేతకృత్యం ద్వైపాయనో విరహకాతర ఆజుహావ పుత్రేతి" అనుశ్లోకము ఈశ్లోకార్థమునే "సముడై యెవ్వాడు ముక్తకర్మచయుడై సంన్యాసియై యొంటె బోవ" అను ఆంధ్రభాగవతపద్యము వెల్లడి చేయుచున్నది

శుకయోగి పరీక్షిన్నరేంద్రుడు ప్రాయోపవేశము నొంది మహర్షిగణపరివేష్టితుడై యున్నపుడు దైవికముగా మనోహరరూపముతో షోడశవర్షవయస్కుడై యచ్చటికి వచ్చెను చూడుడు—

"తత్రాభవ ద్భగవాన్ వ్యాసపుత్రో యదృచ్ఛయా గా మటమానో౽నపేక్షః । అలక్ష్యలింగో నిజలాభతుష్టో వృత స్త్రీబాలైరవధూతవేషః ॥"

ఇత్యాదిశ్లోకములలో శుకయోగి రూపవిశేషము వర్ణింపబడి యున్నది.

అట్లు వచ్చిన శుకయోగి పరీక్షిత్తుతో నిట్లనియె—

"ప్రాయేణ మునయో రాజ న్నివృత్తా విధిషేధతః ।
నైర్గుణ్యస్థా రమన్తే స్మ గుణానుకథనే హరేః ॥
ఇదం భాగవతం నామ పురాణం బ్రహ్మసమ్మితమ్ ।
అధీతవా న్ద్వాపరాదౌ పితు ర్ద్వైపాయనా దహమ్ ॥

పరినిష్ఠితోఽపి నైర్గుణ్య ఉత్తమశ్లోకలీలయా ।
గృహీతచేతా రాజర్షే ఆఖ్యానం య దధీతవాన్ ।
త దహం తేభిధాస్యామి మహాపౌరుషికో భవాన్ ."

బ్రహ్మనిష్ఠులైన మునులు కూడ శ్రీహరిలీలలను కీర్తించుటలో నానందించుచుందురు. నేను జన్మసిద్ధమైన బ్రహ్మనిష్ఠకలవాడనై యుండియు హరిలీలామాధుర్యపారవశ్యమున ద్వాపరాంతమందు తండ్రియొద్దనే నధ్యయనము చేసియున్న భాగవతమును నీకు జెప్పెదను. అని.

కనుక ప్రతివాదులు యోగసిద్ధికలిగి శుకయోగి యసంగుడై యూర్ధ్వలోకసంచారముచేసెనుకాని వెనుకనే విదేహకైవల్యము నొందలేదని తెలిసికొందురు గాక.

ఇక ప్రకృతమునకు వత్తము. మహాభారతము రచించిన తరువాత వ్యాసమహర్షిచే రచింపబడిన భాగవతము ద్వాపరాంతమందు శుకయోగిచే నధ్యయనము చేయబడినట్లు కంఠోక్తిగా జెప్పబడినందున ద్వాపరయుగాంతమందే భారతరచన జరిగెను. ప్రమాణాంతరము కూడగలదు.

స్కాందము. ప్రభాసఖండము. అ. 2—

'అష్టాదశపురాణాని కృత్వా సత్యవతీసుతః ।
భారతాఖ్యాన మకరోద్వేదార్థై రుపబృంహితమ్ ॥
లక్షేణైకేన తత్ప్రోక్తం ద్వాపరాన్తే మహాత్మనా ।'

ఈప్రమాణము స్పష్టముగా ద్వాపరాంతమందు మహాభారత రచన జరిగినదని చెప్పుచున్నది. ఇట్లు రచింపబడిన యీమహాభారతముకూడ ముందు జరుగబోవు జనమేజయసర్పసత్రమున వైశంపాయనుడు శౌనకసత్రయాగమున సౌతి యుపదేశించిన విధమున భవిష్య

ద్వృత్తాంతఘటితమై శ్రీమద్భాగవతమువలెనే ప్రవృత్తమైనది. దేవీభాగవతరచనకూడ నీవిధముగానే యున్నది. అందు శుకునకు దేవీభాగవతోపదేశము చేయు సందర్భమున జనమేజయున కిది యుపదేశింపబడినదని చెప్పబడినదట. ఈ విషయమై నీలకంఠీయవ్యాఖ్యానములో శంకా సమాధానము లిట్లున్నవి— స్కం. 2. అ 6. పు. 8.

> “ననుశుకాయ భాగవతోపదేశసమయే జనమేజయోత్పత్త్యభావేన జనమేజయాయోపదిష్టం భాగవతమితి కథా శుకోపదిష్టభాగవతేఽసంగతేతి చేన్న. వ్యాసస్య సర్వజ్ఞత్వేన జనమేజయం ప్రత్యేవం వక్తాస్మీత్యభిప్రాయేణ పూర్వమేవ గ్రన్థం భవిష్యాఖ్యానఘటితం కృత్వా శుకాయోపదిదేశేతి కల్పనాత్” అనగా శుకునకు భాగవతముపదేశించు కాలమున జనమేజయోత్పత్తియే లేనపుడు శుకోపదిష్టభాగవతములో జనమేజయున కిది యుపదేశింపబడినదను కథ యెట్లు సరిపడును? అని శంకింపరాదు వ్యాసమహర్షి సర్వజ్ఞుడగుటచే జనమేజయున కీవిధముగా చెప్పగలననే యభిప్రాయముతో భవిష్యాఖ్యానఘటితమైన గ్రంథమును ముందుగా రచించి శుకున కుపదేశించె నని యనుకొనవచ్చును అని భావము.

ఇట్లే మహాభారతవిషయములో గూడ “వేదానధ్యాపయామాస మహాభారతపంచమాన్ । సుమన్తుం, జైమినిం, పైలం, ...శుకం చైవ స్వమాత్మజమ్” అని యున్నందున శుకప్రభృతులు వైశంపాయనుడు మహాభారతము నధ్యయనము చేయు కాలమునకు జనమేజయోత్పత్తి లేదుకనుక జనమేజయునకు వైశంపాయనుడు చెప్పినట్లు భవిష్యాఖ్యానఘటితముగనే మహర్షి రచించియుండె నని స్పష్టమగుచున్నది.

పురాణములు ముందెప్పుడో జరిగెడి గాథలను కూడ చెప్పునా?

అను సంశయమును వ్యాసభగవానుడే తీర్చెను- కాశీఖండములో, అగస్త్యునకు కుమారస్వామి ద్రౌపదాదితోపాఖ్యానము చెప్పుచు ద్రౌపదిచే నాదిత్యుడు ఆరాధింపబడినట్లు చెప్పెనను సంగతి సూతుడు వ్యాసునివలన విని యిట్లు శంకించెను—— అ. 49.

'పారాశర్యమునే! వ్యాస! కుమారః కుంభజన్మనే ।
యదాఽవద త్కథా మేతాం తదా క్వ దుృపదాత్మజా ॥'

వ్యాసః——
"పురాణసంహితా సూత! బ్రూతే త్రైకాలికీం కథామ్ ।
సందేహో నాత్ర కర్తవ్యో యత స్తద్గోచరోఖిలమ్ ॥

అనగా 'మహర్షీ! కుమారస్వామి కుంభసంభవునకు ఈ కథ నుపదేశించునాటికి ద్రౌపది యేది?' అను ప్రశ్న విని, సూతా! పురాణసంహిత త్రైకాలికకథలను చెప్పును. దానికి గోచరింపని విషయము లేదు. సందేహపడరాదు' అని వ్యాసమహర్షి చెప్పెను.

కనుక పురాణములు త్రికాలవృత్తాంతబోధకములు. ఆపురాణకర్తయే యీమహాభారతకర్త.

మఱియు ఋషులు అగతానాగతవిషయములను ఆర్షదృష్టిచే గ్రహింతురు. వారి వాక్కులను త్రోసివేయరాదు.' అని భర్తృహరి చెప్పుచుండెను. చూడుడు!

వాక్యపదీయము, బ్రహ్మకాండము——
"ఆవిర్భూతప్రకాశానా మనుపప్లుతచేతసామ్ ।
అతీతానాగతజ్ఞానం ప్రత్యక్షా న్న విశిష్యతే ॥

వ్యా॥ న ఉపప్లుతాని=రజస్తమోభి రాక్రాంతాని చేతాంసి యేషాం

తేషా మనుపప్లుతచేతసాం । తపసా క్షీణకల్మషాణాం, అత ఏవ ఆవిర్భూతః=ఆవరణరహితః; ప్రకాశో=జ్ఞానం యేషాం తేషాం... నిరావరణఖ్యాతీనాం యోగినాం య దతీతానాగతజ్ఞానం జాయతే తత్=ప్రత్యక్షాత్; అస్మదాదిప్రత్యక్షాత్=న విశిష్యతే న భిద్యతే, న విలక్షణ మితి యావత్ ।

"అతీన్ద్రియా న సంవేద్యాః పశ్యన్త్యార్షేణ చక్షుషా ।
యే భావాః వచనం తేషాం నానుమానేన బాధ్యతే ॥"

వ్యా॥ అతీన్ద్రియాః=ఇంద్రియై రగ్రాహ్యాః; అతఏవాసంవేద్యాః=ప్రత్యక్షపూర్వకై రనుమానాదిభి రప్యగ్రాహ్యాః; భావాః యే ఋషయః ఆర్షేణ= వ్యావహారికా దన్యేన; అలౌకికసమాధిరూపతపోలబ్ధేన చక్షుషా=చక్షుస్సదృశేన యోగజధర్మేణ పశ్యంతి తేషాం వచనం అనుమానేన అవ్యవస్థితేన అతీంద్రియార్థే ప్రవర్తితు మశక్తేన చ న బాధ్యత ఇత్యర్థః ॥

అనగా తపస్సుచే క్షీణించిన చిత్తదోషములు కలిగి అనావృత జ్ఞానసంపన్నులైన యోగులకు గలుగు అతీతానాగతజ్ఞానము అస్మదాదిప్రత్యక్షము వంటిదే. ఏఋషులు అతీంద్రియపదార్థములను యోగశక్తిరూపమైన ఆర్షజ్ఞానముచే గ్రహించుచుండిరో వారి వాక్కులు అవ్యవస్థితములైనట్టియు, నతీంద్రియపదార్థముల యెడ నుపయోగింపనట్టియు నూహలచే బాధితములు కానేరవు. అని భావము.

దీనిచే నార్ష వచనములను అవ్యవస్థితములగు మన యూహలచే త్రోసివేయరాదని బోధింపబడినది.

ఈ యార్షజ్ఞానమును గూర్చి వైశేషిక దర్శన మిట్లు చెప్పుచున్నది—

సూ॥ "ఆర్షం సిద్ధదర్శనం చ ధర్మేభ్యః" (354)

ప్రశస్తపాదభాష్యమ్—

ఆమ్నాయవిధాతౄణా మృషీణా మతీతానాగతవర్తమానే ష్వతీంద్రియే ష్వర్థేషు ధర్మాదిషు గ్రంథోపనిబద్ధే ష్వనుపనిబద్ధేషు ఆత్మమనసో స్సంయోగా ద్ధర్మవిశేషాచ్చ యత్ ప్రాతిభమ్। (ఇన్ద్రియలింగాద్యభావే య దర్థభానం సా ప్రతిభా। సైవచ ప్రాతిభ మిత్యుచ్యతే— ఆర్షాపరపర్యాయమ్। భాష్యవివరణమ్) యథార్థనివేదనం జ్ఞానముత్పద్యతే తదార్ష మిత్యాచక్షతే। తత్తు ప్రస్తారేణ (బాహుల్యేన) దేవర్షీణాం కదాచి దేవ లౌకికానాం యథా కన్యకా బ్రవీతి 'శ్వో మే భ్రాతాఽఽగన్తేతి హృదయం మే కథయతీతి"

అనగా ఋషులకు అతీంద్రియపదార్థములవిషయమై ఆత్మమన స్సంయోగమువలన ధర్మాతిశయమును బట్టి కలిగెడి యథార్థజ్ఞానము ప్రాతిభ మనియును, ఆర్ష మనియును చెప్పబడును. అది ఋషులకు, దేవతలకు బహుళముగా నుండును లౌకికముగా క్వాచిత్కమై యుండును. కనుకనే 'రేపు నా సోదరుడు వచ్చు నని నా హృదయము చెప్పుచున్నది' అని కన్యక చెప్పును. ఈప్రమాణములు చూడగా ఋషులు మనవంటివారు కారనియు, మనకు అస్వాభావికమైనది ఋషులకు స్వాభావికమే అగు ననియు, త్రైకాలికజ్ఞానము వారికి తపఃప్రభావమున కల దనియు స్పష్టమగుచున్నది.

మన వేదవ్యాసమహర్షి తానఖండతపస్సు చేసి త్రైకాలికజ్ఞానమును పొందినట్లు తన శిష్యులకు జెప్పెను. చూడుడు!

శాంతిపర్వము— అ॥ 340—

"పరాశరసుత శ్శ్రీమాన్ వ్యాసో వాక్య మథాబ్రవీత్।
మయా హి సుమహత్తప్తం తపః పరమదారుణమ్॥"

"భూతం భవ్యం భవిష్యంచ జానీయా మితి సత్తమాః ।
తస్య మే తత్తపసో నిగృహీతేన్ద్రియస్యచ ॥
నారాయణప్రసాదేన క్షీరోద స్యానుకూలతః ।
త్రైకాలిక మిదం జ్ఞానం ప్రాదుర్భూతం యథేప్సితమ్ ।
తచ్ఛృణుధ్వం యథాన్యాయం వక్ష్యే సంశయ ముత్తమమ్ ।
యథావృత్తంహి కల్పాదౌ దృష్టం మే జ్ఞానచక్షుషా ॥

అనగా నేను భూతభవిష్యద్వర్తమానవృత్తాంతములను తెలిసికొనుటకై దారుణతపస్సు చేయగా నారాయణానుగ్రహమువలన నీత్రైకాలికజ్ఞానము కోరినట్లు ప్రాప్తించినది. కల్పాదియందేమి జరిగినదో దివ్యదృష్టికి గోచరించినది. చెప్పెదను వినుడు, అనిభావము. కనుకనే "అయం సాధో న్మహాయోగీ వ్యాస స్సర్వజ్ఞ ఈశ్వరః ।

మహాభారత మాశ్చర్యం నిర్మమే భగవాన్ గురుః ॥"

అనుచు వ్యాసమహర్షి మహత్త్వము కీర్తింపబడెను.

ఇక పర్యవసానమేమనగా త్రైకాలికకథలను చెప్పుట పురాణములకు స్వాభావికమే యని వ్యాసమహర్షియే చెప్పియుండుటచేతను శ్రీమద్భాగవత, దేవీభాగవతములు భవిష్యాఖ్యానఘటితములే యని నిరూపింపబడి యుండుటచేతను ఋషులు ఆర్షదృష్టినిబట్టి అతీతానాగతవిషయములను గ్రహింతురని, వాక్యపదీయ, వైశేషికదర్శన, యోగదర్శనములు బోధించుచుండుటచేతను వ్యాసమహర్షియే తనకు తపఃప్రభావమున త్రైకాలికజ్ఞానము సంభవించెనని చెప్పియుండుటచేతను భవిష్యద్విషయములతో మహాభారతము ద్వాపరాంతమందే రచింపబడెనని నిర్గళితార్థము. దీనికి సందేహింపనేల.

ఏనాడో రచింపబడిన 'నందినాడి, గణేశనాడి, సత్యనాడి' మున్నగు నాడీగ్రంథములు ఈనాటివారి జాతకములను పేర్లతో విద్యా

విశేషములతో, ఆదాయవ్యయములతో, లాభనష్టములతో, సంపద్విపద్విశేషములతో, కుటుంబవృత్తాంతములతో స్పష్టముగా బోధించుచుండుట నేడు చూచుచున్నదే. ఈజాతకు లందరు పుట్టినతరువాతనే ఆనాడీగ్రంథములు వ్రాయబడినవని యనుకొనువారున్నారా?

మన మహాభారతచరిత్రకారులుకూడ నొకప్పుడు మాట్లాడుచు 'బృహజ్జాతక మను గ్రంథములో నాజాతకమునుగూర్చి చెప్పబడినది. అందు ఈజాతకుడు అపమార్గమున ప్రతిష్ఠ సంపాదించును' అని యున్నదని తమసంగతిని చెప్పినారు. వారు, తామిట్టి మార్గము నవలంబించిన తరువాతనే ఆబృహజ్జాతకగ్రంథము రచింపబడెనని యనగలరా?

కనుక దురవగాహములగు నార్షగ్రంథములను అసంగతప్రసంగములతో నాక్షేపములకు పాలుచేయుట విమర్శకులకు తగదు.

మరియొకవిషయము. ఈయార్షగ్రంథములను గూర్చి రెండు మార్గములున్నవి. అందొకటి యనాదిసిద్ధమైన విద్వన్మార్గము. రెండవది యాధునికమైన విమర్శకమార్గము. విద్వన్మార్గములో శబ్దార్థపరిశీలనము, గ్రంథసమన్వయము, ప్రమాణాంతరసంవాదము, పూర్వోత్తరవిరోధపరిహారము, సందర్భశుద్ధి, శాస్త్రమర్యాదానుసరణము. మున్నగునవి ముఖ్యాంశములు. విమర్శకమార్గములో నివియున్నియు మృగ్యములగుట, ఉన్నదున్నట్లు గ్రంథమును వెల్లడింపకుండుట, స్పష్టముగానున్న విషయమును కప్పిపుచ్చి దానికి విరుద్ధముగా గల్పించుచుండుట, ఏకవాక్యతతో బనిలేకయే గ్రంథములకు తోచిన ట్లర్థము చెప్పుచుండుట, పూర్వోత్తరవిరోధములను లక్ష్యపెట్టకుండుట, శబ్దమర్యాదనుపాటింపకుండుట ఇత్యాదులు ముఖ్యములు.

ఈ రెండుమార్గములలో శ్రేయస్కాముల కాశ్రయణీయమైన మార్గమేది? అనునది విచారణీయాంశము.

ఈయార్షగ్రంథములను పఠనపాఠనములలో బెట్టి వ్యాఖ్యానములు వ్రాసి నిబన్ధనగ్రంథములు రచించి చిరకాలాభ్యాసవిశేషమున గ్రంథస్థవిషయమును ఆమూలాగ్రముగ గ్రహించి అదియే తమజీవిత సర్వస్వమని భావించి కృతకృత్యులై కూలంకషపాండిత్యప్రతిభకల వారు విద్వాంసులు.

ఆర్షవిద్యాభ్యాసవిశేషము లేక ఆంగ్లభాషాపరిచయము, ఆంగ్లేయగ్రంథదర్శనము, ఆంగ్లేయసంప్రదాయాభిరుచి కలిగి ఆర్షసంప్రదాయవిముఖులై విద్వన్మార్గదూషణోద్యమము కలవారు విమర్శకులు. ఇట్టి స్థితిలో నార్షగ్రంథతత్త్వము, విద్వద్వేద్యమా? విమర్శకవేద్యమా? అని పరిశీలింపవలెను.

లోకములో ప్రముఖులైన రత్నపరీక్షకుల బోధల ననుసరించుచు రత్నపరిశీలనము సతతము చేయు రత్నవర్తకులకు రత్నతత్త్వమవగతమైనట్లు అప్పుటికప్పుడు చూచు వ్యక్తులకు అవగతము కాదని ప్రసిద్ధమే.

అదేవిధమున గురూపదేశక్రమము ననుసరించి యార్షవిద్యాభ్యాసపాటవముతో నార్షగ్రంథములను సతతపరిశీలనము చేయు విద్వద్వరేణ్యులకు ఆయార్షగ్రంథతత్త్వ మవగతమగును కాని అప్పుటికప్పుడు చూచు విమర్శకులకు అవగతము కాదనుట నిర్వివాదము.

ఇట్లుండ, రత్నగతవిశేషములను గ్రహింపదలచినవారు ఆరత్నములతో వ్యవహరించువారినే ఆశ్రయించి తెలిసికొనునట్లు ఆర్షగ్రంథగతవిశేషములను తెలిసికొనగోరువారు ఆయార్షగ్రంథముతోడనే పఠనపాఠనాదివ్యవహారము చేయువారి నాశ్రయించి తెలిసికొనవలెను. కనుక శ్రేయస్కాములకు ఆశ్రయణీయము విద్వన్మార్గమే. అట్టి విద్వన్మార్గమునకు తీర్థకరులు పరమపూజ్యులైన వ్యాఖ్యాతలు, ఇవ్యా

ఖ్యాత లార్ష గ్రంథములలో మునిగి తేలినవా రగుటచే వారి యుపదే శము ననువర్తించుచేట యాస్తికలోకమునకు అభ్యుదయావహము.

కాబట్టి శ్రీధరీయ, వంశీధరీయ, వీరరాఘవీయ, నీలకంఠీయాది వ్యాఖ్యానములు నిరూపించి చెప్పుచున్నట్లు పరిశీలించుచురాగా విమ ర్శకుల యాక్షేపపరంపర విగళితమైనది. మహాభారత మేకకర్తృకమే కాని యనేకకర్తృకముకాదని తేలినది. విమర్శకులు చూపిన యుక్తులు అయుక్తములని తేలినది. మహాభారతరచనాకాలము ద్వాపరయుగాం తమని తేలినది.

ప్రతివాదులు తమ అనేకకర్తృకత్వవాదమునకు సాధకముగా మహాభారతము కొన్నిచోట్ల సందర్భశుద్ధి లేకున్న దని వ్రాసియు న్నారు. దానిని కూడ బరిశీలింతము.

—♦ మహాభారతసందర్భశుద్ధి ♦—

మ. భా. చ. కారుల వ్రాత యిట్లున్నది—

> 'దృశ్యమానమహాభారతము సందర్భశుద్ధి లేకుండగగూడగొన్ని చోటుల గూర్పబడిన దని వ్రాసినందులకు తద్జ్ఞులు నన్ను క్షమింతురుగాక. ఇందులకు రెండు మూడు నిదర్శనములను మాత్రమే వ్రాయుచున్నాను' (పు. 53)

ఇచ్చట కొన్నిచోట్ల సందర్భశుద్ధి లేదని వ్రాయు ప్రతివాదులు తద్జ్ఞులను క్షమింప గోరుచున్నారు. ఇచ్చట తద్జ్ఞులనగా సందర్భ శుద్ధి లేదనుకొనువారా? ఉన్నదనుకొనువారా? లేదనుకొనువారికి తమ మాట బలకరమే కనుక క్షమింపగోరుట నిరర్థకము ఇక సందర్భశుద్ధి యున్న దనుకొనువారు దానిని నిరూపించి తీరుదురుగాని యుపేక్షింప లేరు కనుక, వారిని క్షమింపుమనుట కూడ నిరర్థకమే

కాని వీరి యీమాటచే తాము వ్రాయుచున్నది తప్పని తెలిసి కూడ వ్రాసినారనిమాత్రము తోచుచున్నది. ఇక వారన్న నిదర్శనములు చూతము—

> "పాండురాజు శతశృంగపర్వతమున మృతినొందగా మాద్రి, పాండురాజుతో చితాగ్నినొందె న" దని ఆదిపర్వముయొక్క 125 అధ్యాయమున వర్ణింపబడినది. కాని 127 అధ్యాయమున మాద్రీపాండుల శరీరములు హస్తినాపురికి గొని తేబడి..... దహింపడినటుల వర్ణింపబడి యున్నది" (పుట 5౩)

> 'కృష్ణమూర్తిశాస్త్రిగారు దేహములన నస్థిక లని కలవనిరి. అట్లే వ్యాఖ్యాత వ్రాసెను. కాని ఆఘట్టమున దేహశరీరశబ్దములు వాడబడియుండుటచే నది సందేహాస్పదముగా నున్నది. ఆశబ్దములకు అస్థిక లను నర్థము ఏనిఘంటువునను గానరాదు"

ఇచ్చట, శతశృంగపర్వతముకడ మాద్రీపాండు శరీరములు దగ్ధములైన వనియు, తరువాత హస్తినాపురికి వారిశరీరములు గొని తేబడి దహింపజేయబడిన వనియు గ్రంథములో నున్న దని వ్రాసియున్నారు. ఇది సందర్భశుద్ధి లేదనుటకై చూపిన నిదర్శనము. ఇచ్చట, పూర్వమే దగ్ధమై యుండగా మరల దహింపబడిన దన్నమాట సందర్భశుద్ధి లేనిదనియా? పూర్వము దగ్ధమైన శరీరములు తీసికొనిరాబడిన వన్నమాట సందర్భశుద్ధి లేనిదనియా? 'వారివ్రాతలోనన్న యభట్టు డీయసందర్భము జూచికాబోలు మాద్రీపాండుల యంగములు కొనిదేబడి హస్తిపురిలో సంస్కరింపబడిన వని వ్రాసియున్నాడు" (పు53)

అనుటనుబట్టి వారాక్షేపించునది పునస్సంస్కారవిషయము కాదని తోచుచున్నది. ఇక నచ్చట దగ్ధములైన శరీరములను తీసికొన వచ్చు టెట్లు? అనునదే ఆక్షేపణీయాంశ మన్నమాట, పునస్సంస్కా

రము యుక్తమని వారంగీకరించియున్నపుడు అట్టి సంస్కారమునకు సంస్కరణీయము ముండవలసియున్నపుడు అది పూర్వదగ్ధశరీరభాగమే కావలసియున్నపుడు ఆశరీరభాగమైయున్న అస్థియే శరీరశబ్దముచే జెప్ప బడిన దని తెలిసికొనలేక గ్రంథము నాక్షేపించుటా? "దేహం దేహ యో రస్థీని. అగ్నిహోత్రాగ్నిభి స్సంస్కారలంభనార్థమ్" అని వ్యా ఖ్యాత వ్రాసె నని యొకమూల చెప్పుచు గ్రంథము నాక్షేపించుటయు, వ్యాఖ్యాతను నిరసించుటయునా? శరీర దేహశబ్దములకు ఏనిఘంటువుల లోను అస్థికలను నర్థము లేదట. నిఘంటువులు శక్యార్థములను కాని ప్రకరణికార్థములను చెప్పవని వీరెరుగ రన్నమాట.

"సముదాయేషు హి శబ్దాః ప్రవృత్తా అవయవే ష్వపి వర్తన్తే"

అనున్యాయమున శరీరావయవమైన అస్థిని శరీరశబ్దము ఈప్రకర ణమున జెప్పుచున్న దని నీలకంఠీయము బోధించుచున్నది. కనుక సందర్భశుద్ధి కేమియు లోపము లేదు. ఇక వారు చెప్పిన రెండవ

నిదర్శనము—

"ఆదిపర్వమున కర్ణుడు సద్యోగర్భజనితుడుగా వర్ణింపబడినాడు. ఆగాథ అచట నిష్ప్రశ్నముగా జెప్పబడియున్నది. అరణ్యపర్వాంతమున జనమేజయుని ప్రశ్నకు వైశంపాయనుడు కర్ణవృత్తాంతము జెప్పుచు కర్ణుని గుంతి పదిమాసములు గూఢముగా మోసి కనినది యని చెప్పి యున్నాడు, కర్ణుని గాథను నన్నయభట్టఎర్రాప్రగ్గడకవులు యథా మాతృకముగానే యాంధ్రీకరించియున్నారు" (పు54)

ఆదిపర్వమున, సద్యోగర్భజనితుడుగా వర్ణింపబడలేదు. చూడుడు—

"మత్ప్రసాదా న్న తే రాజ్ఞి భవితా దోష ఇత్యుత ।
ప్రకాశకర్తా తపన స్సంబభూవ తయా సహ ॥
తత్ర వీర స్సమభవ త్సర్వశస్త్రభృతాం వరః ।

ఆముక్తకవచ శ్శ్రీమాన్ దేవగర్భ శ్శ్రియాన్వితః ।
సహజం కవచం బిభ్ర త్కుండలోద్యోతితాననః ।
అజాయత సుతః కర్ణ స్సర్వలోకేషు విశ్రుతః ॥"

ఇచ్చట సూర్యసంబంధనిమిత్తమున జన్మించినట్లు మాత్రమే వర్ణింపబడెను సద్యోగర్భజనితుడు గాలేదు ఈగాథ ప్రతివాదు లన్నట్లు నిష్ప్రశ్నముగా జెప్పబడలేదు సంభవపర్వగాథలను వినుచున్న జనమేజయుడు —

"భగవన్ శ్రోతు మిచ్ఛామి పూరో ర్వంశకరా న్నృపాన్"

అని ప్రశ్నింప పురువంశ్యులను జెప్పుకొని వచ్చుచు ధృతరాష్ట్రాదుల జన్మములు చెప్పి పాండురాజవివాహప్రసంగములో కుంతీ చరిత్రములో జెప్పబడిన యీగాథ నిష్ప్రశ్నముగా గాక సప్రశ్నముగనే చెప్పబడినది.

ఈగాథను నన్నయభట్టు యథామాతృకముగానే యాంధ్రీకరించియుండెనట. ఆంధ్రభారత మిట్లున్నది.

"సూర్యుండు దానికి గరుణించి నీకు సద్యోగర్భంబున బుత్రుడుద్భవిల్లు నీకన్యాత్వంబు దూషితంబు గా దొడకుండు మని వరం బిచ్చిన దక్షిణంబ యక్కన్యకకు సంశుమంతు నంశంబునం గానీనుండై … … సుపుత్రుడు గర్ణుడు పుట్టె"

ఇది యథామాతృకముగా, లేదని విశద మగుచునే యున్నది. ఇక వనపర్వములో కర్ణోత్పత్తివృత్తాంత మిట్లున్నది—

"తతో గర్భ స్సమభవ త్పృథాయాః పృథివీపతే!
శుక్లే దశోత్తరే పక్షే తారాపతి రివాంబరే ॥"

వ్యా॥ దశోత్తరే—ఏకాదశే; శుక్లేపక్షే ప్రతిపది చంద్ర ఇవ ఉద్భూతః.

మాఘశుక్లప్రతిపది కర్ణనిషేకజన్మేత్యర్థః ॥

"సా బాంధవభయా ద్బాలా గర్భం తం వినిగూహతీ ।
ధారయామాస సుశ్రోణీ న చైనాం బుబుధే జనః ॥
నహి తాం వేద నార్యన్యా కాచి ద్ధాత్రేయికా మృతే ।
కన్యాపురగతాం బాలాం నిపుణాం పరిరక్షణే ॥
తతః కాలేన సా గర్భం సుషువే వరవర్ణినీ ।
కన్యైవ తస్య దేవస్య ప్రసాదా దమరప్రభమ్ ॥"

దీనికాంధ్రభారతము—

"సూర్యుండు ... గగనంబున కరిగె నంత బూర్వపక్షంబున చంద్రుండునుం బోలె గర్భంబున గ్రమంబున బ్రవర్ధనంబు నొందుచు గర్భం బభివ్యక్తం బయ్యును బ్రభాకరు మహిమం జేసి లోకవిదితంబు గాకుండెం దత్ప్రకారంబు దాదికూతు రొక్కతియ యెఱుంగు నిట్లు వర్ధిల్లుచుం బదియగు మాసంబున నొక్కనాటి నిశాసమయంబునం గన్యాంతఃపురంబునందు, కొడుకుం గనియె"

ఈగ్రంథము మాత్రము యథామాతృక మనవచ్చును సంస్కృతభారతములో సంభవపర్వమున కర్ణుని యుత్పత్తి మాత్రము చెప్పబడి వనపర్వములో విపులముగా గర్భధారణగోపనసకాలప్రసవాదులు చెప్పబడినవి. కనుక సంస్కృతభారతములో సందర్భశుద్ధి కేమియు లోపము లేదు. ఆంధ్రభారతమందు విరోధముగోచరింప నది యథామాతృకముగానే యాంధ్రీకరింపబడిన దని నిర్దుష్టమగు సంస్కృతభారతముమీద దోష మాపాదింప బూనుట మంచిపని కాదు. పాఠభేదములను జూపెడి కుంభకోణపుప్రతి కూడ నీవిషయమై పాఠభేదమును చూపలేదు. ఇక వారి మూడవ నిదర్శనము—

"అరణ్యపర్వమున రామాయణగాథ కలదు. అందు కుంభకర్ణుని లక్ష్మణస్వామి వధించినట్లుల గలదు, ఇది సంస్కృతము ననుస రించియే యాంధ్రీకరింపబడి యున్నది. లక్ష్మణస్వామి కుంభ కర్ణుని జంపుట రామాయణగాథాప్రతిపాదకములగు గ్రంథము లలో చెప్పుటను గానము" (పు. ౧౮)

ఈరామాయణగాథ అరణ్యవాసము చేయు పాండవులు కామ్యక వనమం దుండగా దర్శన మిచ్చిన మార్కండేయమహర్షి ధర్మజు నకు చెప్పినది. ఇందు వాల్మీకిరామాయణగాథకంటె విలక్షణముగా గొన్ని విషయము లున్నవి. మార్కండేయమహర్షిచే జెప్పబడిన ఆ గాథ కల్పాంతరగాథ యనుకొనవలెను కాని యది యసందర్భపుగాథ యనుకొనుట మతిమంతులకు దగదు.

"కల్పభేదం సమాదాయ కథాభేదం జగాదహ ।
ధీదోషకల్పనం చాత్ర సర్వజ్ఞేనహి సంభవేత్ ॥"

అను స్కాందవచనము సర్వజ్ఞుడగు వ్యాసమహర్షికి బుద్ధిప్ర మాదదోషమును కల్పింపరాదు. కల్పభేదమును బట్టి వచ్చిన కథాభేద ములనే మహర్షి బోధించెను. అని తెలుపుచున్నందున వేదవ్యాసుని మహాభారతమందున్న ఆకథాభేదములు సందర్భశుద్ధి లేకున్నవనుట పొరపాటు.

తాను చెప్పిన యీరామోపాఖ్యానము కల్పాంతరగాథ యని మార్కండేయమహర్షియే చెప్పెను. ఆప్రసంగ మేమనగా.

పాండవులు మహాప్రస్థానము జేయుటకు ముందు [ధర్మజుడు పరీ క్షిత్తును రాజ్యాభిషిక్తుని జేసి యాదవులకు జెందియున్న వజ్రుని ఇం ద్రప్రస్థరాజ్యమునకు రాజును చేసి—

‘దుఃఖార్త శ్చాబ్రవీ ద్రాజా సుభద్రాం పాండవాగ్రజః ।
ఏష పుత్రస్య పుత్రస్తే కురురాజో భవిష్యతి ॥
యదూనాం పరిశేషశ్చ వజ్రో రాజా కృతశ్చహ ।
పరీక్షి ద్ధాస్తినపురే శక్రప్రస్థే చ యాదవః ॥
వజ్రో రాజా త్వయా రక్ష్యో మాచాధర్మే మనః కృథాః ।”

టీ॥ అధర్మే=పరీక్షిద్వజ్రయో ర్భ్యా[illegible]యో రరక్షణజే; మహాప్రస్థాన మియం మాకుర్యా దితి భావః॥

సుభద్రతో నీపౌత్రు డగు పరీక్షిత్తును, వజ్రుని, రక్షించుచుండుము. మహాప్రస్థానముచేయవద్దని చెప్పి వెళ్ళినతరువాత నొకప్పుడు వజ్రుడు మార్కండేయమహర్షివలన విష్ణుధర్మములు తెలిసికొను సందర్భమున కల్పములను గూర్చిన ప్రసంగములో కల్పములకు సాదృశ్యము భేదము కూడగలదని చెప్పబడినపుడు వజ్రు డిట్లు ప్రశ్నించెను. విష్ణుధర్మోత్తరము—అ 81.

“కల్పానాం సతి సాదృశ్యే యో భేదో భృగునందన ।
త మహం శ్రోతు మిచ్ఛామి తత్ర మే కౌతుకం మహత్ ॥”

మార్కండేయః—

“కల్పానాం సతి సాదృశ్యే శృణు భేదం నరాధిప ।
సమతీతే యథా కల్పే షష్ఠే మన్వంతరే గతే ॥
సప్తమస్య చతుర్వింశే రాజం స్త్రేతాయుగే తదా ।
యదా రామేణ సమరే సగణో రావణో హతః ॥
లక్ష్మణేన తథా రాజన్ కుంభకర్ణో నిపాతితః ।
వర్తమానే తథా కల్పే షష్ఠే మన్వంతరే గతే ॥
తస్యైవ చ చతుర్వింశే రాజం స్త్రేతాయుగే తదా ।

యదా రామేణ సమరే సగణో రావణో హతః ॥
రామేణైవ తదా రాజన్ కుంభకర్ణో నిపాతితః ।
వర్తమానేతు యద్వృత్తం కల్పే యదుకులోద్వహ ।
రామస్య చరితం బద్ధం తదా వాల్మీకినా శుభమ్ ।
అతీతకల్పే యద్వృత్తం మయా తత్కామ్యకే వనే ।
యుధిష్ఠిరాయ కథితం ధర్మపుత్రాయ పార్థివ ।
కల్పానాం సతి సాదృశ్యే భేద ఏష తవేరితః ॥
సాదృశ్య భేదా విహ భూమిపాల కల్పస్య కల్పస్య మయోదితా తే।''

అనగా సదృశములైన కల్పములకు భేద మెట్టిదో వినగోరుచు చున్నాను. అని ప్రశ్నించినపుడు మార్కండేయమహర్షి యిట్లు చెప్పెను. గడచిన కల్పములో వైవస్వతమన్వంతరములోని 24వ త్రేతాయుగమందు శ్రీరామునిచే రావణసంహారము చేయబడి నపుడు కుంభకర్ణుని లక్ష్మణుడు వధించెను. ఈకల్పములో వైవస్వతమన్వంతరములోని 24వ త్రేతాయుగమందు శ్రీరాముడు రావణసంహారము చేసినపుడు కుంభకర్ణుని శ్రీరాముడే సంహరించెను. ఈకల్పమందలి రామచరిత్రమునే వాల్మీకిమహర్షి గ్రంథముగా రచించెను. గడచిన కల్పములో నేమిజరిగెనో దానిని నేను ధర్మజునకు కామ్యకవనమం దున్నపుడు చెప్పియుంటిని. ఈవిధముగనే ఒకకల్పమునకు మరొకకల్పముతో సాదృశ్యము' భేదము కలిగియుండును. అని.

దీనిని బట్టి ధర్మజునకు కామ్యకవనమందు చెప్పిన మహాభారతగతరామోపాఖ్యానము గతకల్పవృత్తాంత మనియు, నప్పుడు లక్ష్మణుని చేతనే కుంభకర్ణుడు వధింపబడె ననియు నాధర్మజున కాకథ జెప్పిన మార్కండేయమహర్షియే చెప్పుటచేత నారామోపాఖ్యానమందు సందర్భశుద్ధి కెంతమాత్రము లోపము లేదని ప్రతివాదులు గ్రహింతురుగాక.

మహాభారతరహస్యకర్తలు వ్రాయుటలో—

'మహాభారతగ్రంథకారుడు రామాయణగాథను తన గ్రంథమునం దుదహరించుచు లక్ష్మణునిచే గుంభకర్ణుడు వధింపబడె నని వ్రాసియున్నాడు... అచ్చట శ్రీరామచరిత్రకు ప్రధాన గ్రంథము వాల్మీకిరామాయణముగాని మహాభారతము కాదు. శ్రీరామచరితోదాహరణముచే ధర్మజుని దుఃఖోపశమనమే మహాభారతగ్రంథకారునకు ప్రయోజనము కాని కథాప్రాధాన్యము కాదు' (పు. 3) అని సరిపుచ్చినారు.

ఈవజ్రమార్కండేయసంవాదమునుబట్టి కల్పాంతరశ్రీరామచరిత్రకథనముచే మహాభారతము రామోపాఖ్యానములో కథాప్రాధాన్యము కలదే యని గ్రహింపవలెను.

దీనిచే 'ఇట్టి యసందర్భములు మహాభారతమున పెక్కులు కలవు. కాని గ్రంథవిస్తరభీతిచే వ్రాయలేదు' (పు.56) అను మ. భా. చ. కారుల వ్రాత ప్రత్యుక్తమైనది గ్రంథవిస్తరభీతిచేతనే ప్రధానముగా గొన్నింటికి మాత్రమే సమాధానములు చెప్పి మిగిలినవి విడువబడుచున్నవి.

మహాభారతమీమాంసాకారుల వ్రాత యిట్లున్నది—

'సౌతి విషయమున విచారము చేయు నపుడు ఈవిషయమై ధ్యాన ముంచవలెను. ఏది యనగా సూతులు తరచు కథలను జదివెడు పని చేయుచుండెడివారు. అట్లయ్యును లోమహర్షణునికి పుత్రుడగు నుగ్రశ్రవుని సౌతి యనుటకు గారణమేమియు నగపడదు. ఎందుచేత ననగా సూతశబ్దము జాతివాచకనామమై యున్నది. సూతుడు శౌనకునికి ననేక కథలను వినిపించె నని గూడ బురాణముల యందు నున్నది''

వీరి యాక్షేప మేమనగా, మహాభారతమున శౌనకాదుల కుప దేశించువాడు సౌతి సౌతి యనిచెప్పబడుచుండెను. సౌతి యను పద ము సూతశబ్దమునుండియే నిష్పన్న మగును. సూతశబ్దము జాతివాచ కము. సూతజాతీయులకు కథలు చెప్పుచుండుట వృత్తి. ఇట్టి స్థితిలో రోమహర్షణు డనబడు సూతుని పుత్రుడగు నుగ్రశ్రవుని కూడ సూతు డనియే చెప్పక, సౌతి యని చెప్పుటకు కారణము కనబడదు. అని.

దీనిని పరిశీలింతము. సౌతిశబ్దప్రయోగౌచిత్యము— మహాభారత మందిట్లున్నది—

> "లోమహర్షణపుత్ర ఉగ్రశ్రవా స్సౌతిః పౌరాణికో నైమిశార ణ్యే శౌనకస్య కులపతే ర్ద్వాదశవార్షికే సత్రే ఋషీ నభ్యాగ తా నుపతస్థే, పౌరాణికః పురాణే కృతశ్రమ స్స కృతాంజలి స్తా నువాచ"

నీ॥ టీ॥ పౌరాణికః పురాణా పణ్యం జీవికాఽస్యేతి వ్యుత్పత్తిం నిరా కరోతి పురాణే కృతశ్రమ ఇతి. అత్ర "బ్రాహ్మణ్యాం క్షత్రియా త్సూతః" ఇతి స్మృత్యుక్తో విలోమజో జాతిసూత స్సంజయోఽధిరథాది రన్యః, యస్య జీవికా, సారథ్యం పురాణరాజ్ఞాం శౌర్యాదార్యాదివర్ణ నేన స్వామిప్రోత్సాహనంచ, అతఏవాస్య పౌరాణిక ఇతి సంజ్ఞా, ఉగ్ర శ్రవాస్తు సౌతిరేవ న జాతిసూతః తథాత్వే తత్రాపి సూతశబ్దప్ర యోగోపపత్తే స్సౌతి రిత్యపత్యార్థస్య తద్ధిత స్యానర్థక్యం స్యాత్.

కింత్వార్రి "అగ్నికుండసముద్భూత సూత నిర్మలమానస' ఇతి రోమహర్షణం ప్రతి శౌనకవచనస్య పురాణాన్తరే దర్శనా దగ్నిజో రోమహర్షణః, తస్యచ బ్రాహ్మణసంకల్పా ద్బ్రహ్మసనార్హత్వం, ధృ ష్టద్యుమ్నస్య క్షత్రియత్వవత్, బ్రహ్మసనంచ వైశంపాయనశాంత వ్రత మార్కండేయాదితుల్య స్సజాతీయఏవార్హతి న హీనః, నహి

మహాంత శ్శౌనకాదయో హీనా త్పరం రహస్యం జగృహు రితి వక్తుం యుక్తం 'నహీనతః పర మభ్యాదదీత' ఇత్యత్రైవ తన్నిషేధాత్, 'సీచా దప్యుత్తమా విద్యా గ్రాహ్యా' ఇతితు ఆపద్విషయ మేతత్. అత ఏవ తద్వధా ద్బలరామేణ బ్రహ్మహత్యావ్రతం చీర్ణమితి స్మర్యతే.

తత్ర సూతశబ్దస్తు కథావ్రవక్తృత్వసామ్యాత్. పౌరాణికపదం న జాతిసూతపర మపితు పురాణాధ్యేతృబ్రాహ్మణపర మితి!

అనగా సూతశబ్దము జాతివిశేషవాచక మొకటి, వ్యక్తివిశేష వాచక మొకటి అందు సంజయుని అధిరథుని (కర్ణుని పెంచినవాని) చెప్పునది జాతివాచకము. అనగా అట్టివారు జాతిసూతులు. వారికి సారథ్యము చేయుట, పురాణరాజుల శౌర్యౌదార్యములను వర్ణించుచు ప్రభువులను ప్రోత్సహించుట వృత్తి. అట్టివానికి పురాణము జీవికగా కలవాడు కనుక పౌరాణికు డని సంజ్ఞ. ఉగ్రశ్రవుడు సౌతియే (సూత పుత్రుడే) కాని సంజయాదులవలె జాతిసూతుడు కాడు. ఏమనగా నీయుగ్రశ్రవుని తండ్రిని చెప్పు సూతశబ్దము వ్యక్తివిశేషవాచకము గాని జాతివాచకము కాదు. అదిజాతివాచకమే యైన యెడల 'కాకా జ్జాతః కాకః' అను న్యాయమున సూతపుత్రుడు కూడ సూతుడే కావలసియుండుటచే సౌతి యనబడకపోవును. ఇక నీసూతుని విషయ మేమనగా కాశీఖండములో 'అగ్నికుండసముద్భూత సూత నిర్మలమానస' అనుచు శౌనకుడు సూతుని అగ్నికుండసముద్భూత! అని సంబోధించుటవలన రోమహర్షణు డనబడు సూతుడు అగ్నికుండ సముద్భూతుడు ధృష్టద్యుమ్ననకు క్షత్రియత్వమువలె అగ్నికుండ సముద్భూతునకు బ్రాహ్మణసంకల్పవిశేషమున బ్రహ్మసనార్హత. అట్టి యర్హత, వైశంపాయనశాంతవ్రతమార్కండేయాదితుల్యుడైన తత్స జాతీయునకే కలుగును కాని హీనునకు గలుగదు. మహనీయులైన

శౌనకాదులు ఎవ్వని వల్లనో పరమరహస్యములు గ్రహించినా రనుట యుక్తము కాదు.

కనుకనే అట్టి సూతుని వధించిన బలరామునకు బ్రహ్మహత్యా ప్రాయశ్చిత్తము చేసికొనునట్లు చెప్పబడినది. అట్టివానిని సూతుడనివాడుట, జాతిసూతునియందు వలె కథాప్రవచనధర్మ మాతనియందుండుటను బట్టి కలిగినది ఆతనియందు పౌరాణికపదప్రయోగము పురాణాధ్యయనమును బట్టియే. కనుకనే 'పురాణే కృతశ్రమః' అని పౌరాణికశబ్దవివరణము మూలమందే చేయబడినది అని భావము.

విమర్శకమార్గమునకును, విద్వన్మార్గమునకును ఇట్టి యంతరమున్నది. విమర్శకులు సూతుడని చెప్పవలసియుండ సౌతి యనుట యుక్తముగా లేదని యాక్షేపమాత్రముతో విడిచివేసిరి.

ఇక విద్వాంసులు, సూతుడనవలసియుండగా సౌతియనుటను బట్టి యీసూతశబ్దము జాతివాచకము కాదుకనుకనే ఆత డయోనిజుడనియు, వహ్నికుండసముద్భూతు డనియు గ్రంథాంతరములు చెప్పుచున్నవి అని భావించి వచనాంతరసంవాదములతో సౌతిశబ్దప్రయోగతాత్పర్యము విశదీకరించియున్నారు ఇట్లుచూడ శౌనకాదులకు పురాణప్రవచనము చేసిన లోమహర్షణు డనబడు సూతుడు జాతిసూతుడు కాడు కనుకనే యాతని పుత్రుడును శౌనకాదులకు భారతప్రవచనము చేసినవాడును అగు నుగ్రశ్రవుడు సూతు డనబడక సౌతి యనబడెను. అని తేలినది

ఈయంశములో గ్రంథాంతరములు చూతము.

—♦ కౌటిల్యార్థశాస్త్రోపోద్ఘాతగ్రంథము ♦—

"కౌటిల్య స్తావ దర్థశాస్త్రస్య చతుష్షష్టితమాధ్యాయే ప్రతిలోమజపుత్రప్రస్తావే—వైశ్యాత్ క్షత్రియాయాం జాతో మాగధః, క్ష

త్రియాత్ బ్రాహ్మణ్యాం జాత స్సూతః, ఇత్యుక్త్వా పృథుయజ్ఞభూమ్యుత్పన్నస్య, పౌరాణికస్య, సూతాఖ్యస్య, మాగధాఖ్యస్యచ పృథుస్తుతివిధాయినః ప్రతిలోమజత్వశంకాప్రాప్తిం మనసి కుర్వం స్తాం పరిహారతి''—

"పౌరాణిక స్తృవన్య సూ్సతో మాగధశ్చ బ్రహ్మక్షత్రాద్విశేషతః" అస్యార్థః-పురాణప్రవక్తా రోమహర్షణాపరనామా య స్సూత స్సోఽన్యః. ఉక్తా త్ప్రతిలోమజసూతా ద్భిన్నః. య స్తత్సహపఠితః పురాణేషు మాగధో నామ సచ ప్రతిలోమజమాగధాద్భిన్నః 'బ్రహ్మక్షత్రా ద్విశేషతః' విశేషేణ యుక్తః సూతో బ్రాహ్మణా ద్విశిష్టః. మాగధః క్షత్రియా ద్విశిష్ట ఇతి. తథ్యంచైతత్-

యతః—

"హస్తేతు దక్షిణే తస్య దృష్ట్వా చక్రం పితామహః ।
విష్ణో రంశం పృథుం మత్వా పరితోషం పరం యయా ॥
తస్యైవ జాతమాత్రస్య యజ్ఞే పైతామహే శుభే ।
సూత స్సూత్యాం సముత్పన్న స్సౌత్యేఽహాని మహామతే॥
తస్మిన్నేవ మహాయజ్ఞే జజ్ఞే ప్రాజ్ఞోథ మాగధః ।"

ఇతి విష్ణుపురాణప్రథమాంశత్రయోదశాధ్యాయే,

"బ్రహ్మణః పౌష్కరే యజ్ఞే సుత్యాహే వితతే సతి ।
పృషదాజ్యా త్సముత్పన్న స్సూతః పౌరాణికో ద్విజః ॥
వక్తా వేదాదిశాస్త్రాణాం త్రికాలామలధర్మవిత్ ।"

ఇత్యగ్నిపురాణ ప్రథమాధ్యాయే,

"త్వయా సూత మహాబుద్ధే భగవాన్ బ్రహ్మవిత్తమః ।
ఇతిహాసపురాణార్థం వ్యాస స్సమ్య గుపాసితః ॥

త్వం హి స్వాయంభువే యజ్ఞే సుత్యాహే వితతే సతి ।
సంభూత స్సంహితాం వక్తుం స్వాంశేన పురుషోత్తమః ॥"

ఇతి కౌర్మపురాణప్రథమాధ్యాయేచ వ్యాసశిష్యపౌరాణికసూతస్యాయోనిత ఏవోత్పత్తిః ప్రతిలోమసూతవిలక్షణా కథ్యతే. తథా తస్య ద్విజత్వంచ విష్ణ్వంశసంభూతత్వంచ వర్ణ్యత ఇతి.

ఈగ్రంథముకూడ, కౌటిల్యార్థశాస్త్రమును బట్టియు, విష్ణుపురాణాగ్నిపురాణకూర్మపురాణవచనములను బట్టియు వ్యాసశిష్యుఁడైన పౌరాణికసూతుడు అయోనిసంభూతుడనియు, ద్విజుడనియు, విష్ణ్వంశసంజాతుడనియు, జాతిసూతుడుకాడనియు జెప్పబడె నని తెలుపుచున్నది.

మహాభారతటీక. నీలకంఠీయము—

"సూతోత్పత్తి రుక్తా వాయుపురాణే–
వైన్యస్య తు పృథో ర్యజ్ఞే వర్తమానే మహాత్మనః ।
సుత్యాయా మభవ త్సూతః ప్రథమం వర్ణవైకృతమ్ ॥
ఐంద్రేణ హవిషా తత్ర హవిః పృక్తం బృహస్పతేః ।
జుహావేంద్రాయ దైవేన తత స్సూతో వ్యజాయత ॥
శిష్యహవ్యేన సంపృక్త మభిభూతం గురో ర్హవిః ।
అధరోత్తరచారేణ జజ్ఞే తద్వర్ణవైకృతమ్ ॥"

ఇతి వర్ణవైకృతమితి "బ్రాహ్మణ్యాంక్షత్రియాత్సూతః" ఇతి యాజ్ఞవల్క్యోక్తం విలోమజత్వమ్"

అనగా, పృథుచక్రవర్తి యజ్ఞము జరుగుచున్నపుడు ఇంద్రదేవతాకమైన హవిస్సుతో– బృహస్పతిదేవతాకమైన హవిస్సు సంకీర్ణము కాగా నది దైవికముగా నింద్రు నుద్దేశించి హోమము చేయబడినది.

దానివలన సూతుడు జన్మించెను. శిష్యుడగు విందుని హవిస్సుతో గురువగు బృహస్పతి హవిస్సు సంకీర్ణమై అభిభూతమైనది. ఆఅధరోత్తరభావముచేత విలోమజత్వ మేర్పడినది. అని భావము.

దీనిని బట్టి అక్కడక్కడ విలోమజుడనియు, ప్రతిలోమజుడనియు సూతుని వాడుటకు గారణము చరునిక్షేపవైపరీత్యమే కాని, వేరొకటి కాదనియు నాసూతు డయోనిజుడే యనియు స్పష్టము.

ఇక శ్రీమద్భాగవతములో బ్రహ్మాసనాసీనుడై శౌనకాది మహర్షులకు బోధించుచున్న సూతుని జూచి బలరామస్వామి కోపించి వధించెననియు, మహర్షులు చెప్పిన మాటలపై బ్రహ్మహత్యాప్రాయశ్చిత్తము చేసికొనె ననియు నున్న గాథలో బలరాముడు సూతిని ప్రతిలోమజు డనియు, బ్రహ్మాసనానర్హుడనియు భావించినట్లున్నది.

ఆగ్రంథమును గూడ పరిశీలింతము—

"త మాగత మభిప్రేత్య మునయో దీర్ఘసత్రిణః ।
అభినంద్య యథాన్యాయం ప్రణమ్యోత్థాయ చార్చయన్ ॥
సోఽర్చిత స్సపరీవారకృతాసనపరిగ్రహః ।
రోమహర్షణ మాసీనం మహర్షే శ్శిష్య మైక్షత ॥
అప్రత్యుత్థాయినం సూత మకృతప్రహ్వాణాంజలిమ్ ।
అధ్యాసీనం చ తా న్విప్రాం శ్చుకోపోద్వీక్ష్య మాధవః ॥"

శ్రీధరీయమ్—అధ్యాసీనంచ తాన్ తేభ్యోఽప్యుచ్చై రాసీన మిత్యర్థః"

"కస్మా దసా విమా న్విప్రా నధ్యాస్తే ప్రతిలోమజః ।
ధర్మపాలాం స్తథైవాస్మా న్వధ మర్హతి దుర్మతిః ॥"
వంశీధరీయమ్—"తస్య అగ్నికుండోద్భూతత్వేన జాతిసూతత్వా

భావేపి చమనిశ్చేవవైపరీత్యాత్ ప్రతిలోమజ ఇత్యుక్తిః. అన్యః కశ్చి త్ప్రతిలోమజః విప్రైర్మాఖ్యాత్రామ్... అన్యథా—

"విప్రో వక్తా సుధీః శాస్త్రే విశుద్ధోభయవంశజః ।
ఇతిహాసపురాణానాం విప్రోక్తో ధర్మహానికృత్ ॥"

ఇతి సంహితోక్తి రసమంజసా స్యాత్. కించ నాయం జాతిశూద్ర ఇతి జ్ఞాత్వా నివృత్తేఽపి భగవతి భావిత్వా త్తద్వధో జాతః. అత ఏవ తస్య ప్రాయశ్చిత్తే ప్రవృత్తిః ॥"

'ఋషే ర్భగవతో భూత్వా శిష్యోఽధీత్య బహూనిచ ।
సేతిహాసపురాణాని ధర్మశాస్త్రాణి సర్వశః ॥
అదాన్త స్యావినీతస్య వృథాపండితమానినః ॥
న గుణాయ భవన్తి స్మ నట స్యేవాజితాత్మనః ॥
ఏతదర్థోహి లోకేఽస్మి న్నవతారో మయా కృతః ।
వధ్యా మేధర్మధ్వజిన స్తేహి పాతకినోఽధికాః ॥
ఏతావ దుక్త్వా భగవా న్నివృత్తోఽసద్వధా దపి ।
భావిత్వా త్తం కుశాగ్రేణ కరస్థేనాహన త్ప్రభుః ॥
హాహేతివాదిన స్సర్వే మునయః ఖిన్నమానసాః ।
ఊచు స్సంకర్షణం దేవ మధర్మస్తే కృతః ప్రభో ॥
అస్య బ్రహ్మాసనం దత్త మస్మాభి ర్యదునందన ।
ఆయు శ్చాత్మాక్లమం తావ ద్యావ త్సత్రం సమాప్యతే ॥"

శ్రీధరీయమ్—అధార్మికప్రతిలోమజవధః కోఽయ మధర్మ ఇతి చేత్తత్రాహుః- అస్యేతి'

వంశీధరీయమ్— అధార్మికేత్యాదిభగవదాక్షేపం సమాదధిరే— అస్య, సూతస్య, 'అగ్నిర్వై బ్రాహ్మణ' ఇతి శ్రుతే స్తదుద్భూతత్వా

దయం బ్రాహ్మణ ఏవ అకరవ ! 'బ్రహ్మాసనం' వేదేతిహాసపురాణవక్తృ బ్రాహ్మణయోగ్యాసనం దత్త మితి.

శ్రీధరీయమ్– పురాణప్రవచనాయ ఆత్మనః—శరీరస్య నాస్తి క్లమో (గ్లానిః) యస్మిం స్తదాయుశ్చ దత్త మితి॥

'అజానతేవాచరిత స్త్వయా బ్రహ్మవధో యథా ।
యోగేశ్వరస్య భవతో నాఽఽమ్నాయోఽపి నియామకః ॥'

శ్రీధరీయమ్— బ్రహ్మవధేఽపి కిం మమేశ్వరస్యేతి చే త్సత్యమేవ తథాపి ప్రాయశ్చిత్తం కర్తవ్య మేవే త్యాశయే నాహుః. యోగేశ్వర స్యేతి సార్ధేన ఆమ్నాయః బ్రాహ్మణో న హంతవ్య ఇత్యాదిలక్షణః।

వంశీధరీయమ్— అజానతేవ, ఇవ యథాశబ్దాభ్యాం జానతైవ బ్రహ్మవధః కృత ఇతి ప్రతీయత ఇత్యాహ– బ్రహ్మవధేఽకీతి–

"యద్యేత ద్బ్రహ్మహత్యాయాః పావనం లోకపావన ।
చరిష్యతి భవాన్ లోకసంగ్రహోఽనన్యచోదితః ॥"

శ్రీధరీయమ్— తథా ప్యేతస్యా బ్రహ్మహత్యాయాః పావనం ప్రాయశ్చిత్తం హే లోకపావన అనన్యచోదితః స్వయమేవ భవాన్ యది కరిష్యతి తర్హి లోకసంగ్రహో భవిష్యతి నాన్యథేతి ॥
శ్రీభగవానువాచ—

"కరిష్యే వధనిర్వేశం లోకానుగ్రహకామ్యయా ।
నియమః ప్రథమే కల్పే యావాన్ స తు విధీయతామ్ ॥"

ఇచ్చట బలరామస్వామి వచ్చునప్పటికి ఋషులందరు దిగ్గున లేచి ప్రణామపూర్వకముగా బూజించి యుచితాసనాసీనుని జేయ నట్లు కూర్చుండి తనను జూచి లేచుటగాని నమస్కరించుట గాని,

విధేయత జూపుట గాని లేక నైమిశాదిఋషులకంటె నున్నతాసన ముందు గూర్చుండిన సూతునిజూచి బ్రాహ్మణ ఋషులను, ధర్మపాలకుల మైన మమ్ములను అలక్ష్యముచేసి ప్రాతిలోమజుడు ఇట్లు కూర్చుం డునా? ఈతడు వ్యాసభగవానుని శిష్యుడై యితిహాసపురాణధర్మశాస్త్ర ములను జదివి వినయవిధేయతలు లేని పండితమ్మన్యాభిమానముగల యీ తని లక్షణములు నటుని లక్షణముల వంటివి. అని చెప్పుచు నిది కూడని పని యని నిర్ణయించియు భవితవ్యబలమున కుశాగ్రముచే సూతుని వధించెను తరువాత ఋషులు హాహాకారములు చేసిరి. బలరామస్వామి బ్రహ్మహత్యాప్రాయశ్చిత్తము చేసికొనెను. అని చెప్పబడినది.

ప్రత్యుత్థానాభివాదనములు ఋషులు తనకు జేయుటయు సూతుడు చేయక యున్నతాసనమందు గూర్చుండుటయు జూచినతోడనే క్రుద్ధుడగుటయు, భవితవ్యబలముచేనట్లు సంభవింప సూతుని గుణములు దోషములుగా గోచరించుటవలన అహంకారియనియు, నవినీతు డనియు, పండితమ్మన్యాభిమాని యనియు నన్నట్లే సూతుని ప్రతిలోమజు డని కూడ సూతజాతివాచకసూతశబ్దసాదృశ్యమును బట్టియే యని యుండెను నిజమైన ప్రతిలోమజుడే యైన యెడల ఋషులట్టి బ్రహ్మాసన మిచ్చుటయే అసంభవము. కనుక నీబలరామవాక్యము లోని ప్రతిలోమజశబ్దము చునిక్షేపవైపరీత్యనిమిత్తక మగుటచే పురాణప్రవక్త యగు సూతుడు సూతజాతీయుడు కాడనియే నిర్ణయము. మఱియు సూతజన్మలక్షణము లిట్లు చెప్పబడినవి—

పద్మపురాణము—భూమిఖండము—అ. 27

"తస్మిన్ శాసతి ధర్మజ్ఞే రాజరాజే నృపాత్మజే।
ఏతస్మిన్నన్తరే కాలే యజ్ఞే పైతామహే శుభే॥

సూత స్స్వాత్యాం సముత్పన్న స్సౌమ్యే౽హని మహామతిః ।
తస్మిన్నేవ మహాయజ్ఞే జజ్ఞే ప్రాజ్ఞో౽థ మాగధః ॥
సూతస్య లక్షణం వక్ష్యే మహాపుణ్యం ద్విజోత్తమాః ।
శిఖాసూత్రేణ సంయుక్తః స్తోత్ర (వేదా) ధ్యయనతత్పరః ॥
సర్వశాస్త్రార్థవేత్తా౽సౌ వహ్నిహోత్ర ముపాసతే ।
దానాధ్యయనసంయుక్తో బ్రహ్మచారపరాయణః ॥
దేవానాం బ్రాహ్మణానాంచ పూజనాభిరత స్సదా ।
యాజక స్స్వానక్తైః పుత్రై ర్వేదమన్త్రై ర్యజేత్కిల ॥
సదాచారపరో నిత్యం సంభోజ్యో బ్రాహ్మణై స్సహ ।
ఏవంహి మాగధో జజ్ఞే వేదాధ్యయనవర్జితః ॥"

ఈగ్రంథసందర్భమును బట్టి కూడ పురాణప్రవక్తయైన సూతుడు అయోనిజు డనియు, బ్రహ్మసనాభ్యత కల విప్రు డనియు, సూత జాతీయుడు కాడనియు ధ్రువ మగుచున్నది. ఇట్లు సూతజాతీయుడు కానట్టి సూతుని పుత్రుడు సూతుడు కానేరడు కనుక నాసూతపుత్రుడగు నుగ్రశ్రవుని గూర్చి మహాభారతములో సౌతిసౌతి యనియే వాడబడెను. కనుక మ. భా. మీ. కారుల ఆక్షేపము పరాస్తము. ఇట్లు గ్రంథాంతరములను విద్వద్వ్యాఖ్యానములను, పరిశీలించిన కొలది సామాన్యముగా గలిగెడి శంకలకు సమాధానములు దొరకుచునే యుండును. కనుక బహుగ్రంథదర్శన మపేక్షితము. ఆగ్రంథము లన్నియు శాస్త్రసంప్రదాయానుబద్ధము లగుటచే శాస్త్రజ్ఞాన మావశ్యకము. ఆశాస్త్రజ్ఞానమునకై దైవభక్తి గురుశుశ్రూష ప్రధానములు. కనుకనే—

"యస్య దేవే పరా భక్తి ర్యథా దేవే తథా గురౌ ।
తస్యైతే కథితా హ్యర్థాః ప్రకాశన్తే మహాత్మనః ॥"

దేవునియందు గురువునందు పరమభక్తి యెవ్వని కుండునో ఆమహనీయునకే చెప్పబడిన విషయములు చక్కగా ప్రకాశించును. అదిలేనివానికి అందలి తత్త్వము మరుగుపడియే యుండును, అని బోధింపబడినది. ఆర్షగ్రంథతత్త్వము దెలిసికొనుట కింత కష్టమున్నది. మరియు, ఆర్షసంప్రదాయగ్రంథముల గమనిక వేరు. అనార్షసంప్రదాయగ్రంథముల గమనిక వేరు. ఆర్షసంప్రదాయగ్రంథములలో మంత్రశక్తులు, అణిమాదియోగసిద్ధులు, తపః ప్రభావములు, శాపానుగ్రహసామర్థ్యములు, పాతివ్రత్యమహిమలు, దేవతాసాక్షాత్కారములు, వరప్రభావములు, దివ్యదృష్టులు, త్రికాలజ్ఞానములు మొదలగు శాస్త్రసిద్ధవిషయములు; అనితరసాధారణములై తాండవించుచుండును. ఈస్థితి యనార్షసంప్రదాయగ్రంథములలో గానరాదు. అందుచేత ననార్షసంప్రదాయగ్రంథావలోకనముతో గాలము గడుపుచు నార్షసంప్రదాయము నతిక్రమించి సంచరించువారి కార్షసంప్రదాయగ్రంథములు ఎట్లో కనబడుట కభ్యంతరము లేదు. కనుకనే అనార్షసంప్రదాయగ్రంథదృష్టితో నార్షసంప్రదాయగ్రంథములను విమర్శించుటలో నెంతయో హాని సంభవించినది. ఏగ్రంథ మేసంప్రదాయమునకు జెందినదో ఆసంప్రదాయము ననుసరించియే ఆగ్రంథమును పరిశీలింపవలె ననునది విజ్ఞులకు దెలియనిది కాదు ఇట్టి స్థితిలో భారతీయులకు ఐహికాముష్మికశ్రేయస్సాధనములై జీవితసర్వస్వము లైయున్న ఆర్షసంప్రదాయగ్రంథములను దుర్విమర్శనజాలమునుండి యుద్ధరించి యార్షగ్రంథములను స్వస్వరూపములతో నిలవబెట్టి శ్రేయస్కాములగు భారతీయుల కందింపవలసిన భారము ఆర్షవిద్యోపజీవుల యందును, ఆర్షవిద్యాభిమానులయందును కలదు కనుక యావచ్ఛక్తి యత్నించుదురు గాక. ప్రస్తుతవిషయములో మహాభారత మనేకకర్తృకమను వాదములలో కొన్ని ప్రధానాంశములు పరిశీలించి ప్రమాణాంతరప్రదర్శనములతో విద్వద్వ్యాఖ్యానాధాగమున నింతవరకు

మహాభారతమునకు వ్యాసమహర్షియే కర్తయనియు, భారతమన్నను, మహాభారతమన్నను ఒకే గ్రంథమనియు, ఆశ్వలాయనసూత్రమందు జెప్పఁబడిన భారతమహాభారతశబ్దములు ఆచార్యబోధకములే కాని ప్రతివాదు లన్నట్లు గ్రంథబోధకములు కావనియు, వైశంపాయనుడు కాని సౌతి కాని వ్యాసప్రోక్తగ్రంథమును వినిపించినవారే కాని రచించినవారు కారనియు, మహాభారత మనేకకర్తృక మనుటకై ప్రతివాదులు చూపిన వచనములు ఏకకర్తృకత్వవాదమునకే సాధకములనియు, ప్రతివాదు లాయాస్థలములలో స్వతంత్రించి వ్యాఖ్యాతలను గూడ తృణీకరించి చెప్పిన యర్థములు అసంగతము లనియు నిరూపించుచు విద్వన్మార్గమును గూర్చి దిక్ప్రదర్శనమే చేయబడినది. ఇటుమీద గూడ గలుగు శంకలను నివారించుకొనుటకును, ప్రతివాద్యాక్షేపపరిహారములకొరకును, ఆమహాభారతమును, ఆవ్యాఖ్యానములను సక్రమముగా జదివి తత్త్వగ్రహణము జేసి కృతార్థత నొంద వలసినది. గ్రంథము జూడక దీనికి వారేమి చెప్పెదరో, వీరేమి చెప్పెదరో చూతమనియహంకరించుటచేల్లాభము లేదు గ్రంథావలోకనమే సర్వాశంకానిరాసమునకుమూలము. ఈనాడుకలుగుచున్న శంకలను ఆనాడేగ్రంథములయందుద్ఘాటించి సమాధానములు చెప్పబడుటచే నట్టి గ్రంథములను చూడకపోవుటవలన మనయందు లోప మున్నది కాని గ్రంథములయందు లేదు. ఆర్షసాంప్రదాయానువర్తులకు ఆర్షగ్రంథములే శరణ్యములు. అవి కొందరికి రుచికరములు కాకపోవచ్చును.

"సూర్యో జగత్ప్రకాశాయ సముదేతి జగత్యహో!
ఉలూకానాం రుచికరో న భవేత్తత్ర కా క్షతిః ॥"

జగత్ప్రకాశమునకై యుదయించి విరాజిల్లుచుండిన సూర్యుడు

ఉలూకము (గుడ్లగూబ) లకు రుచికరముకు కాకున్న నష్టమేమి? అట్లే అక్షసంప్రదాయానువర్తులకు కొందరు వెగటుపడినంతమాత్రమున నష్టము లేదు.

ఇది.

"బాలవ్యాస న్యాయవ్యాకరణవేదాన్తవిద్యాప్రవీణ"

వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రిప్రణీతమైన,

మహాభారత తత్త్వకథనమున

అనేకకర్తృత్వనిరాకరణమనెడి

ప్రథమభాగము.